ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



మహబూబ్‌నగర్

20

మంగళవారం 2 జనవరి 2018

ఉష్ణోగ్రత గరిష్ఠం 31.0 । కనిష్ఠం 18.0

పరిధి తగ్గిస్తేనే..

10

నేరాల అదుపు



జిల్లా పోలీసు కార్యాలయం

పోలీస్‌శాఖలో ఒక విధానమంటూ లేకుండా ఇష్టానుసారంగా సర్కిళ్లను ఏర్పాటు చేయడం, దాంతో పరిధి విస్తృతమై పనిభారం పెరగడంతో ప్రజలకు సేవలు దూరమవుతున్నాయన్న విమర్శలున్నాయి. జనానికి అధికారులను చేరువ చేసి, మెరుగైన పాలన అందించాలన్న ఉద్దేశంతో జిల్లాల విభజన చేపట్టిన ప్రభుత్వం.. అందుకు అనుగుణంగా పోలీసు సర్కిళ్లు, డివిజన్లను విభజించకపోవడంతో పోలీసులు ప్రజలకు దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. సర్కిళ్లు, స్టేషన్లకు పరిధి ఎక్కువగా ఉండడం వల్ల పోలీసులపై పనిభారం పెరిగి, నిఘాలో వైఫల్యం జరుగుతోందని, ఈ కారణంగానే దొంగతనాలు, హత్యలు, ఇతర నేరాలు పెరుగుతున్నాయని తెలుస్తోంది.

- మహబూబ్‌నగర్

- సర్కిళ్లు, డివిజన్లకు పెరిగిన విస్తీర్ణం
- ఎదురవుతున్న శాంతిభద్రతల సమస్యలు
- జిల్లాల విభజన సమయంలో చేసిన ప్రతిపాదనలు అమలుకాని వైనం
- ఆర్డర్ టు సర్వ్ వల్ల జిల్లా సిబ్బంది ఇక్కట్లు

డీజీపీ పర్యటనకు ఏర్పాట్లు

- నేడు జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించే అవకాశం?
- జిల్లాల పర్యటనలో భాగంగా పాలమూరుకు..
- వివరాలు గోప్యం



హరితవనం పార్కు వద్ద సందర్శకుల కిటకిట

ఉల్లాసంగా ఉత్సాహంగా

3

- వైభవంగా నూతన సంవత్సర వేడుకలు
- ఆలయాలకు పోటెత్తిన జనం
- కిక్కిరిసిన హరిత వనం



ఏనుగొండ అనాథ ఆశ్రమంలో చిన్నారులతో కలిసి వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్, ఎస్పీ అనురాధ

నూతన సంవత్సర వేడుకలను జిల్లా ప్రజలు సోమవారం ఉల్లాసంగా.. ఉత్సాహంగా జరుపుకున్నారు. కేక్‌లు కట్ చేసి, శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. జిల్లా కేంద్రం సమీపంలోని హరిత వనం పార్కుకు జనం వెల్లువలా తరలొచ్చారు. పార్కు ముందు భారీగా ట్రాఫిక్ స్తంభించింది. కలెక్టర్ రొనాల్డ్ రోస్, ఎస్పీ అనురాధ వారి కార్యాలయాల్లో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు.

- మహబూబ్‌నగర్

- తిమ్మసానిపల్లిలో ఇరువర్గాల ఘర్షణ
- కత్తులతో దాడి, ఇద్దరి పరిస్థితి విషమం.. మరికొందరికి గాయాలు
- భూత్పూర్ వద్ద వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు దుర్మరణం

న్యూ ఇయర్ వేడుకల్లో నెత్తుటి మరకలు

(వార్త 8లో..)



ఆంధ్రజ్యోతి మహిళ

2

మంగళవారం 2 జనవరి 2018

www.andhrajyothy.com

బ్యూటిప్స్

అందమైన పెదవులకు..

- ఒక నిమ్మకాయ రసాన్ని ముఖానికినికి రాసుకొని 20 నిమిషాలు తరువాత బాగా రుద్ది కడగాలి. ఇలా చేస్తే ముఖం తాజాగా, శుభ్రంగా ఉంటుంది.
- క్యారెట్‌ని పేస్టులా చేసి ముఖానికి రాసుకొని ఒక గంట తరువాత కడిగితే, నిగ నిగ లాడుతుంది.
- కొంచెం దూది తీసుకొని మరిగిన పాలలో ముంచి తీసి, ముఖంపై తుడిస్తే కంటికి కనిపించని దుమ్ము, ధూళిని తీసేస్తుంది. శుభ్రం అవుతుంది.
- కొబ్బెరి నూనె, బాదం నూనె సమ పాళ్లలో తీసుకొని పొడిబారిన పెదవులకి రాస్తే తేమగా తయారవుతాయి.
- రెండు కుంకుమ పువ్వు రెక్కల్ని పెరుగుతో కలపాలి. ఈ పెరుగును రోజుకు రెండు, మూడు సార్లు పెదవులకు రాసుకుంటే మంచి రంగులోకి వస్తాయి.
- వారానికి ఒకసారి టూత్ బ్రష్‌తో పెదవులపై రుద్దితే అక్కడ మృత చర్మం తొలగిపోయి అందంగా తయారవుతాయి.

- గద్వాలక్రైం

మీకు తెలుసా

శ్రీనిధి ద్వారా మహిళా సంఘ సభ్యులకు 48 గంటలలోనే రుణాలు అందుతాయని ఏపీఎం ప్రవీణ తెలిపారు. మహిళా సంఘంలో సభ్యులై ఉన్నవారికి బ్యాంకు రుణాలతో పాటు శ్రీనిధి ద్వారా రుణాలు పొందే అవకాశం ఉంటుంది. రూ. లక్ష దాకా శ్రీనిధి ద్వారా రుణాలు పొందవచ్చు. మహిళా సంఘ సభ్యులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి.

- గద్వాలక్రైం



ప్రవీణ
ఏపీఎం

గద్వాల జరీ చీరల తయారీలో ప్రావీణ్యులు

- ఉపాధి కల్పనలో మహిళలు
- తాను ఉపాధి పొందుతూ ఇతరులు కూడా పొందేలా
- ఇక్కడి నుంచే దేశ, విదేశాలకు సరఫరా
- నెలకు నాలుగు చీరలు తయారీ

గద్వాలక్రైం, జనవరి 1: గద్వాల జరీ.. ఆ పేరు వినని వారుండరంటే అతిశయోక్తికా దేమో. ఈ చీరలపై మహిళలకు మోజు కాస్త ఎక్కువే. గద్వాల అంటేనే పట్టుచీరలకు ప్రసిద్ధి. ఈ ప్రాంతంలో చేనేత కార్మికులు దాదాపు 900 మంది ఉండగా చీరలను నేసే మగ్గాలు 260 ఉన్నట్లు అధికారుల అంచనా. అదే జోగుళాంబ గద్వాల జిల్లాలో అయితే చేనేత కార్మికులు 7500 మంది ఉండగా, నేత మగ్గాలు 2400 ఉన్నట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. ఇక్కడ ముఖ్యంగా మహిళలే నేత మగ్గాలపై ప్రావీణ్యం పొంది గద్వాల చీరలను తయారు చేస్తూ ఉపాధిపొందుతున్నారు. కేవలం వారు మాత్రమే ఉపాధి పొందక తమలాంటి మహిళలకు నేర్పిస్తూ పరోక్షంగా వారు కూడా ఉపాధి పొందేలా చూస్తుండడమే గద్వాల మహిళల ప్రత్యేకత.

తాను ఉపాధి పొందుతూ ఇతరులు కూడా పొందేలా...

గద్వాల పట్టణంలోని రాఘవేంద్రకాలనీకి చెందిన రాధ 20 సంవత్సరాలుగా గద్వాల జరీ చీరలను తయారు చేయడంలో నేర్పరి. తన చిన్ననాటి నుంచి రాజోలి పట్టణంలో తల్లిదండ్రుల దగ్గర చీరలు నేయడంలో ప్రావీణ్యం పొంది ప్రస్తుతం తన భర్త ఇంట్లో కూడా అదే చీరలను నేస్తూ.. కుటుంబ పోషణలో పాలుపంచుకుంటోంది. నెలకు దాదాపు నాలుగు గద్వాల పట్టుచీరలను తయారు చేయడంతో తమకు రూ. 8 వేల దాకా ఆదాయం సమకూరుతుందని, ఆ ఆదాయంతో తన కుటుంబం ప్రశాంతంగా జీవిస్తున్నామన్నారు. అంతేగాక తనకు వచ్చిన ఈ విద్యను కొందరి మహిళలకు నేర్పి వారి ఉపాధికి తోడ్పడటంతో తనకు ఎంతో తృప్తి ఉందన్నారు. ఇప్పటికీ దాదాపు 20 మంది మహిళలకు చీరలు నేయడంలో ఉన్న అన్నీ పనులు నేర్పానన్నారు.



తాను నేసిన చీరలను చూపుతున్న రాధ

గద్వాల జరీ చీరకు కావలసిన ముడి సరుకులు

గద్వాల చీరకు కావలసిన ముడి సరుకులు ముఖ్యంగా జరీ, పట్టు, అద్దకాల రంగులు. అదే విధంగా సీకోచీరల తయారీకి మాత్రం మద్రాజ్(కాటన్)ను వాడుతారు.

- జరీ సూరత్ నుంచి దిగుమతి చేస్తే, పట్టును మాత్రం బెంగళూరు నుంచి దిగుమతి చేస్తున్నారు.

రోలింగ్

చీరలను రోలింగ్ చేయడం వలన సుక్కు(చిక్కులు) లేకుంగా నీట్‌గా ఫినిషింగ్ వస్తుంది.

- మళ్లీ జాయింట్ చయడంలో చీర చేయడం పూర్తవుతుంది.

తయారీ విధానం

- కలరింగ్(డైయింగ్)
- పట్టు రేష్యాన్ని తీసుకొని దానిని మొదట కలర్‌ను సరిచూసుకొని దానికి సరిపడే కలర్‌ను డైయింగ్ చేస్తారు.
- అలా చేయడం వల్ల చీరలలో కాంబినేషన్ కలర్ బాగా ఉండి అందరిని ఆకట్టుకుంటాయి.

రవాణా ప్రాంతాలు

గద్వాల పట్టణంలో తయారై దేశ, విదేశాలలో ముఖ్యంగా మహానగరాలు అయిన హైదరాబాద్, ముంబయి, ఢిల్లీ, కలకత్తాతో పాటు ఉత్తర, దక్షిణ దేశాలకు సరఫరా చేస్తున్నారు.

డిజైన్

డిజైన్ ను మొదట గ్రాఫ్‌లలో మంచిగా చేసిన తర్వాత ఆ గ్రాఫ్ ద్వారా జాకట్ అనే రంధ్రాలు ఉన్నటువంటి నిర్మాణంలో పంచింగ్ చేసిన తర్వాత మనకు కావలసిన డిజైన్ వేసుకోవచ్చు.

- ఇందులో ముఖ్యంగా వాడుకలో ఉన్న డిజైన్ లు హంస, మామిడి పిందె, చెస్మిలు అందరిని ఆకట్టుకుంటున్నాయి.

పేటెంట్ హక్కును అమలు చేయాలి



ప్రభుత్వం 2008 గద్వాల చీరలకు పేటెంట్ హక్కును కల్పించింది. కానీ ఇంతవరకు అమలు కాకపోవడంతో నేసిన చీరలకు గిట్టుబాటు ధర రావడం లేదు. అంతేగాక నేత కార్మికులకు రుణాలు వెంటనే ఇవ్వాలి. 24 గంటలు ఉచిత కరెంట్ ఇచ్చి నేత కార్మికులను ఆదుకోవాలి.

- రాధ, నేత కార్మికురాలు

కుటుంబ పోషణకు ఎంతో ఉపయోగపడింది



తాను రాధ దగ్గర ఈ చీరలను నేయడం 10 సంవత్సరాల పాటు నేర్చుకున్నా. ఇప్పుడు తానే స్వయంగా చీరలను నేయడంతో వీటి ద్వారా వచ్చే ఆదాయం తన కుటుంబ పోషణకు ఎంతో ఉపయోగపడుతున్నది. దీనికి తోడు తన భర్త సంపాదన తోడు కావడంతో తన కుటుంబంలో ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేవు.

- సాక్రే రేణుక, నేత కార్మికురాలు, గద్వాల

5 సంవత్సరాలు నేర్చుకున్నా



తాను రాధ దగ్గర 5 సంవత్సరాల నుంచి కండెలు చుట్టడం, రేషము తీయడం, జాయింట్ వేయడం, పోగులు లేకుండా నేర్చుకుని ప్రస్తుతం సొంతంగా చీరను నేయడం నేర్చుకున్నాను. తాను నేసిన చీరలను తన భర్త ఇతర ప్రాంతాలలో విక్రయించడంతో ఆ వచ్చిన డబ్బులతో కుటంబ పోషణ సాగిస్తున్నాం.

- భూదేవి, నేత కార్మికురాలు, గద్వాల

మహిళల చైతన్యంతోనే సమాజ ప్రగతి



ఎస్పీ బి.అనురాధ

- మహిళా చట్టాల అమలు కఠినతరం
- షీ టీమ్‌లను బలోపేతం చేస్తాం
- పోలీస్‌స్టేషన్ లో మహిళా ఉద్యోగులకు వసతులు
- 'ఆంధ్రజ్యోతి'తో ఎస్పీ బి.అనురాధ

మహబూబ్‌నగర్, జనవరి1: మహిళలు చైతన్యవంతులైనప్పుడే సమాజం ప్రగతి పథంలో నడుస్తోందని.. విద్యావంతులైన మహిళలతో ఆ కుటుంబం జ్ఞానసంపదలో ముందుంటుందని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డాక్టర్ బి.అనురాధ అన్నారు. సోమవారం ఆమె 'ఆంధ్రజ్యోతి'కి ఇంటర్వ్యూ ఇచ్చారు. మహిళా సాధికారత తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని మహిళలకోసం శాఖాపరంగా తీసుకుంటున్న చర్యల గురించి సామాజిక రుగ్మతలైన జోగిని వ్యవస్థ నిర్మూలన, బాల్యవివాహాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యల గురించి ఆమె వివరించారు.

● మహిళా చట్టాలను కఠినంగా అమలు చేస్తాం

జిల్లాలో మహిళా చట్టాలను కఠినంగా అమలు చేస్తాం. మహిళలపై జరుగుతున్న దాడులు, వేధింపులపై నిర్భయ, ఫోక్సోలాంటి చట్టాలను అమలు చేస్తాం. ప్రేమ వ్యవహారాల్లో ఎక్కువమంది అమ్మాయిలు ఇష్టపూర్వకంగా వెళ్లిపోతున్నా మైనర్లు అయితే అబ్బాయిపై ఫోక్సో చట్టం నమోదుచేసి జైలుకు పంపుతాం. ప్రేమ పేరుతో అమ్మాయిలు చదువును పాడుచేసుకోకుండా భవిష్యత్తుపై దృష్టి సారించాలి. అత్యాచారాలు, వరకట్న వేధింపులపైనా కఠినంగా వ్యవహరిస్తాం. కుటుంబ కలహాలపై ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ బాగా పని చేస్తుంది. భార్యాభర్తల మధ్య విభేదాలుంటే కౌన్సెలింగ్ ద్వారా రాజీ కుదురుస్తున్నారు.

షీటీమ్‌లు బలోపేతం

జిల్లాలో షీటీమ్‌లు చక్కగా పని చేస్తున్నాయి. ఈ ఏడాది మరింత సమర్థవంతంగా షీ టీమ్‌లు పనిచేసేలా చర్యలు తీసుకుంటాం. ఈవ్‌టీజింగ్‌ను అరికట్టడమే లక్ష్యంగా షీ టీంలను బలోపేతం చేస్తాం. కళాశాలలు, షాపింగ్ కాంప్లెక్స్, సినిమా థియేటర్స్ వద్ద మఫ్టీలో షీ టీంలు నిఘా ఏర్పాటు చేసి మహిళలకు, అమ్మాయిలకు రక్షణ కల్పించి చర్యలు చేపడతాం.

● పోలీస్ స్టేషన్లలో మహిళా సిబ్బందికి వసతులు

జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ లలో మహిళా సిబ్బంది అవసరమైన వసతులను ఏర్పాటు చేయిస్తున్నాం. స్టేషన్లలో బాత్ రూంల ఏర్పాటు, విశ్రాంతి గది, తాగునీటి వసతులను ఏర్పాటుచేయిస్తున్నాం.

● జోగిని వ్యవస్థ నిర్మూలనకు కృషి

జోగిని వ్యవస్థ వల్ల మహిళలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవలే పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో జోగిని మహిళలకు కుట్టుపనిలో ఉచిత శిక్షణ ఇప్పించి కుట్టు మిషన్లను ఉచితంగా పంపిణీ చేశాం. జోగీల పట్ల వేధింపులు లేకుండా పోలీస్‌శాఖ అన్ని చర్యలు తీసుకుంటుంది. బాల్యవివాహాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఇప్పటికే ఎన్నో బాల్యవివాహాలను అడ్డుకున్నాం.

● మహిళల రక్షణకు సఖీ కేంద్రం

మహిళల రక్షణ కోసం సఖీ అనే ప్రత్యేక విభాగాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభిస్తుంది. జిల్లాలో ఈ కేంద్రాన్ని ప్రారంభిస్తాం. గృహ హింస కేసుల్లో మహిళల పట్ల ఎంతో సానుభూతితో వ్యవహరిస్తూ వారికి అండదండగా ఉండేందుకు మహిళా సంఘాల సహాయం తీసుకుంటున్నాము.



మన్నెంకొండ ఆలయం వద్ద బారులు తీరిన భక్తులు

ఉల్లాసంగా.. ఉత్సాహంగా

మహబూబ్‌నగర్, జనవరి 1: నూతన సంవత్సర వేడుకలు జిల్లాలో సోమవారం అంబరాన్నంటాయి. కోటి ఆశలు, కొంగొత్త ఆలోచనలతో జనం కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టారు. రాత్రంతా సంబురాల్లో సంబురాల్లో ముని గితేలిన జనం ఉదయమే ఆలయాలకు బారులు తీరారు. జిల్లాలోని ప్రముఖ క్షేత్రాలతోపాటు అన్ని ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. ఈ ఏడాది అంతా శుభం కలగాలని మొక్కులు తీర్చుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి గంటల తరబడి క్యూలో నిలబడి, దర్శనం చేసుకున్నారు. జిల్లా కేంద్రంలోని ప్రముఖ ఆలయాలైన లక్ష్మీనర్సింహ్మస్వామి, ఎల్లమ్మ, వెంకటేశ్వరస్వామి, సాంబశివ, పంచముఖి ఆంనేయస్వామి దేవాలయాలు కిక్కిరిసాయి. మన్నెంకొడకు భక్తులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. కందూరు రామలింగేశ్వర స్వామి ఆలయం కిటకిటలాడింది. ఇక్కడ భక్తులను నియంత్రించడానికి నిర్వాహకులు శ్రమించాల్సి వచ్చింది. గంగాపూర్ చెన్నకేశ్వరస్వామి, కురుమూర్తి, కోడ్గల్ తపోవనం ఆలయాల్లోనూ పెద్ద సంఖ్యలో పూజలు చేశారు. సినిమా థియేటర్లు, హోటళ్లకు కూడా రద్దీగా పెరిగింది.

హరిత వనానికి జనప్రవాహం

పాలమూరు తలమానికమైన హరిత వనం పర్యాటక కేంద్రానికి జనం బారులు తీరారు. వేలాదిగా జనం తరలిరావడంతో పార్క్ కిక్కిరిసింది. పాలమూరు పట్టణ ప్రజలతో పాటు చుట్టపక్కల గ్రామాలు, పక్క జిల్లాల నుంచి సందర్శకులు తరలి రావడంతో వారిని అదుపు చేయడానికి నిర్వాహకులు చెమటోడ్చాల్సి వచ్చింది. భారీగా వాహనాలు రావడంతో రోడ్డుపై ట్రాఫిక్ స్తంభించింది. సందర్శకులు పార్క్‌లో సందడి చేశారు. పిల్లలు చిల్డ్రన్ పార్క్‌లో ఆటలాడుతూ గడిపారు. యువతీ యువకులు వ్యూపాయింట్‌కు వెళ్లి ఫొటోలు, సెల్ఫీలు దిగారు. అడ్వెంచర్ జోన్ లో విన్యాసాలు చేసేందుకు యువత పోటీ పడింది.



పిల్లలమర్రిలోని గుడిలో పూజలు చేస్తున్న భక్తులు

టికెట్ కౌంటర్ వద్ద జామ్

పార్కుకు సందర్శకులు పెద్ద ఎత్తున రావడం, టికెట్ కౌంటర్ ఒకటే ఉన్నందున గేటు వద్ద రద్దీ పెరిగింది. టికెట్ తీసుకోవడానికి సందర్శకులు బారులు తీరారు. మహిళలు, పురుషులకు ఒకే కౌంటర్ ఏర్పాటు చేయడంతో మహిళలు ఇబ్బందులు పడ్డారు. జనాలు ఎక్కువగా ఉండడంతో కొందరికి టికెట్ ఇవ్వకుండానే డబ్బులు తీసుకుని లోపలికి వదిలారు.

హరితవనానికి 15 వేల మంది

ఒక్కరోజే రూ.1.50 లక్షల ఆదాయం

రాజేంద్రనగర్, జనవరి 1: హరితవనం పార్కును సోమవారం 15 వేల మంది సందర్శకులు సందర్శించారు. దాంతో ఒక్క రోజే రూ.1.50 లక్షలు టికెట్ రూపంలో వచ్చాయి. చిన్న పిల్లలకు టికెట్ ఇవ్వకుండానే వదలడం జరిగిందని, రద్దీ ఎక్కువగా ఉన్నందున కొందరు చెట్ల పొదలనుంచి దూరి లోపలికి వెళ్ళారని అటవీశాఖ అధికారులు తెలిపారు.



హరితవనం పార్కులో సెల్ఫీ దిగుతున్న ఓ కుటుంబం

కాంగ్రెస్‌లోకి సురేందర్‌రెడ్డి వర్గం



నారాయణమ్మ



సురెందర్‌రెడ్డి

మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి ప్రతినిధి, జనవరి 1: హన్వాడ జడ్పీటీసీ సభ్యురాలు ఎం.నారాయణమ్మ, ఆమె తనయుడు సురేందర్‌రెడ్డి తమ అనుచరులతో కలిసి కాంగ్రెస్‌లో చేరడం ఖాయమైంది. ఈ మేరకు కాంగ్రెస్ పెద్దల నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్ లో జరిగే కార్యక్రమంలో సురేందర్‌రెడ్డి తన అనుచర వర్గంతో కలిసి కాంగ్రెస్ కండువాలు కప్పుకోనున్నారు. ఈ విషయాన్ని సురెందర్‌రెడ్డి 'ఆంధ్రజ్యోతి'కి వెల్లడించారు. ఏఐసీటీ ప్రధాన కార్యదర్శి ఆర్సీ కుంతియా, టీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి ఎస్.జైపాల్‌రెడ్డి, మాజీ మంత్రి గద్వాల ఎమ్మెల్యే డీకే.అరుణ, కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు మంగళవారం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న తన అనుచరులు, అభిమానులతో కలిసి వంద వాహనాల్లో హైదరాబాద్‌కు తరలనున్నట్లు తెలిపారు. 2014లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో హన్వాడ జడ్పీటీసీ సభ్యురాలిగా తన తల్లి నారాయణమ్మను టీఆర్ఎస్ అభ్యర్థిగా గెలిపించుకున్న సురేందర్‌రెడ్డి, ఆ తర్వాత జరిగిన సాధారణ ఎన్నికల్లోనూ చురుకైన పాత్ర పోషించారు. ఎన్నికలు ముగిసిన కొద్ది కాలానికే అంతర్గత విభేదాలతో పార్టీకి, రాజకీయ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ వచ్చారు. రేవంత్ రెడ్డి టీడీపీని వీడి కాంగ్రెస్‌లో చేరిన సందర్భంలో రేవంత్ టీమ్‌తో కలిసి రాహుల్‌గాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతారని అప్పట్లో ప్రచారం జరిగింది. కానీ కొన్ని అంతర్గత కారణాలతో ఆ కార్యక్రమం ఆగిపోయింది. అనంతరం జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ ముఖ్యులు సురేందర్‌రెడ్డి వర్గాన్ని పార్టీలో చేర్చుకోవాలని నిర్ణయించారు. నేటి కార్యక్రమానికి సురేందర్ సోమవారం ఏర్పాట్లు చేసుకున్నారు.

కారు దహనం కేసు ప్రత్యేకాధికారిగా సీఐ పార్థసారథి

నవాబ్‌పేట, జనవరి 1: గతనెలలో మండలంలోని జంగమయ్యపల్లి గ్రామ శివారులో కారు దహనం కేసును ఛేధించేందుకు గాను రూరల్ సీఐ పార్థసారథిని ప్రత్యేకాధికారిగా నియమించారు. కారు దహనం ప్రమాదవశాత్తు జరిగిందా?, లేదా ఎవరైనా హత్య చేశారా అన్న అనుమానాలు మండలవాసులను ఇంకా ఆలోజింపచేస్తున్నాయి. ఎస్పీ ఆదేశానుసారం సీఐ విచారణను ముమ్మరం చేసినట్లు తెలిసింది. ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి కారు దహనంపై వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం.

సంక్షిప్తంగా..

ఇచ్చిన మాట నిలుపుకున్న టీఆర్ఎస్ ప్రభుత్వం



నవాబ్‌పేటలో మంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎంపీపీ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ నర్సింహులు

నవాబ్‌పేట, జనవరి 1: తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు జనవరి 1నుంచి 24 గంటల కరెంట్ ఇవ్వడం శుభ పరిణామమని ఎంపీపీ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ నర్సింహులు అన్నారు. ఈ మేరకు వారు టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంత్రి లక్ష్మారెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్X వీరప్ప, ఉమాపతిరెడ్డి, గోపాల్‌గౌడ్, అంజయ్య, శేఖర్‌రెడ్డి, సర్పంచ్X నర్సింహులు, తదితరులున్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

నవాబ్‌పేట, జనవరి 1: మండల కేంద్రంలోని శివాలయంలో సోమవారం అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు మండల కేంద్రంలో స్వామివారి ఊరేగింపు, ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్పస్వాములు వెంకటేష్, జంగయ్య, రవికుమార్, వివిధ గ్రామాల స్వాములు పాల్గొన్నారు.

నెల దాటినా అందని ఆసరా పింఛన్లు

రాజాపూర్, జనవరి 1: మండల కేంద్రంతో పాటు, ముదిరెడ్డిపల్లి, ఇబ్రహీంపల్లి, పలు తండాలలో ఆసరా పింఛన్లు అందక లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. డిసెంబర్ నెల దాటినా ఇప్పటివరకు పింఛన్లు రాకపోవడంతో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెల 15వ తేదీ వరకు వచ్చే పింఛన్లు, నెల దాటిన కూడా ఇవ్వకపోవడంతో తాము ఇబ్బందులకు గురవుతున్నామని వారు అసంతృప్తి వ్యక్తం చేశారు.

విశ్వబ్రహ్మణుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

మిడ్జిల్, జనవరి 1: విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం 2018 క్యాలెండర్‌ను స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో సోమవారం సంఘం నాయకులు అవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు మాధవచారి, ఉపాధ్యక్షుడు భాస్కర్, రాజుచారి, ఉదయ్‌చారి, ఆచారి, గోవిందాచారి, ఆశోక్‌చారి, ప్రభుచారి, జగత్ రూపాచారి, దశరథచారి తదితరులున్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

- జడ్చర్లలో కేకు కట్ చేసిన అధికార పార్టీ నాయకులు
- బాలానగర్‌లో కిటకిటలాడిన దుకాణాలు
- రాజాపూర్‌లో దేవాలయాలకు పోటెత్తిన భక్తజనం
- నవాబ్‌పేటలో ఆటపాటలతో సంబురాలు

జడ్చర్ల, జనవరి 1: నూతన సంవత్సర వేడుకలను జడ్చర్ల నియోజకవర్గ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. డిసెంబరు 31 రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు, పాతసంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. పట్టణంలోని పలు కాలనీల్లో సౌండ్‌బాక్స్‌లను ఏర్పాటు చేసుకుని, చిన్న, పెద్ద, యువత, మహిళలు నృత్యాలు చేస్తూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.

కేకు కట్ చేసిన అధికార పార్టీ నాయకులు : నూతన సంవత్సరం సందర్భంగా పట్టణంలోని మంత్రి లక్ష్మారెడ్డి గృహం వద్ద అధికార పార్టీ నాయకులు కేకును కట్ చేసి సంబురాలు నిర్వహించారు. ఎంపీపీ లక్ష్మీశంకర్‌నాయక్, పార్టీ మండల అధ్యక్షుడు కోడ్గల్‌యాదయ్య, మార్కెట్ డైరెక్టర్ గోవర్దన్‌రెడ్డిలు కేకును కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మురళీ, రాములు, ఇమ్ము, బాలు, శ్రీకాంత్, తోటారెడ్డి, ప్రణీల్‌చందర్, మసియొద్దీన్, కొండల్, శంకర్‌నాయక్, దోనూరుశ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్‌లో...

బాలానగర్, జనవరి 1: మండల కేంద్రంతో పాటు, గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ప్రజలు ఉల్లాసంగా జరుపుకున్నారు. ఆదివారం సాయంత్రం మద్యం దుకాణాలు, బేకరీల వద్ద సందడి కన్పించింది. గ్రామాల్లో యువకులు డీజేలు ఏర్పాటుచేసుకొని డ్యాన్X్సలు చేశారు.

రాజాపూర్‌లో...

రాజాపూర్, జనవరి 1: మండల కేంద్రంతో పాటు, పలు గ్రామాలకు చెందిన యువకులు నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. అర్ధరాత్రి 12 దాటిన తర్వాత మిత్రులకు, బంధువులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సోమవారం ఉదయం ఆడపడుచులు తమతమ ఇంటి ముందు రంగులతో ముగ్గులు వేశారు. అనంతరం దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు.



జడ్చర్లలో కేకు కట్ చేస్తున్న ఎంపీపీ, టీఆర్ఎస్ పార్టీ నాయకులు

నవాబ్‌పేటలో...

నవాబ్‌పేట, జనవరి 1: మండలంలో నూతన సంవత్సరం వేడుకలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం వరకు ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామాల్లో యువకులు, యువజన సంఘాల ఆధ్వర్యంలో తెల్లవార్లు జాగారం చేస్తు ఆటపాటలతో సంబురాలు జరుపుకున్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చేటు చేసుకోకుండా ఎస్సై ప్రవీణ్X కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక గస్తీ నిర్వహించారు. మండల కేంద్రంతోపాటు, పరిసర గ్రామాల ప్రజలకు తహసీల్దార్ శ్రీనివాసులు, ఎస్సై ప్రవీణ్X కుమార్, ఎంపీపీ శ్రీనివాస్, జడ్పీటీసీ సభ్యురాలు ఇందిరాదేవి, మాజీ ఎంపీపీ నర్సింహులు, మార్కెట్ చైర్మన్X రవీందర్‌రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు అంజయ్య తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

వైభవంగా లక్ష్మీచెన్నకేశవస్వామి కల్యాణం



లక్ష్మీచెన్నకేశవస్వామి కల్యాణంలో పాల్గొన్న భక్తులు, అర్చకులు

మిడ్జిల్, జనవరి 1: మండలంలోని వెలుగొమ్ములలో సోమవారం లక్ష్మీచెన్నకేశవస్వామి కల్యాణాన్ని నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు. కల్యాణాన్ని తిలకించేందుకు గ్రామ ప్రజలతో పాటు, పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్X పి.నాగేశ్వర్‌గౌడ్, సర్పంచ్ రేఖాబాయివిజయాజీ, సభ్యులు లక్ష్మమ్మవెంకటయ్య, బాల్‌రెడ్డి, చెన్నయ్య, వెంకటయ్యగౌడ్, ఆలయ మాజీ చైర్మన్లు మోహన్‌రెడ్డి, సాయిలు, నాయకులు నిరంజన్, దశరథం, లక్ష్మారెడ్డి, యాదిరెడ్డి, శేషయ్య, మాసయ్యగౌడ్, పరమేశ్వర్‌గౌడ్, లక్ష్మీనారాయణ, వెంకటేష్, మురళీధరాచారి, శ్రీకర్‌రెడ్డి, అనిల్, కిరణ్, సాయి, సాయిరాంరెడ్డి తదితరులున్నారు.

ఘనంగా తిరుమలనాథస్వామి కల్యాణం



తిరుమలనాథస్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు, వేదపండితులు

బాలానగర్, జనవరి 1: మండలంలోని పెద్దరేవల్లి దేవునిగుట్టపై వెలిసిన తిరుమలనాథస్వామి కల్యాణాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలను ఆలయ కమిటీ చైర్మన్X సాదు వెంకట్‌రెడ్డి, గ్రామసర్పంచు రఘుమారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో వేద పండితులు నిర్వహించారు. అనంతరం అన్నదానం కొనసాగింది. కార్యక్రమంలో గ్రామ ప్రజలతో పాటు, పరిసర గ్రామాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

'ఎంఈఓపై డీఈఓ వేధింపులు ఆపాలి'

జడ్చర్లఅర్బన్, జనవరి 1: నవాబ్‌పేట ఎంఈఓ అనంతప్పపై డీఈఓ చేస్తున్న వేధింపులు ఆపాలని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ఇన్X చార్జి జంగయ్య డిమాండ్ చేశారు. జడ్చర్ల ఎమ్మార్పీ వద్ద సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంకితభావంతో పనిచేస్తున్న ఎంఈఓ అనంతప్పపై కొందరు ఉపాధ్యాయులు ఉద్దేశపూర్వకంగా డీఈఓకు తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని పేర్కొన్నారు. ఫిర్యాదులపై ఎలాంటి విచారణ లేకుండా చర్యలు తీసుకుంటే తగదన్నారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జహంగీర్‌పాష, మందభీంరాజ్, యాదయ్య, నరేశ్, ప్రశాంత్‌గౌడ్, శరత్, శివ తదదితరులున్నారు.

కొనసాగుతున్న దీక్ష

నవాబ్‌పేట, డిసెంబరు 1: జిల్లాల పునర్విభజనలో భాగంగా నవాబ్‌పేట మండలంలో కలిసిన కొత్తపల్లి, కన్మన్X కాల్వ, మల్కాపూర్, చాకలిపల్లి గ్రామాలను తిరిగి కుల్కచర్ల మండలంలో కలపాలని కోరుతూ చేపట్టిన ధర్నా సోమవారం 15వ రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో ఆంజనేయులు, చెన్నయ్య, రాజు, కృష్ణాజీ, చంద్రయ్య, కృష్ణాచారి తదితరులు పాల్గొన్నారు.

'స్వచ్ఛ సర్వేక్షణ్‌కు సహకరించండి'



బాదేపల్లి పాతబజారు వాసులకు అవగాహన కల్పిస్తున్న నగర పంచాయతీ కమిషనర్

జడ్చర్లఅర్బన్, జనవరి 1: బాదేపల్లి పట్టణాన్ని స్వచ్ఛ బాదేపల్లిగా తీర్చిదిద్దడంలో భాగంగా చేపట్టిన స్వచ్ఛసర్వేక్షణ్-2018 కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం ప్రతిఒక్కరు సహకరించాలని నగరపంచాయతీ కమిషనర్ సునీత కోరారు. సోమవారం పట్టణంలోని పాత బజారు, మాధవరావుకాంపౌండ్ తదితర కాలనీలలో ఆమె పర్యటించారు. ఇళ్ల ముందు పారవేసిన చెత్తను, సమీప ఇళ్లవాళ్లతో కలిసి తీయించారు. ఎవరి చెత్త వారే తొలగించుకోవాలని సూచించారు. ఇకపై రోడ్లపై ఎలాంటి చెత్తపారవేసినా, సమీప ఇంటివాళ్లపై పెనాల్టీలు వేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు పారిశుధ్యం, వ్యక్తిగత మురుగుదొడ్ల వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 38 మంది

మహబూబ్‌నగర్ క్రైం, జనవరి 1 : డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో 38 మంది పట్టుబడ్డారు. డిసెంబర్ 31 సందర్భంగా ఆదివారం రాత్రి నుంచి అర్ధరాత్రి దాటే వరకు పోలీసులు పట్టణంలోని పలు ప్రాంతాల్లో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరంగా నిర్వహించారు. ఈ తనిఖీల్లో పెద్దఎత్తున మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిని పోలీసులు పట్టుకున్నారు. మహబూబ్‌నగర్‌లోని అంబేద్కర్ చౌరస్తా, మెట్టుగడ్డ, రూరల్ పోలీస్‌స్టేషన్, న్యూటౌన్ తదితర ప్రాంతాల్లో ఈ తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టుబడిన వారి నుంచి వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం కోర్టులో హాజరు పర్చనున్నట్లు తెలిసింది.



మహబూబ్‌నగర్

తిరుమల	ఎంసీఏ
బాలాజీ	10
వెంకటాద్రి	ఆక్సిజన్
వెంకటేశ్వర గోల్డ్	హలో
శ్రీనివాస	అదిరింది
మహేశ్వరి	ఇఈ
శ్రీకృష్ణ	టైగర్ జిందాహై

కూరగాయల ధరలు



టమాట	10	క్యాప్సికమ్	50
వంకాయ	20	దొండకాయ	34
చిక్కుడు	40	దోస	20
పచ్చిమిర్చి	40	బిర్నీస్	50
బెండ	40	బీట్‌రూట్	40
బీరకాయ	50	చామగడ్డ	40
కాకరకాయ	40	ఆలుగడ్డ	16
చౌళకాయ	40	కీరదోస	30
క్యాబేజి	30	ఉల్లిగడ్డ	40
క్యారెట్	50	చింతకాయ	40

రైతు బజార్ కూరగాయల ధరలు (నేటి ఉదయం 8గంటల వరకు మాత్రమే)

పోలీస్ అధికారుల నెంబర్లు

డీఎస్పీ	9440795719
రూరల్ సీఐ	9440795705
వన్ టౌన్ సీఐ	9440795706
టూటౌన్ సీఐ	9440795707
ట్రాఫిక్ సీఐ	9440795717
రూరల్ ఎస్సై	9440795708
వన్ టౌన్ ఎస్సై	9440795704
టూటౌన్ ఎస్సై	9493548986
రైల్వే ఎస్సై	9440627522

హలో.. ఆంధ్రజ్యోతి Hello Andhrajyothy

మీ కాలనీల్లో సమస్యలు ఉన్నాయా.. పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా.. మాకు ఉప్పందించండి..

క్రైమ్, మున్సిపాలిటీ	99859 21377
విద్యావిభాగం, క్రీడలు	94411 41359
విద్యుత్, వ్యవసాయం	94407 19916
వైద్యవిభాగం	98858 87348
కలెక్టరేట్	92478 51278
జడ్పీసెంటర్, ఆర్టీసీ	94417 40122
భగీరథకాలనీ	94942 70180
పాలమూరు యూనివర్సిటీ	81067 53804

ఉత్సాహంగా కొత్త ఏడాది వేడుకలు

నూతన సంవత్సర వేడుకలను పట్టణ ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు.. కలెక్టర్ రొనాల్డ్‌రోస్, ఎస్పీ అనురాధ తమ తమ కార్యాలయాలతో పాటు ఎనుగొండలోని అంధుల పాఠశాలలో కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్పంచుకున్నారు.. వారికి వివిధ సంఘాల నాయకులు, ప్రముఖులు వేర్వేరుగా శుభాకాంక్షలు తెలిపారు..

అనాథ శరణాలయంలో..

మహబూబ్‌నగర్ వైద్యవిభాగం, జనవరి 1 : పట్టణంలోని రెడ్‌క్రాస్ అనాథ శరణాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ రొనాల్డ్‌రోస్, ఎస్పీ అనురాధలు ముఖ్య అతిథులుగా హాజరై పిల్లలతో కేక్ కట్ చేయించారు. మిఠాయిలు, పండ్లు, స్కూల్ బ్యాగులు, దుప్పట్లు, నోటు పుస్తకాలు పంచిపెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ అనాథ పిల్లలతో నూతన సంవత్సర వేడుకలు చేసుకోవడం ఆనందంగా ఉందని, జీవితంలో ఇది మరువలేని రోజు ఆనందం వ్యక్తం చేశారు. ఎన్ ఆర్‌ఐ అంబటి మల్లికార్జున్ డార్మెంట్‌లో గల 35 స్టీలు మంచాలను ఉచితంగా అందజేశారు. వారి కుటుంబ సభ్యులను కలెక్టర్, ఎస్పీలు అభినందించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ నటరాజ్, వైస్ చైర్మన్ డా.శ్యామ్యూల్, కోశాధికారి జగపతిరావు, మేనేజర్ గాంధీ, అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు, డీఎస్పీ భాస్కర్, అనాథ శరణాలయం సూపరింటెండెంట్ వరలక్ష్మి పాల్గొన్నారు.

మండల బాధ్యులు అక్తర్‌అహ్మద్, తిమ్మారెడ్డి, సురేష్‌రెడ్డి, శాంబాబు, పెద్దిరెడ్డి పాల్గొన్నారు.

బీసీటీయూ ఆధ్వర్యంలో..

బీసీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్‌ను రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణుడు, జిల్లా అధ్యక్షుడు రాములు, ప్రధాన కార్యదర్శి రమేష్‌తో పాటు పలువురు నేతలు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో విద్యాభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ..

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను సోమవారం కలెక్టర్ రొనాల్డ్‌రోస్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి కిష్టయ్య, అధ్యక్షుడు రఘుపాల్, ప్రధాన కార్యదర్శి రవికుమార్, ఉపాధ్యక్షులు ఉమాదేవి, సీత్యానాయక్, కార్యదర్శి కల్యానం నర్సింహ, ముసాపేట, అడ్డాకుల, హన్వాడ, కోయిలకొండ, ధన్వాడ మండలాల అధ్యక్షులు శివరాజు, రాములు, కిష్ట్యానాయక్, యాదయ్య, ఖాదరయ్య, మన్యం, సంపత్ కుమార్, అజయ్, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

డీటీఎఫ్ ఆధ్వర్యంలో..

డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను కలెక్టర్ రొనాల్డ్‌రోస్ ఆయన చాంబర్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వామన్ కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, నాయకులు సూర్యప్రతాప్, చంద్రారెడ్డి, ఆదిత్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మకుమారీల శుభాకాంక్షలు

పాలమూరు, జనవరి 1 : కలెక్టర్ రొనాల్డ్‌రోస్, ఎస్పీ అనురాధలను సోమవారం మహబూబ్‌నగర్ ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం కేంద్రం రాజయోగిని బి.కె.మహాదేవి తదితరులు కలిసి నూతన సంవత్సర కానుకగా ఈశ్వరీయ కానుకలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాదిలో ప్రజలందరు సుఖసంతోషాలతో జీవించాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో బ్రహ్మకుమారీస్ ఉన్నారు.




కలెక్టర్, ఎస్పీలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న బ్రహ్మకుమారీలు

టీఎస్ జీహెచ్ఎం ఎంఏ ఆధ్వర్యంలో..

టీఎస్ జీహెచ్ఎం ఎంఏ ఆధ్వర్యంలో కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌ను సంఘం జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి జగదీష్‌లు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

టీజీహెచ్ఎం ఎంఏ ఆధ్వర్యంలో..

టీజీహెచ్ఎం ఎంఏ ఆధ్వర్యంలో కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌కు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆడమ్స్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కృష్ణయ్య, రాజునాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రకాశ్, దశరథ్ నాయక్, వెంకట్రాములు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

గిరిజన వసతి గృహంలో..

రాజేంద్రనగర్, జనవరి 1 : పట్టణంలోని ప్రభుత్వ బాలుర గిరిజన వసతి గృహంలో విద్యార్థులు సోమవారం నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేశారు. జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి దిలీప్‌కుమార్ హాజరై విద్యార్థుల బాగోగులు, వారి చదువుల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సనాతన బాలస్వామి, సిబ్బంది రూపమ్మ, రాములు, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆశీర్వాద్ లైఫ్ లైన్ విజన్ వ్యవస్థాపకుడు ఆకెపోగు శాంతరాజు ఆధ్వర్యంలో సోమవారం పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో రెవ.పీఏ దేవదాస్, రెవ.జె.ప్రకాష్, బి.నాగరాజు, వై.నర్సింహులు, మధు, రవి, భాను తదితరులున్నారు.



అనాథ ఆశ్రమంలో పిల్లల మధ్య కేక్ కట్ చేస్తున్న కలెక్టర్, ఎస్పీ



కలెక్టర్‌కు శుభాకాంక్షలు చెప్తున్న కాంగ్రెస్ నాయకులు



కుట్టు శిక్షణ పొందుతున్న మహిళలతో కలిసి కేక్ కట్ చేస్తున్న సీఐ

కలెక్టర్‌ను కలిసిన ఉపాధ్యాయ సంఘాల నాయకులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జనవరి 1 : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పలు ఉపాధ్యాయ సంఘాల నేతలు కలెక్టర్ ఒనాల్డ్‌రోస్, డీఈఓ సోమిరెడ్డిలను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గట్టు వెంకట్‌రెడ్డి, నారాయణగౌడ్‌లు కలెక్టర్‌ను ఆయన చాంబర్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో జిల్లా గౌరవ అధ్యక్షుడు జి.రఘురాంరెడ్డి,

సీఐ సీతయ్య ఆధ్వర్యంలో..

మహబూబ్‌నగర్ క్రైం, జనవరి 1 : స్వయం ఉపాధి కుట్టు శిక్షణ పొందుతున్న మహిళా సభ్యులతో కలిసి షీ టీమ్ ఇన్ చార్జి సీఐ సీతయ్య పట్టణంలో సోమవారం కేక్ కట్ చేశారు. మహిళలంతా స్వయం ఉపాధి రంగాల్లో రాణించి విజయం సాధించాలని ఆకాంక్షించారు.

కుటుంబ సభ్యుల మధ్య కలెక్టర్ న్యూ ఇయర్ వేడుకలు

మహబూబ్‌నగర్, జనవరి 1 : నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కలెక్టర్ రొనాల్డ్ రోస్ తన క్యాంపు కార్యాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికి ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లా రెవెన్యూ అధికారులు నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగ నాయకులు, వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు చెందిన అధికారులు, మానసిక వికలాంగులు, దివ్యాంగులు, స్వచ్ఛభారత్ వలంటీర్స్, జిల్లా రెవెన్యూ అధికారి, ఆర్‌డీఓ, తహసీల్దార్లు, శిశు సంక్షేమ శాఖ అధికారులు, సీనియర్ సిటిజన్ లు, హెడ్‌మాస్టర్స్ అసోసియేషన్ నాయకులు కలెక్టర్‌ను కలిసి కొత్త ఏడాది శుభాకాంక్షలు తెలియజేశారు.



కూతురికి కేక్ తినిపిస్తున్న కలెక్టర్

ఎస్పీ కార్యాలయంలో..

మహబూబ్‌నగర్ క్రైం, జనవరి 1 : ఎస్పీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎస్పీ డాక్టర్ బి.అనురాధ కేక్ కట్ చేసి సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతేడాది పోలీస్‌శాఖ ఎన్నో విజయాలను అందుకుందని, ఈ ఏడాది కూడా సిబ్బంది సమష్టిగా పని చేసి ప్రజలకు శాంతి భద్రతలు అందించాలన్నారు. ప్రణాళికాబద్ధమైన కార్యాచరణ, ఆచరణ మంచి ఫలితాలను ఇస్తుందన్నారు. ఎవ్వరికి వారు ఉత్తమంగా పని చేస్తేనే ఆశించిన ఫలితాలు వస్తాయన్నారు. ప్రతి ఒక్కరు గతం కన్న పని తీరును మెరుగుపర్చుకున్నప్పుడే అత్యుత్తమ ఫలితాలు సాధించగలుగుతామన్నారు. ఈ సందర్భంగా ఆమె జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్లకు కేక్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, డీఎస్పీ భాస్కర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. న్యాయవాదులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, పట్టణ ప్రముఖులు ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపారు.



కేక్ కట్ చేస్తున్న ఎస్పీ అనురాధ

7న ఉచిత ఆర్థోపెడిక్ వైద్యశిబిరం

నారాయణపేట, జనవరి 1: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం, నవోదయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగ కుటుంబీకులకు ఈ నెల 7న ఆదివారం స్థానిక సిటిజన్స్ క్లబ్‌లో ఉచిత ఆర్థోపెడిక్ వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్రాములు, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, కార్యదర్శి కృష్ణ భగవాన్ లు తెలిపారు. ఈ శిబిరంలో కీళ్ల, మోకాళ్ల నొప్పులకు ఉచిత వైద్యసేవల తో పాటు అవసరమైన వారికి కీళ్ల మార్పిడి ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సంక్షిప్త వార్తలు

'సనాతన హిందూ ధర్మాన్ని పరిరక్షించాలి'

నారాయణపేట, జనవరి 1: సనాతన హిందూ ధర్మాన్ని పరిరక్షించాలని పేట శక్తిపీఠం వ్యవస్థాపకులు స్వామి శాంతానంద్ పురోహిత్ ఉద్బోధించారు. ఆదివారం రాత్రి స్థానిక పరమారెడ్డి కాలనీలో ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. దేశమంతా కొత్త సంవత్సరం వేడుకల్లో మునిగి పోతే పరమారెడ్డి కాలనీ వాసులు మాత్రం న్యూ ఇయర్ సంబరాలను బహిష్కరించి ఆధ్యాత్మిక ప్రవచనం కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి సమాజంలో ఆదర్శంగా నిలిచారని స్వామిజీ కాలనీ వాసులను అభినందించారు. కార్యక్రమంలో కాలనీ వాసులు కృపాకర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, బుస్సయ్య, బస్వరాజ్, తదితరులు పాల్గొన్నారు.

శివ దీక్షలు ప్రారంభం

ధన్వాడ, జనవరి 1: మండలంలోని ధన్వాడ, మందిపల్లి, కిష్టాపూర్, చర్లపల్లి, కొండాపూర్, రాంకిష్టాయిపల్లి తదితర గ్రామాల్లో పలువురు యువకులు సోమవారం నుంచి శివదీక్షలు ప్రారంభించారు. భక్తులకు గురుస్వాములు వడ్డెమాన్ ప్రభులింగం, మరికల్ మఠం చంద్రశేఖర్ స్వాములు శివ మాలలు వేశారు. సోమవారం నుంచి శివాలయాలు శివమాల ధారణ భక్తులతో పవిత్రతను సంతరించుకున్నాయి.

సినిమా గైడ్

నారాయణపేట

మనోహర్	హలో
మహేశ్వరి	2 కంట్రీస్
బాబా 70 ఎంఎం	ఎంసీఏ
బాబా 35 ఎంఎం	కుటుంబ కథా చిత్రమ్

కూరగాయల ధరలు రూపాయల్లో..

టమాట	10	బెండకాయ	40
క్యాప్సికమ్	40	ఆలుగడ్డ	20
పచ్చిమిర్చి	40	చిక్కుడు	40
పాలకూర	40	బీన్స్	40
క్యాబేజీ	40	క్యారెట్	40
వంకాయ	30	చౌళకాయ	60

పుర అధికారుల ఫోన్ నెంబర్లు

హోదా	పేరు	ఫోన్ నెంబర్
కమిషనర్	సురేష్	9618099288
ఇంజనీర్	మహేష్	9052158056
టీపీఎస్	శ్రావణి	9908897774
టీపీబీఓ	లాలప్ప	9177371660
అకౌంటెంట్	స్వాతి	9618099144
టెక్నికల్ ఆఫీసర్	రాజునాయక్	8801268951
శానిటరీ ఇన్ స్పెక్టర్	కేశవులు	9652177299
శా.ఇన్ స్పెక్టర్-2	శ్రీధర్	9848235495
సీ.అసిస్టెంట్	యూసూఫ్	9918099133
జూ.అసిస్టెంట్	రమేష్	9618099122
జూ.అసిస్టెంట్	మణ్యం	7732015392
బిల్ కలెక్టర్	పి.రమేష్	9618099322
బిల్ కలెక్టర్	ముస్తఫా	9885851235
బోరెవెల్ ఆపరేటర్	అనంతయ్య	7386695325

ఇక ఎరువులూ.. ఇ-పాస్‌తోనే



» ఆధార్ కార్డు బయోమెట్రిక్ ద్వారా ఎరువులు, విత్తనాలు పొందుతున్న అన్నదాతలు

బయోమెట్రిక్ విధానంలో బొటన వేలి ముద్రను తీసుకుంటున్న దుకాణం యజమాని

నారాయణపేట, జనవరి 1: ప్రభుత్వం ఎట్టకేలకు వ్యవసాయ శాఖ ద్వారా ఎరువుల దుకాణాల్లో ఈ పాస్ విధానం అమలుకు సోమవారం నుంచి శ్రీకారం చుట్టింది. దాంతో రైతులు బయోమెట్రిక్ యంత్రం ద్వారా తమ ఆధార్ కార్డు నంబర్‌ను నమోదు చేయించుకొని వేలి ముద్రతో ఎరువులు, విత్తనాలు పొందేందుకు వర్షులు తీసుకుంటున్నారు. ఇప్పటికే పేట నియోజక వర్గంలో 39 ఎరువుల దుకాణాలతో పాటు ఆరు సింగిల్ విండోలు, ఒకటి ప్రైవేటు డీలర్ దుకాణాలకు వ్యవసాయ శాఖ అధికారులు బయోమెట్రిక్ యంత్రాలను ఏర్పాటు చేశారు. నియోజక వర్గంలోని కోయిల్ కొండ, మరికల్, పేట, దామరగిద్ద, ధన్వాడ మండలాల్లో 83,706 వేల మంది రైతులు 1,52,492 లక్ష ఎకరాల్లో రైతులు ప్రధానంగా కంది, వరి, వేరుశనగ, జొన్న, ఆముదం, పత్తి, తదితర పంటలను సాగుచేస్తున్నారు. ఈ విధానంతో ఎరువుల వాడకాన్ని నియంత్రించడం సబ్సిడీ ఎరువులు, విత్తనాలు బ్లాక్ మార్కెట్‌కు వెళ్లకుండా ఉండడం సబ్సిడీలు రైతులు అందేలా చూడడంతో పాటు, రైతుల వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయడం వలన ఏ రకం ఎరువులు ఎన్ని సార్లు రైతులు వినియోగించారనే అంశాన్ని సులువుగా గుర్తించ వచ్చు. ప్రస్తుతం బోర్ల కింద యాసంగి వరి నాట్లు జోరుగా కొనసాగుతున్నాయి. రైతులు ఈ వరి నాట్ల కోసం యూ రియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులను కొనుగోలు చేసేం దుకు ఎరువులు తీసుకెళ్తున్నారు.

» ఎరువులు కొనుగోలు చేశా..

బోరు కింద వేరుశనగ పంటను సాగు చేయడం వలన పొటాష్ పౌడర్ ఎరువుల బస్తాను కొనుగోలు చేశా. ఆధార్ కార్డు తీసుకు రావడం వలన ఎరువుల దుకాణం యజమాని తన నంబర్‌ను యంత్రంలో పొందు పరిచి బస్తాలను ఇచ్చారు. ఈ విధానం వలన ఎరువులు, విత్త నాలు అసలైన రైతులకు లభించే అవకాశముంది. ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుంది.



- పార్వతయ్య, రైతు, కుసాన్ పల్లి

» సర్వర్‌తో అప్పుడప్పుడు ఇబ్బందులు

బయోమెట్రిక్ విధానం ఎంతో ప్రయోజనకరంగా ఉంది. ఐతే అప్పుడప్పుడు ఆన్ లైన్ లో సర్వర్ డౌన్ నెలకొన్నప్పుడు రైతులు గంటల తరబడి కొనుగోళ్ల కోసం నిల్వలేక ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం లేకపోలేదు. ఆధార్ కార్డులను రైతులను విధిగా తీసుకు వచ్చి ఎరువులు, విత్తనాలు పొందా ల్సిందే. ఇంకా ఈ విధానంపై రైతు లకు అవగాహన కల్పించాల్సి ఉంది.



- రాఘవేంద్ర, గౌరిశంకర్ ఎరువుల దుకాణం,పేట

24గంటల విద్యుత్ తో రైతుల్లో ఆనందం

దామరగిద్ద, జనవరి 1: ప్రభుత్వం వ్యవసాయ రంగానికి 24గంటల కరెంటు అందించడంతో రైతు కళ్లలో ఆనందం కన్పిస్తుందని మాలల ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షుడు గ్యాంగ్ హన్మంతు అన్నారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఏ రాష్ట్రంలో అందించని విధంగా వ్యవసాయ రంగానికి 24గంటల విద్యుత్ ను అందించిందన్నారు. అంతరించి పోతున్న కుల వృత్తులకు జీవం పోసిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. వ్యవసాయ రంగానికి గత ప్రభుత్వాలు విద్యుత్ ను అందించక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. వ్యవసాయ రంగానికి 24 గంటల విద్యుత్ ను అందించిన రాష్ట్ర సీఎం కేసీఆర్‌కు, ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో నాయకులు నారాయణ ఉన్నారు.

నేడు చండీ హోమం

నారాయణపేట, జనవరి 1: స్థానిక శక్తిపీఠంలో పౌర్ణమిని పురస్కరించుకొని మంగళవారం చండీ హోమంతో పాటు సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు స్వామి శాంతానంద్ సోమవారం తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించండి

» పేట డివిజన్ లో 39,500 వ్యవసాయ కనెక్షన్లు



పేట శివారులో ఆటోమెటిక్ స్టార్టర్‌ను తొలగిస్తున్న బీకేఎస్ జిల్లా అధ్యక్షుడు వెంకోబా

నారాయణపేట, జనవరి 1: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా వ్యవసాయ రంగానికి చేయూత అందించేందుకు గాను రైతాంగానికి 24గంటల విద్యుత్ సరఫరా శ్రీకారం చుట్టింది. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఇది వరకు వ్యవసాయ రంగానికి అందిస్తున్న తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా ను 24 గంటలకు పెంచి నిరంతరంగా సరఫరా అందించనున్నారు. పేట విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలో 11మండలాలకు గాను 33/11 కేవీ సబ్ స్టేషన్లు 41, 132 /11 కేవీ సబ్ స్టేషన్లు ఆరు ఉండగా, మొత్తం 39,500 వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి. కాగా పేట మండలంలో 3,620 వ్యవసాయ కనెక్ష న్లు ఉన్నాయి. దాంతో వ్యవసాయ బోర్లకు నిరంతర విద్యుత్ తీపికబురుతో రైతులకు మేలు చేకూరుతుంది.

ఐతే వ్యవసాయ పంపు సెట్లకు ఆటోమెటిక్ స్టాటర్లను 24గంటల విద్యుత్ సరఫరా వలన రైతులు స్వచ్ఛందంగా తొలగిం చుకోవాలని విద్యుత్ శాఖ అధికారులు కోరుతున్నారు. నిరంతర విద్యుత్ వలన పంట పొలాల సాగుకు అవ సరం మేరకు నీటిని వాడుకు నేందుకు గాను ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగించుకోవాలని సూచిస్తున్నారు. లేనిప క్షంలో పొలం దగ్గర కరెంటు వచ్చి పోయినట్లైతే ఆటోమెటిక్‌గా మోటార్ స్టార్ట్ అయితే లోడ్ పడడంతో పాటు మోటార్లు వేడెక్కి వైరింగ్ కాలి పోయే ప్రమాదం ఉండడంతో పాటు భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదం లేకపోలేదనే అభిప్రాయం వ్యక్తమౌతుంది.

స్వచ్ఛందంగా తొలగించుకోవాలి...

రైతులు స్వచ్ఛందంగా తమ మోటార్లకు ఉన్న ఆటోమెటిక్ స్టాటర్లను తొలగించుకోవాలి. ఆటోమెటిక్ స్టాటర్లను వినియోగించరాదని రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. నిరంతరం విద్యుత్ ను అందించడం వలన పంట పొలాలకు అవసరం మేరకే నీటిని వాడుకోవాలి. ఆటోమెటిక్ స్టాటర్లు ఉన్నట్లయితే కరెంటు డ్రాపౌట్ అయ్యి మోటార్లు ఆటోమెటిక్‌గా ఆన్ అయితే సబ్ స్టేషన్లపై లోడ్ అధికంగా పడుతుంది. మోటార్లు నిరంతరంగా నడి చి నీళ్లు, కరెంటు వృధా అయ్యే అవకాశ ముంది.



- చంద్రమౌళి, డీఈ, పేట డివిజన్ విద్యుత్ శాఖ, నారాయణ పేట

రైతాంగానికి ఎంతో మేలు...

వ్యవసాయ రంగానికి 24గంటల విద్యుత్ సరఫరాకు శ్రీకారం చుట్టి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఎంతో మేలును చేకూర్చింది. ఇది శుభ పరిణామం. ఇక మోటార్లకు ఆటోమెటిక్ స్టాటర్ల వినియోగం అవసరముండదు. జిల్లా వ్యాప్తంగా రైతులు స్వచ్ఛందంగా ఆటోమెటిక్ స్టాటర్లను తొలగించు కోవాలి. పంట పొలాలకు అవసరం మేరకు నీటిని పారబెట్టుకోవాలి. కరెంటు, నీటిని వృధా చేయకుండా చూసుకోవాలి. నిరంతర విద్యుత్ ను అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, ఎంపీ జితేందర్ రెడ్డి, ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డిలకు రైతాంగం రుణపడి ఉంటారు.



- వెంకోబా, బీకేఎస్ జిల్లా అధ్యక్షుడు నారాయణపేట



విద్యార్థులకు పండ్లు పంపిణీ చేస్తున్న అయ్యప్ప స్వాములు

ప్రత్యేక పూజలు చేసిన విద్యార్థులు

నారాయణపేట, జనవరి 1: స్థానిక యాద్గీర్ రోడ్డులోని అయ్యప్ప స్వామి దేవాలయంలో కస్తూర్బా పాఠశాల విద్యార్థులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. 2018 కొత్త సంవత్సరం ఆరంభం దృష్ట్యా కస్తూర్బా పాఠశాల విద్యార్థులు అయ్యప్ప స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విద్యార్థులకు పండ్లు, ప్రసాదం వితరణ చేపట్టారు. కార్యక్రమంలో గురుస్వాములు ప్రభాకర్ వర్ధన్, చక్రధర్ రెడ్డి, ఉమాపతి, చెన్నారెడ్డి, రాజు, మోహన్ , రవి పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ



అన్నదానంలో స్వాములు

నారాయణపేట రూరల్, జనవరి 1: మండల పరిధిలోని సింగారం గ్రామంలో గురుస్వామి అశోక్ స్వగృహంలో అయ్యప్ప పడిపూజను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి అభిషేకంతో పాటు, మహామంగళహారతి, నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రమేశ్, నారాయణ, రాములు, గోవింద్, సుదర్శన్ పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

ధన్వాడ, జనవరి 1: ధన్వాడలోని కోటపక్క వీధిలో గల యానగుంది రారెడ్డి స్వ గృహంలో సోమవారం అయ్యప్ప స్వామి పడిపూజను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గురు స్వాములు వేణుగోపాల్, శ్రీనివాస్ గౌడ్, శివన్న గౌడ్, మాకం సురేందర్, శివారెడ్డి, నరేందర్ గౌడ్, వెంకటేష్ గౌడ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్ర

'అన్నదానం చేయడం చాలా గొప్పది'

దేవరకద్ర, డిసెంబరు 1: అన్ని దానాల కన్న అన్నదానం చేయడం గొప్పదని దేవస్థాన చైర్మన్ కొండ భాస్కర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఈశ్వర వీరప్పయ్యస్వామి దేవాలయంలో సోమవారం పట్టణానికి చెందిన నాగరి సాయిలు భక్తులకు అన్నదానం చేశారు. ప్రతి ఒక్కరు కూడ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మధుగౌడ్, ఆంజనేయులు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

సీసీకుంట మండల అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్	-9000101476
ఎంపీడీఓ	- 8008901051
ఈఓ పీఆర్డీ	-8008366833
మెడికల్ ఆఫీసర్	-9494017618
ఎంఈఓ	- 7702775334
వీఏఎస్	-7702771368
ఏఓ	-7288894322
ఏఈఆర్‌డబ్ల్యూఎస్	9440588033
ఏఈ పీఆర్	-9515384477
ఏఈ ఎలక్ట్రిసిటీ	-9440813446
ఎస్ఐ	- 9490619618
ఏపీఎం(ఐకేపీ)	- 8790990647
ఐసీడీఎస్ సూపర్‌వైజర్	9603699379
ఎంసీఓ	- 9441627173
ఏపీఓ(ఈజీఎస్)	- 7095505265
వార్డెన్ బీసీ హాస్టల్	9494269391
వార్డెన్ ఎస్సీ హాస్టల్	9908532492
ఎస్ఓ(కేసీబీవీ)	- 8985728607

స్థానికుల మధ్య జడ్పీటీసీ జన్మదిన వేడుకలు

భూత్పూర్, జనవరి 1: స్థానిక జడ్పీటీసీ ఆర్.చంద్రమౌళి తన జన్మదిన వేడుకలను సోమవారం భూత్పూర్ చౌరస్తాలో స్థానిక టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతుల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. కేక్‌కట్ చేసి మిఠాయి, పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం జడ్పీటీసీ మాట్లాడుతూ స్థానిక నాయకులు, రైతుల సమక్షంలో తన పుట్టిన రోజు జరుపుకుంటున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బస్వరాజ్‌గౌడ్, జిల్లా మత్స్యసహకార సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ, నారాయణగౌడ్, మేకల సత్య నారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ రమేష్‌చందర్, మాజీ సర్పంచ్ చెన్నమ్మ పాల్గొన్నారు.

చెక్కు పంపిణీ

పాన్‌గల్, జనవరి 1: మండలంలోని గోప్లాపూర్ గ్రామానికి చెందిన ఎల్లయ్యకు సీఎం సహాయనిధి మంజూరైనట్లు టీఆర్ఎస్ నాయకుడు పుల్లారావు తెలిపారు. బాధితుడికి మంజూరైన రూ.10,500 చెక్కును సోమవారం బాధితుడికి అందజేశారు.

మటన్ మాయ

- భూత్పూర్‌లో నాసిరకం మాంసం విక్రయాలు
- సామాన్యులతో ఆటలు
- పశువైద్యుని ధ్రువీకరణ లేకుండానే నెలలు నిండని జంతువుల వధ


గొర్రె పిల్లలను వధిస్తున్న దృశ్యం


మటన్ షాప్‌ల వద్ద జనం

భూత్పూర్, జనవరి 1: మండలకేంద్రంలో నాణ్యతలేని మాంసం విక్రయిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రలో ఆదివారం సంత కావడంతో మధ్యాహ్నం నుంచే మాంసం విక్రయాలు జోరుగా కొనసాగుతుంటాయి. అనారోగ్యంగా ఉన్న పొట్టేళ్లను, మేకలను వధిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అలాంటి నాణ్యత లేని మాంసాన్ని విక్రయిస్తుండటంతో ఆనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు.

పాలు మరువని పిల్లలు..

నెలలు నిండని మూడు నుంచి 5 కిలోల మధ్య ఉన్న గొర్రె, పొటేళ, మేక పిల్లలను వధిస్తున్నారని స్థానికులు అంటున్నారు. జంతువులను వధించాలంటే స్థానిక పశు వైద్యుడి ధృవీకరించాలి. అలా కాకుండా ఇష్టానుసారంగా మాంసాన్ని విక్రయిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

అపరిశుభ్రతలో..

మాంసం విక్రయాల వద్ద కనీస పరిశుభ్రత పాటించకపోతే అందులో బాక్టీరియా చేరుతుందని నిపుణులు అంటున్నారు. స్థానిక గ్రామపంచాయతీ, సంబంధితశాఖ అధికారులు పర్యవేక్షణ లేదని మాంసం ప్రియులు అంటున్నారు. వీటి వల్ల వెలువడే వ్యర్థపదార్థాలను చౌరస్తాలోనే పడవేయడంతో ఈగలు, దోమలు అధికమై దుర్గంధం వెలువడుతోందని స్థాని కులు అంటున్నారు. సంబంధితశాఖ అధికారులు, గ్రామపంచాయతీ అధికారులు పట్టించు కోకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నాణ్యతలేని మాంసాన్ని విక్రయించి, వాటి వ్యర్థాలను ఇష్టానుసారంగా పడవేసే వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

భక్తులతో నిండిన ఆలయాలు


పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి


సాయిబాబాకు పూజలకు చేసక్తున్న భక్తులు

భూత్పూర్, జనవరి 1: నూతనసం వత్సరం సందర్భంగా మండలకేంద్రంలోని ప్రజలు అధికసంఖ్యలో సోమవారం ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయిబాబా, సంజీవరాయుని దేవాలయం, మునిరంగ స్వామి, రామలింగేశ్వరస్వామి దేవాలయం, అమిస్తాపూర్ శివారులోని సాయిసచ్చిదా నంద ఆశ్రమంలో భక్తులు అధికసంఖ్యలో ప్ర త్యేక పూజలు, అభిషేకాలు, నిర్వహించారు.

భక్తులతో కిటకిటలాడిన మన్నెంకొండ..

దేవరకద్ర, డిసెంబరు 1: పాలమూరు జిల్లాలోని పేదల తిరుపతిగా విరజిల్లుతున్న మన్నెంకొండ లక్ష్మీవెంకటేశ్వర స్వామి దేవాలయం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు కల్పించినట్లు ఆలయ ఈఓ వెంకటాచారి తెలిపారు. మండలంలోని లక్ష్మిపల్లి, చిన్నరాజమూర్, దేవరకద్ర పట్టణంలోని ఆలయాలు కిటకిటలాడాయి.

కిక్కిరిసిన కందూరు క్షేత్రం..

అడ్డాకుల, జనవరి 1: మండల పరిధిలోని కందూరు రామలింగేశ్వరస్వామి క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. శివుడికి అత్యంత ప్రీతి పాత్రమైన సోమవారం భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు.

కురుమూర్తిలో మాజీ ఎమ్మెల్యే పూజలు..

చిన్నచింతకుంట, డిసెంబరు 1: కురుమూర్తి వెంకటేశ్వర స్వామిక్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. వడ్డెమాన్ సమీపంలోని గల రామలింగేశ్వరస్వామి ఆలయంలో టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి మక్తల్ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డి స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

సంక్షిప్త వార్తలు

కోయిల్‌సాగర్ నీటి మట్టం 26.10 అడుగులు

దేవరకద్ర, డిసెంబరు 1: జిల్లాలోని మధ్యతరహా ప్రాజెక్టు అయిన కోయిల్‌సాగర్ ప్రాజెక్టు నీటి మట్టం 26.10 అడుగుల వద్ద నీటి నిల్వ ఉన్నట్లు ప్రాజెక్టు పర్య వేక్షకుడు లక్ష్మయ్య తెలిపారు. ప్రాజెక్టు కుడి ఎడమకాల్వల ద్వారా నీటి విడుదల కొనసాగుతుందని ఆయన తెలిపారు.

ఉత్సాహంగా 'నూతన' వేడుకలు

చిన్నచింతకుంట,డిసెంబరు1: సోమవారం 2018 నూతన సంవత్సర వేడుక లు ఘనంగా జరిగాయి. ఆదివారం అర్ధరాత్రి నుంచే గ్రామాల్లో యువకులు పెద్దఎత్తున నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.

నిరంతర విద్యుత్ పై హర్షం


ఆనందం వ్యక్తం చేస్తున్న రైతులు

అడ్డాకుల/మూసాపేట,జనవరి1: అడ్డాకుల, మూసాపేట మండలాల్లో 24 గంటల విద్యుత్ సరఫరా ప్రారంభమైంది. ఇరు మండలాల రైతులు ఆనందం వ్యక్తం చే శారు. అడ్డాకుల మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో టీఆర్ ఎస్ నాయకులు, రైతులు వంపుసెట్లను ఆన్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. వారు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు

నిరుద్యోగులకు శుభవార్త

భూత్పూర్, జనవరి 1: ఉమ్మడి జిల్లాలో ఐటీఐ పూర్తి చేసి జూనియర్ లైన్ మెన్ కు దరఖాస్తు చేసుకున్న వారికి మండల కేంద్రంలో ఉన్న పాలమూరు ఐటీఐలో ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు నిర్వాహకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మూసాపేట, జనవరి 1: మండల పరిధిలోని మూసాపేట గ్రామంలో సోమవారం సగర(ఉప్పర) సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ఆ సంఘం నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. వారి అబివృద్ధి కోసం, తాపీ మేస్త్రిల శ్రేయస్సు కోసం ప్రభుత్వం చేయూతనివ్వాలని డిమాండ్ చేశారు.

రేషన్ షాపుల ద్వారా నిత్యావసరాలు అందించాలి

పెంట్లవెల్లి, జనవరి1 : ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారానే నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని బీజేవైఎం మండలా ధ్యక్షుడు అశోక్‌నంద డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గతంలో ఇచ్చిన మాదిరిగానే 9 రకాల నిత్యా వసర సరుకు లను రేషన్ షాపుల ద్వారా సబ్సిడీ ధరపై ప్రజలకు అందించాలన్నారు. కార్యక్రమంలో కురుమూర్తి, రాజు పాల్గొన్నారు.

బీటీ రోడ్లకు నిధుల మంజూరు

తిమ్మాపూర్‌కు రూ. 90 లక్షలు, తిమ్మాయపల్లికి రూ.40 లక్షల మంజూరు

అడ్డాకుల/మూసాపేట, జనవరి1: మండలాల్లోని రెండు గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణానికి రూ. 1.30 కోట్ల నిధులు మంజూరయ్యాయి. మూసాపేట మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామ రోడ్డుకు రూ. 90 లక్షలు, అడ్డాకుల మండలం తిమ్మాయపల్లికి రూ. 40 లక్షలు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా సోమవారం తిమ్మాపూర్‌లో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ఆల వెంక టేశ్వర్‌రెడ్డిల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఇంద్రయ్యసాగర్, శివరాములు, ప్రతాప్‌రెడ్డి, సత్తార్, పెద్దబాలయ్య, బాలకిష్టయ్య, వి. ఆంజనేయులు, చంద్రశేఖర్, ఎండీ పాషా, మహమూద్, నాగరాజు, రాజు, గోపాల్‌గౌడ్, రమేష్, సుభాష్ పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం

భూత్పూర్, జనవరి 1: సీఎం కేసీఆర్ 24 గంటల విద్యుత్ సరఫరాను ప్రారంభించినందుకు ఆయన చిత్రపటానికి, స్థానిక ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చిత్రపటానికి సోమ వారం భూత్పూర్ చౌరస్తాలో క్షీరాభిషేకం చేశారు. టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బస్వరాజ్‌గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నారాయణగౌడ్, జడ్పీటీసీ చంద్రమౌళి, జిల్లా మత్స్యసహకార సంఘం అధ్యక్షుడు ఎం.సత్యనారాయణ, పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, కురుమూర్తి దేవస్థాన కమిటీ మెంబర్ అశోక్‌గౌడ్, ఎంపీటీసీ రమేష్ చందర్, మాజీ సర్పంచ్ చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్రలో..

కేసీఆర్ తెలంగాణ ప్రజలకు చేసిన సేవలు మరువ లేనివని మార్కెట్ చైర్మన్ జట్టి నర్సింహ్మరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని చెప్పారు. రైతుల కోసం 24 గంటల విద్యు త్ సౌకర్యాన్ని కల్పించినందుకు కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో కొండ శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, కొండారెడ్డి, ఫారూఖ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఘనంగా గంధం, ఉర్సు

నారాయణపేటరూరల్, జనవరి 1: మండల పరిధిలోని కోటకొండ గ్రామ మైబుసుబానీ దర్గాలో గంధం ఉర్సు ఉత్సవాలను ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం గంధం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామస్థుల ఆటపాటలతో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వి.రాములు, యాదగిరి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు వెంకట్రాములుగౌడ్, హాజీ మలంగ్, టీఆర్ఎస్ యువజన మండల ప్రధాన కార్యదర్శి కావలి వెంకటేశ్, ముస్లీ యువకులు రియాజ్, మహబూబ్, ఇసాముద్దిన్, అజీంపాషా, సలీం, మౌలాలీ, యువకులు, పెద్దలు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు



కేజీవీబీలో విద్యార్థులకు గుడ్డు పప్పు అన్నం పెట్టిన దృశ్యం

అమలులోకి రాని కొత్త మెనూ

ధన్వాడ, జనవరి 1: కేజీవీబీ మాడల్ పాఠశాలలో నూతన సంవత్సరం మొదటి రోజునే కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు పెడతామని ఉన్నత అధికారులు ప్రకటించినా ఆచరణలో మాత్రం అమలు కాలేదు. సోమవారం ధన్వాడ కేజీవీబీ మాడల్ పాఠశాలలో పాత మెనూ ప్రకారమే విద్యార్థులకు భోజనాలు పెట్టారు. కొత్త మెనూ ప్రకారం మధ్యాహ్నం పప్పు, సాంబరు, అన్నం, గుడ్డు, పెరుగు, నెయ్యితో భోజనం పెట్టాలి. కానీ ధన్వాడ కేజీవీబీలో విద్యార్థులకు పప్పు గుడ్డుతోనే భోజనాలు పెట్టారు. నెయ్యి, పెరుగు కన్పించలేదు. ఈ విషయమై ప్రత్యేక అధికారిణి గంగమ్మను వివరణ కోరగా కొత్త మెనూతో భోజనాలు పెట్టేందుకు అవసరమైన సరుకులను ప్రభుత్వం ఇంకా సరఫరా చేయలేదని వివరించారు.

పేట మండల అధికారుల నెంబర్లు

ఎంపీడీఓ	8008901066
తహసీల్దార్	9000101464
పోలీస్ ఎస్ఐ	9440900899
ఎక్సైజ్ ఎస్ఐ	9440564414
అగ్రికల్చర్ ఏఓ	7288894337
ట్రాన్స్‌కో ఏఈ	9440813468
ఇరిగేషన్ ఏఈ	7093604062
పంచాయతీరాజ్ ఏఈ	9642511224
విద్యాధికారి	9985637725
ఈజీఎస్ ఏపీఓ	7095504645
ఐకేపీ ఏపీఎం	8790990556
కోటకొండ పీహెచ్‌సీ డాక్టర్	8297084472
ఐసీడీఎస్ సీడీపీఓ	9491051733
వెటర్నరీ డాక్టర్	7702771497

అంబరాన్నంటిన సంబురాలు

▸ పాత సంవత్సరానికి కలిసి వచ్చిన సండే... ▸ వేడుకల్లో మునిగి తేలిన యువత.. ▸ కొత్త సంవత్సరానికి ఘనస్వాగతం..



నారాయణపేట, జనవరి 1: 2018 కొత్త సంవత్సరం ఆదివారం అర్ధరాత్రి నుంచే ప్రారంభం కావడంతో కొత్త సంవత్సరానికి యువత ఘనస్వాగతం పలికారు. ముఖ్యంగా యువత తమతమ వీధుల్లో కేకులను కట్‌చేసి పాటలకు స్టెప్పులు వేస్తూ కొత్త సంవత్సరం వేడుకలను జరుపుకొన్నారు. పట్టణంలోని పలువీధుల్లో అర్ధరాత్రి కొత్త సంవత్సరం సంబరాలు అంబరాన్నంటాయి. ఒకరికొకరు శుభాకాంక్షలను తెలుపుకొన్నారు. సెల్‌ఫోన్లు, వాట్సాప్‌లు, మెసెజ్‌ల ద్వారా కొందరు, మరికొందరు నేరుగా ఫోన్లలో మాట్లాడి కొత్త సంవత్సరం శుభాకాంక్షలను తెలిపారు. పట్టణంలోని ఆలయాలను దర్శించుకున్నారు. కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతు తమతమ ఇంటి ముంగిట్లో మహిళలు రంగు రంగులతో ముగ్గులు వేశారు. పోలీసులు ఆదివారం అర్ధరాత్రి విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.

▸ దామరగిద్దలో..

దామరగిద్ద: మండలంలోని దామరగిద్ద, కాన్ కూర్తి, మొగుల్ మడ్క, వత్తుగుండ్ల, సాకలోని పల్లి, ఆశన్ పల్లి గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా యువత రికార్డు డ్యాన్సులతో 2017సంవత్సరానికి వీడ్కోలు పలికి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు.

▸ పేట రూరల్‌లో

నారాయణపేట రూరల్: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఆదివారం అర్ధరాత్రి నూతన సంవత్సర వేడుకలను యువతీ, యువకులు, చిన్నారులు ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ బాణాసంచా కాలుస్తూ రికార్డు డ్యాన్సులతో గ్రామాల్లో హోరెత్తించారు.

▸ ధన్వాడలో..

ధన్వాడ: మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం రాత్రి నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. యువకులు కేరింతలు కొడుతూ నృత్యాలు చేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం ఉదయం ధన్వాడ వెంకటేశ్వర స్వామి దేవాలయం, శివసాయి మందిరాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు చంద్రశేఖర్, ఉమా కాంత్, నాగిరెడ్డి, కాళప్ప, లక్ష్మిరెడ్డి, ఎం.లక్ష్మయ్య, సందబాల్ నర్సిములు, రహమాన్ ఖాన్, బాలగౌడ్, వెంకటయ్య, అరవింద్, ప్రవీణ్ సాగర్, ప్రసాంత్, సుధాకర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

▸ మరికల్‌లో..

మరికల్: మరికల్‌లో ఆదివారం అర్ధరాత్రి యువకులు 2017కు వీడ్కోలు పలుకుతూ 2018కు స్వాగతం పలుకుతూ కేక్ కట్ చేసి రికార్డింగ్ డ్యాన్సులతో కొత్త సంవత్సరం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ 2017 కన్నా 2018 కొత్త సంవత్సరంలో మా తలరాతలు మారి జీవితాల్లో స్థిరపడాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు. నిరుద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి చదువుకున్న యువతకు అర్హతను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చూడాలని భగవంతుడిని కోరామన్నారు. ఈ సంవత్సరంలో జీవితంలో స్థిర పడేందుకు ఏర్పాట్లు చేసుకుంటామని పలువురు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు.



పేట ఆర్టీసీ బస్టాండ్‌లో ఎస్ఐకి కేక్ తినిపిస్తున్న యువకులు

'షాదీఖానా మంజూరు చేయండి'

ధన్వాడ, జనవరి 1: ధన్వాడలో షాదీఖానా లేక ముస్లిం మైనార్టీలు పెళ్ళిళ్లు జరపడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రభుత్వం స్పందించి షాదీఖానా నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎండీ రఫీయోద్దిన్ సోమవారం ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఇక్కడ షాదీఖానా లేకపోవడంతో మైనార్టీలు పేట, దేవరకద్ర ఫంక్షన్ హాల్‌లకు వెళ్లి పెళ్ళిళ్లలు చేయడానికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ హయాంలో షాదీఖానా నిర్మాణం కోసం స్థలం సేకరించామని అందువల్ల ఎమ్మెల్యే చొరవ తీసుకొని షాదీఖానా నిర్మాణంకు నిధులు మంజూరు చేయించాలని ఆయన కోరారు.

ఇంటి పన్ను చెల్లించాలి: ఈఓపీఆర్డీ

ధన్వాడ, జనవరి 1: జనవరి మొదటి వారం నుంచి మార్చి నెలవరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటి పన్ను వసూలు కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని ప్రతి ఒక్కరు విధిగా పన్నులు చెల్లించాలని ధన్వాడ మండల ఈఓపీఆర్డీ కాళప్ప సోమవారం ప్రకటనలో కోరారు. ప్రజలు ఇంటి పన్నులు చెల్లిస్తేనే గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి అవకాశముంటుందని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని ఆయన కోరారు.

పింఛన్ రాలే..

▸ ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులు

ధన్వాడ, జనవరి 1: మండలంలోని హనుమాన్ పల్లి, చర్లపల్లి గ్రామాల ప్రజలకు గత నెల డిసెంబరు పింఛన్లు ఇంత వరకు అందకపోవడంతో లబ్ధిదారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతినెల మొదటి వారంలోనే పంచాయతీ కార్యదర్శుల ద్వారా పంపిణీ చేసేవారు. కానీ టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతినెల 20వ తేదీ తర్వాత పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. ధన్వాడలో డిసెంబరు నెల పింఛన్లు 26 తర్వాత పంపిణీ చేశారు. కానీ చర్లపల్లి, హనుమాన్ పల్లిలో మాత్రం జనవరి నెల వచ్చినా డిసెంబరు నెల పింఛన్లు లబ్ధిదారుల చేతికి అందకపోవడంతో వారు కలవరం చెందుతున్నారు.



ముస్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లను సన్మానిస్తున్న పీఠాధిపతి

ముగిసిన బువ్వమ్మ గుట్ట ఉర్సు

నారాయణపేట, జనవరి 1: స్థానికంగా బువ్వమ్మ గుట్ట దర్గా ఉర్సు ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఐదు రోజులపాటు కొనసాగిన ఈ ఉర్సు ఉత్సవాలకు పరిసర ప్రాంతాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. గుట్టపై వెలిసిన హాజరత్ సయ్యద్ షా మహ్మద్ తఖీ ఫర్జ్ కోష్ ఖాద్రి దర్గాలో పీఠాధిపతి సయ్యద్ గయాసుద్దిన్ ఖాద్రీ ఆధ్వర్యంలో ఈనెల 28నుంచి సోమవారం తెల్లవారు జామున వరకు ఉర్సు ఉత్సవాలు కొనసాగాయి. జెండా ఊరేగింపు, సందల్, గ్యార్మీ, గంధం, కవి సమ్మేళనం, అధ్యాత్మిక ప్రవచనాలు తదితర ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. ఆదివారం రాత్రి ముస్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ చంద్రకాంత్, వైస్ చైర్మన్ నందు నామాజీ, కౌన్సిలర్లు, బీజేపీ రాష్ట్ర నాయకులు నాగూరావు నామాజీ, రతంగ్ పాండు రెడ్డి, సీఐ రామకృష్ణ, నాయకులు గందె చంద్రకాంత్, కోట్ల రాజా వర్ధన్ రెడ్డి, కన్న జగదీశ్, అమీరుద్దిన్, అబ్దుల్ సలీం, నవాజ్ మూసా, తఖీ చాంద్, దస్తగిరి చాంద్, తదితరులు పాల్గొన్నారు. వచ్చిన ప్రముఖులకు పీఠాధిపతి గయాసుద్దిన్ ఖాద్రి శాలువా, పూలమాలతో సత్కరించారు.

'సంవత్సరం మొదటి రోజే బాబు పుట్టాడు..'



ధన్వాడ ప్రభుత్వ ఆసుపత్రిలో మగ బిడ్డకు జన్మనిచ్చిన ఉప్పరి చంద్రకళ

ధన్వాడ, జనవరి 1: మండలంలోని కంసాన్ పల్లి, పాతపల్లి గ్రామాలకు చెందిన మహిళలు నూతన సంవత్సరం మొదటి రోజే మగ బిడ్డలకు జన్మనిచ్చారు. కంసాన్ పల్లికి చెందిన ఉప్పరి చంద్రకళ సోమవారం ఉదయం 11.20గంటలకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రెండో కాన్పులో మగ బిడ్డకు జన్మనిచ్చింది. అదేవిధంగా పాతపల్లికి చెందిన రాధా ఈరోజు తెల్లవారు జామున 3.08 గంటలకు ధన్వాడ ప్రభుత్వ ఆసుపత్రిలో మగ బిడ్డకు జన్మనిచ్చింది. వీరిద్దరికి మొదటి కాన్పులో ఆడ పిల్లలు జన్మించగా కొత్త సంవత్సరం మొదటి రోజు సాధారణ కాన్పులో మగ బిడ్డలు జన్మ నివ్వడం పట్ల కుటుంబ సభ్యులు ఆనందంతో పొంగిపోతున్నారు. ఇద్దరు మహిళలకు కేసీఆర్ కిట్ల ద్వారా లబ్ధి చేకూరుస్తామని హెల్త్ సూపర్‌వైజర్ అశోక్ రాజ్, స్టాఫ్ నర్స్ సురేఖ తెలిపారు.

'రైతులకు 24గంటల విద్యుత్ హర్షణీయం'

నారయణపేటరూరల్, జనవరి 1: వ్యవసాయ రంగానికి సీఎం కేసీఆర్ నేతృత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం జనవరి ఒకటో తేదీనుంచి 24 గంటల నిరంతర త్రీఫేజ్ విద్యుత్ సరఫరా అందించడంపట్ల ఆపార్టీ మండల అధ్యక్షుడు వేపూరి రాములు, మండల ప్రధాన కార్యదర్శులు బోయిన్‌పల్లిరాజు, భగవంతులు సోమవారం ఓ సంయుక్త ప్రకటనలో హర్షం వ్యక్తంచేశారు. నియోజక వర్గంలో రైతుల పట్ల ఎమ్మెల్యే రైతుల సంక్షేమానికై ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారన్నారు.

పీయూలో కొవ్వొత్తులతో ర్యాలీ

గణేష్‌నగర్, వీరన్నపేట, జనవరి 1 : పీయూలో ఈనెల 3న సావిత్రిబాయి పూలే 187వ జయంతి నిర్వహించనున్న సందర్భంగా సోమవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు బి. రాము, పృధ్విరాజ్, అంజనేయులు తదితరులున్నారు.



సంక్షిప్త వార్తలు



సాయిబాబా పూజల్లో పాల్గొన్న మహిళలు

సాయిబాబాకు ప్రత్యేక పూజలు

గణేష్‌నగర్, వీరన్నపేట, జనవరి 1 : షిరిడి సాయిబాబా మహా సమాధి అయ్యి వంద సంవత్సరాలు పూర్తైన సందర్భంగా బాబా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని గణేష్‌నగర్‌లో గల కౌన్సిలర్ పద్మజా గోపాల్‌యాదవ్ ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా సాయిబాబా విగ్రహానికి పూజలు, అభిషేకాలు, భజనలు చేశారు.

4న బ్రెయిలీ జయంతి వేడుకలు

రాజేంద్రనగర్, జనవరి 1 : అంధుల లిపి సృష్టికర్త లూయిస్ బ్రెయిలీ 209వ జయంతి వేడుకలను స్థానిక అంబేద్కర్ కళా భవX లో ఈనెల 4న ఉదయం 11 గంటలకు నిర్వహించన్నట్లు జిల్లా సంక్షేమ అధికారి జి.శంకరాచారి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. వేడుకలకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న అంధుల అందరు హాజరు కావాలని ఆయన కోరారు.

అయ్యప్ప స్వాములకు సన్మానం



అయ్యప్ప స్వాములను సత్కరిస్తున్న కౌన్సిలర్ కృష్ణమోహాX

రాజేంద్రనగర్, జనవరి 1 : అయ్యప్ప స్వాములను సోమవారం కౌన్సిలర్ కృష్ణమోహాX పట్టణంలోని తన నివాసంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన స్వాముల చేత ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు మల్లు నర్సింహారెడ్డి, అచ్చుగట్ల అంజయ్య, పుట్టి సురేష్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'సనాతన హిందూ ధర్మాన్ని పరిరక్షించాలి'

నారాయణపేట, జనవరి 1: సనాతన హిందూ ధర్మాన్ని పరిరక్షించాలని నారాయణపేట శక్తిపీఠం వ్యవస్థాపకుడు స్వామి శాంతానంద్ పురోహిX ఉద్భోధించారు. ఆదివారం రాత్రి స్థానిక పరమారెడ్డి కాలనీలో ఆయన ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. దేశమంతా కొత్త సంవత్సరం వేడుకల్లో మునిగిపోతే పరమారెడ్డి కాలనీ వాసులు మాత్రం న్యూ ఇయర్ సంబురాలను బహిష్కరించి అధ్యాత్మిక ప్రవచనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సమాజంలో ఆదర్శంగా నిలిచారని స్వామిజీ కాలనీ వాసులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఆ కాలనీవాసులు కృపాకర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, బుస్సయ్య, బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ ఆస్పత్రిలో అత్యాధునిక వైద్యం

- రూ.2 కోట్లతో సిటీ స్కాX ఏర్పాటు
- రూ.28 లక్షలతో లేబర్ రూం ఆధునికీకరణ
- నిరుపేదలకు మెరుగైన సేవలకు అవకాశం



జనరల్ ఆస్పత్రిలో కొత్తగా ఏర్పాటు చేసిన కారిడార్



కొత్తగా మంజూరైన సిటీ స్కాX యంత్రం

మహబూబ్‌నగర్ (వైద్యవిభాగం), జనవరి 1 : ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేసే దిశగా రాష్ట్ర సర్కారు అడుగులు వేస్తోంది. అందులో భాగంగానే జిల్లాకు మెడికల్ కళాశాల గతంలో మంజూరు చేయగా, ప్రొఫెసర్లు, హెచ్X వోడీలు రావడంతో జనరల్ ఆస్పత్రి ప్రస్తుతం కళకళలాడుతోంది. ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలందించాలనే ఉద్దేశంతో రూ.2 కోట్లతో కొత్తగా సిటీ స్కాX యంత్రాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. అంతేకాకుండా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తన నిధుల నుంచి రూ.28లక్షలు మంజూరు చేయించి లేబర్ రూంను ఆధునికీకరణ చేయించారు. ఈ రెండు సెంటర్లు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకొని ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. ఇవి అమల్లోకి వస్తే నిరుపేదల రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేందుకు అవకాశం ఉంటుంది.

అత్యాధునిక హంగులతో లేబర్ రూం..

జనరల్ ఆస్పత్రికి రోగుల సంఖ్య విపరీతంగా పెరిగింది. ప్రత్యేకంగా అమ్మఒడి, కేసీఆర్ కిట్ పథకాలతో గర్భిణుల సంఖ్య ఎక్కువైంది. దీంతో ప్రసవాలపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. గర్భిణులు, బాలింతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలనే ఉద్దేశంతో లేబర్ రూం ఆధునికీకరించాలని నిర్ణయించారు. ఈమేరకు ఆయన తన నిధుల నుంచి రూ. 28 లక్షలు మంజూరు చేయించడంతో పనులు ప్రారంభించారు. పనుల నిర్వహణ బాధ్యతలను టీఎస్ఎంఎస్ఐడీసీ విభాగానికి అప్పగించారు. నాలుగు నెలల్లో లేబర్ రూంను ఆధునికీకరించారు. ఇదివరకు లేబర్ రూంలో నాలుగు టేబుళ్లు మాత్రమే ఉండేవి. ప్రస్తుతం మరో 4 టేబుళ్లు ఏర్పాటు చేశారు. ఒకేసారి 8 మంది పురిటి నొప్పులతో వచ్చినా అక్కడే డెలివరీ చేయడానికి అవకాశం ఏర్పడింది. ఇదివరకు లేబర్ రూంలో 6 పడకలతో వార్డు ఉండేది. నొప్పులతో వచ్చే గర్భిణులను ఆ వార్డులో అడ్మిట్ చేసి డాక్టర్ల పర్యవేక్షణలో ఉంచేవారు. ప్రస్తుతం దాన్ని కూడా మరో 10 పడకలతో ప్రత్యేక వార్డును ఏర్పాటు చేశారు. అంతేకాకుండా అత్యవసర ప్రసూతీ కేంద్రాన్నీ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఫార్మసీ డిస్పెన్సరీ పక్కనే ఉన్న టీకాల గదిని పూర్తిగా ఈ కేంద్రం కోసం వినియోగించనున్నారు. దీన్ని పాటేషన్లు చేసి అత్యవసర ప్రసూతీ కేంద్రంగా ఏర్పాటు చేశారు. ముందుగా అత్యవసరంగా గర్భిణులు కాన్పు కోసం వచ్చిన వెంటనే ఆ విభాగంలో ప్రత్యేక పరీక్షలు చేస్తారు. అక్కడే చికిత్స చేసి వార్డులో ఉంచుతారు. అక్కడి నుంచి లేబర్ రూంకు వెళ్లేందుకు ప్రత్యేకమైన కారిడార్‌ను కూడా ఏర్పాటు చేశారు. ఆ మార్గం ద్వారా లేబర్ రూంలోకి తీసుకెళ్లి అక్కడ డెలివరీ చేస్తారు. అక్కడి నుంచి ప్రసూతీ వార్డుకు పంపిస్తారు.



అత్యవసర ప్రసూతి కేంద్రం ముఖ ద్వారం

అందుబాటులోకి సిటీ స్కాX సేవలు

జనరల్ ఆస్పత్రిలో అత్యాధునిక సిటీస్కాX సేవలు అందుబాటులోకి రానున్నాయి. సర్కారు రూ.2 కోట్లతో సిటీస్కాX యంత్రాన్ని మంజూరు చేసింది. దీని కోసం ఓ విభాగాన్ని ప్రత్యేక హంగులతో తీర్చిదిద్దారు. ఇదివరకు 2006 జూX 1న సిటీ స్కాX సేవలను అందుబాటులోకి తెచ్చారు. ఇందులో కేవలం తల, ముక్కుకు సంబంధించిన స్కానింగ్ మాత్రమే తీసేవారు. స్కానింగ్ చేసిన తర్వాత రిపోర్ట్ కోసం కేర్ ఆస్పత్రి రేడియోలజిస్టుల సేవలను వినియోగించుకునేవారు. ఇందుకుగానూ ఒక్కో పేషెంట్ నుంచి రూ. 500 వరకు వసూలు చేసేవారు. అయితే ఈ యంత్రం పాతబడడంతో పాటు స్పీడ్ కూడా తగ్గిపోయింది. ఇందులో ఒకే స్లైడ్స్‌లో స్కానింగ్ తీసేందుకు అవకాశం ఉండేది. కానీ ప్రస్తుతం ఏర్పాటు చేసిన సిటీ స్కాX విభాగం ద్వారా దాదాపు 6 నుంచి 8 రకాల స్కానింగ్‌లు తీసేందుకు అవకాశం ఉంటుంది. అంతేకాకుండా అత్యాధునిక పరిజ్ఞానంతో కూడిన ఈ యంత్రం 16 స్లైడ్స్‌లో స్కానింగ్ తీయొచ్చు. ప్రస్తుతం ఉన్న రేడియోలజిస్టులతో పాటు అదనంగా కొంత మంది రేడియోలజిస్టులను తీసుకొని రిపోర్టు కూడా ఇక్కడి నుంచే ఇచ్చేందుకు కృషి చేస్తున్నారు.

● లేబర్ రూం ఆధునికీకరణ, సిటీ స్కాX సేవలు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. 4 నెలల క్రితం ప్రారంభించిన లేబర్ రూం ఆధునికీకరణ పనులు పూర్తయ్యాయి. అంతేకాకుండా సిటీ స్కాX విభాగానికి సంబంధించిన అన్ని పనులు కూడా పూర్తయ్యాయి. అయితే డెమో నిర్వహించాల్సి ఉంది. ఈ రెండు, మూడు రోజుల్లో అది కూడా పూర్తవుతుంది. కలెక్టర్, ప్రజాప్రతినిధులతో ఈ రెండు విభాగాలను ప్రారంభించేందుకు ఆస్పత్రి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సేవలు అందుబాటులోకి వస్తే ఎంతో మంది నిరుపేదలకు మెరుగైన వైద్యసేవలు అందేఅవకాశం ఉంది.

జాతీయ స్థాయి ఖో-ఖోలో..

రాణిస్తున్న క్రీడాకారిణులు

- రాష్ట్ర సీనియర్ జట్టుకు ఎంపికవడమే లక్ష్యమంటున్న విద్యార్థులు
- పాఠశాల స్థాయిలో బంగారు పతకం సాధించిన పద్మ
- బాలికల విభాగంలో 15 సార్లు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న కృష్ణమ్మ

లోకల్ టాలెంట్



పద్మ



కృష్ణమ్మ

మహబూబ్‌నగర్ క్రీడలు, జనవరి 1 : ఖో-ఖో క్రీడా పోటీల్లో కోయిలకొండ మండలంలోని సూరారం గ్రామానికి చెందిన కృష్ణమ్మ, పద్మ రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎన్నో విజయాలు నమోదు చేస్తూ ఔరా అనిపిస్తున్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న పద్మ జాతీయ స్థాయి పోటీలలో బంగారు పతకం సాధించింది. కృష్ణమ్మ ఏకంగా రాష్ట్ర జట్టు తరపున 15 సార్లు జాతీయ పోటీలలో పాల్గొని జట్టు విజయానికి తోడ్పడింది. వీరిద్దరిది వ్యవసాయ కుటుంబం అయినా పాఠశాల స్థాయి నుంచే క్రీడల్లో రాణించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. దీనికి తోడు బాల్యం నుంచే సూరారం జిల్లా పరిషX ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న పీఈటీ మొగులయ్య ఎప్పటికప్పుడు ఖో-ఖో పోటీలకు ఎలా రాణించాలో మెలుకువలు నేర్పించారు. పీఈటీ మొగులయ్య సహకారం ఎంతో ఉందని ఆ విద్యార్థులు చెబుతున్నారు. ఆయన సలహాలతో ఖో-ఖో క్రీడల్లో రాణిస్తున్నామన్నారు. జాతీయ స్థాయి సీనియర్ పోటీలకు ఎంపిక కావడమే లక్ష్యమని విద్యార్థులు చెబుతున్నారు.

● సూరారం ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సమయంలో 2014లో జాతీయ స్థాయి ఖో-ఖో పోటీలలో పద్మ పాల్గొని బంగారు పతకం సాధించింది.

● జూనియర్ విభాగంలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీలలో పద్మ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జట్టు విజయానికి కృషి చేసింది.

● 2012లో నిర్వహించిన ఆల్ ఇండియా ఇన్విటేషX టోర్నమెంట్‌లో గుజరాతX తో పోటీలో ప్రతిభ కనబరిచి జట్టు విజయానికి కృషి చేసింది.

● ఎస్‌జీఎఫ్ అండర్-14 విభాగంలో కరీంనగర్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో జి.కృష్ణమ్మ బంగారు పతకం సాధించింది.

● జాతీయ స్థాయి పోటీల్లో 15 సార్లు ఎంపికై తమ జట్టు విజయానికి కృషి చేసింది.

● 2013లో స్కూల్ గేమ్స్ ఫేడరేషX ఆధ్వర్యంలో అండర్-14 విభాగంలో కర్ణాటకలోని టుంకరులో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ కనబర్చింది. ఆర్‌జీకెఏ ఆధ్వర్యంలో మహారాష్ట్రలోని పూనేలో 2014లో నిర్వహించిన పోటీల్లో కృష్ణమ్మ పాల్గొంది. అదే సంవత్సరం ఒరిస్సాలో నిర్వహించిన పోటీల్లో, 2015లో నిర్వహించిన సౌతX జోనX నేషనల్ జూనియర్ పోటీలలో రజత పతకం సాధించింది.

జనాభా సిద్ధాంతాలు - భారతదేశ జనాభా



సందీప్ కంభంపాటి
డైరెక్టర్,
డైమెన్షన్స్ కోచింగ్ సెంటర్, గుంటూరు.

జనాభాకు సంబంధించిన సిద్ధాంతాలపై చర్చ అతి పురాతనమైనది. ప్రాచీన తత్వవేత్తలైన కన్‌ఫ్యూషియస్, కౌటిల్యుడు, ప్లేటో, నవీన ఆర్థికవేత్తలైన ఆడమ్ స్మిత్, డేవిడ్ రికార్డో కూడా తమ రచనల్లో జనాభా గురించి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రస్తావించారు. కౌటిల్యుడు తన అర్థశాస్త్రంలో 'అధిక జనాభా రాజకీయ, ఆర్థిక, సైనిక శక్తికి నాంది' అని పేర్కొన్నారు. కన్‌ఫ్యూషియస్ మాత్రం జనాభా, పర్యావరణానికి మధ్య సమతౌల్యం ఉండాలని సూచించారు. అతడే మొట్టమొదటిసారి Optimum Population ప్రస్తావన తెచ్చారు. ప్లేటో కూడా జనాభా పెరుగుదలపై నియంత్రణ ఉండాలని తెలిపారు. జనాభా సిద్ధాంతానికి ఒక పరిపూర్ణత తెచ్చింది మాత్రం థామస్ రాబర్ట్ మాల్థస్. ఆయన 1798లో Principle of Population అనే వ్యాసంలో జనాభా ప్రతి 25 సంవత్సరాలకు ఒకసారి రెట్టింపు అవుతుందని, తద్వారా ఆహార భద్రత విషయంలో సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు. మాల్థస్ ప్రకారం జనాభా గుణశ్రేణిలో పెరుగుతుంటే, ఆహార సరఫరా మాత్రం అంకశ్రేణిలో పెరుగుతుందని తద్వారా తీవ్రమైన కరువుకాటకాలు సంభవించడం ద్వారా జనాభా తగ్గి తిరిగి జనాభాకి, పర్యావరణానికి మధ్య సమతౌల్యం ఏర్పడుతుంది. ఆయన తన వ్యాసంలో జనాభా నియంత్రణకు బ్రహ్మచర్యం, ఆలస్యంగా వివాహం చేసుకోవడం వంటి పద్ధతులను సూచించాడు. తరవాతికాలంలో ఆర్థికవేత్తలు మాల్థస్ సిద్ధాంతాలను తీవ్రంగా వ్యతిరేకించారు. వారిలో కార్ల్‌మార్క్స్ ఒకరు. మార్క్స్ ప్రకారం ఆర్థిక సమ పంపిణీ జరగకపోవడం వల్ల కరువుకాటకాలు ఉద్భవిస్తాయని, ఆధిక జనాభా వల్ల కాదని పేర్కొన్నారు. అయితే జె.ఎస్.మిల్, కీన్స్‌లు మాత్రం మాల్థస్‌ను సమర్థించారు.

Demographic Transition Theory

ఈ పదాన్ని మొదటిసారిగా వారిన్ థామ్సన్, ఫ్రాంక్ నోట్‌స్టిన్ ప్రయోగించారు. ఈ సిద్ధాంతం ప్రకారం ఒక దేశంలో జనాభా మొదటి దశలో జనన, మరణ రేటు అధికంగా ఉండి జనాభా పెరుగుదల శాతం తక్కువగా ఉంటుంది. రెండో దశలో జననరేటు పెరుగుతున్నప్పటికీ వైద్య రంగంలో వస్తున్న మార్పుల వల్ల మరణాల రేటు తగ్గుతుంది. దీంతో జనాభా విస్ఫోటనం జరుగుతుంది. మూడో దశలో అక్షరాస్యులైన జనాభా పెరుగుదల వల్ల

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఇండియన్ ఎకానమి



జనన రేటు కూడా తగ్గుతుంది. దీంతో జనాభా వృద్ధిరేటు ఒక సమతౌల్యం పొందుతుంది.

భారతదేశ జనాభా

జనాభపరంగా భారతదేశం ప్రపంచంలో రెండో స్థానంలో ఉంది 2016-17 అంచనాల ప్రకారం భారతదేశ జనాభా సుమారు 132 కోట్లు. 2016 అంచనాల ప్రకారం భారతదేశంలో జననరేటు 19.3 కాగా, మరణరేటు 7.3, 2009 అంచనాల ప్రకారం ఆయుర్దాయం 68.89 సంవత్సరాలు, ఇందులో పురుషుల ఆయుర్దాయం సగటున 67.46 సంవత్సరాలు, మహిళల్లో 72.61 సంవత్సరాలు. 2016 అంచనాల ప్రకారం శిశు మరణరేటు ప్రతి వెయ్యి జననాల్లో 41 మరణాలుగా నమోదయ్యాయి. 2009 అంచనాల ప్రకారం 63.6% జనాభా 15-64 సంవత్సరాల మధ్య వయసున్నవారు. 1998లో భారత జనాభా 100 కోట్లకు చేరుకుంది. కొన్ని అంచనాల ప్రకారం 2022 నాటికి భారత్ జనాభాలో చైనాను మించవచ్చు. 2050 నాటికి భారతదేశ జనాభా 170 కోట్లకు చేరవచ్చు. 2020 నాటికి సగటు భారతీయుడి వయసు 29 సంవత్సరాలని అంచనా. అదే చైనాలో 37, జపాన్‌లో 48 సంవత్సరాలు.

భారతదేశ జన గణన

1871 నుంచి ప్రారంభించి 2011 మధ్య 15 సార్లు భారతదేశంలో జన గణన నిర్వహించారు. దీన్ని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో Registrar General and Census Commissioner నిర్వహిస్తుంది. ఇందుకోసం Census of India చట్టం చేశారు. 1921 సంవత్సరాన్ని భారతదేశ జనాభా లెక్కల్లో 'The year of great divide' అంటారు. ఆ సంవత్సరంలోనే మొదటిగా మరణాల రేటు తగ్గి జనాభా పెరుగుదల రేటు విస్ఫోటన స్థాయికి చేరుకుంది. 1961-81 మధ్య భారతదేశ జనాభా వృద్ధి రేటు అత్యధికంగా సంవత్సరానికి 2.2%గా నమోదయింది. 2011 జన గణనలో మొదటిసారి బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ జన గణనకు సుమారుగా రూ.2200 కోట్లు ఖర్చు అయింది. 1931 తరవాత మొదటిసారి 2011 జనగణనలో కుల ప్రస్తావన చోటు చేసుకుంది. 2011 గణనలో మొదటిసారి హిజ్రాలను కూడా గణించారు. భారత్ లో 68.84% ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో, మిగిలినవారు పట్టణాల్లో నివసిస్తున్నారు. మతపరమైన గణాంకాన్ని పరిశీలిస్తే హిందువులు 79.80%, ముస్లింలు 14.23%, క్రైస్తవులు 2.30% ఉన్నారు. 2011లోనే మొదటిసారి ఏ మతం కాదు అనే ఒకకొత్త అంశాన్ని చేర్చారు.

- భారతదేశ అక్షరాస్యత - 74.04%
- పురుషుల అక్షరాస్యత శాతం - 82.14%
- మహిళల అక్షరాస్యత శాతం - 65.46%
- అక్షరాస్యతలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం - కేరళ
- అక్షరాస్యతలో చివరి స్థానంలో నిలిచిన రాష్ట్రం - బీహార్
- అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రం - ఉత్తరప్రదేశ్
- అత్యల్ప జనాభా కలిగిన రాష్ట్రం - సిక్కిం
- భారతదేశ జనసాంద్రత ప్రతి చదరపు కిలోమీటర్‌కు - 382 మంది.
- జనసాంద్రతలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం - బీహార్(చదరపు కిలోమీటర్‌కు 1102 మంది)
- జనసాంద్రతలో చివరి స్థానంలో నిలిచిన రాష్ట్రం - అరుణాచల్ ప్రదేశ్ (చదరపు కి.మీటర్‌కు 17 మంది)
- లింగ నిష్పత్తి - ప్రతి 1000 మంది పురుషులకు 943 మంది స్త్రీలు
- లింగ నిష్పత్తిలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం - కేరళ(ప్రతి 1000 మంది పురుషులకు 1084 మంది స్త్రీలు), చివరి స్థానంలో నిలిచిన రాష్ట్రం - హర్యానా(ప్రతి 1000 మంది పురుషులకు 879 మంది స్త్రీలు)

స్వాతంత్ర్యానంతరం విద్యా కమిషన్లు

ఈశ్వరీభాయి పటేల్ కమిటీ

1977లో జనతా ప్రభుత్వం గుజరాత్ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ అయిన ఈశ్వర్‌భాయ్ పటేల్ కమిటీని నియమించింది. ఈ కమిటీ అధ్యక్షతన సెకండరీ స్థాయి విద్యాకోర్సులు, సిలబస్, పాఠ్యపుస్తకాలు సమీక్షించారు.

కమిటీ ముఖ్య సిఫారసులు

- విద్యను నియత, అనియత విధానాల ద్వారా అందించాలి
- విద్యార్థుల వ్యక్తిగత అవసరాలు తీరే విధంగా పాఠ్యప్రణాళికను రూపొందించాలి.
- పాఠ్యప్రణాళిక స్థానిక పరిస్థితుల ప్రకారం తయారు చేయాలి
- మౌళిక పాఠ్యప్రణాళిక కనిష్ఠంగా ఉండాలి
- పని విద్యకు ముఖ్యస్థానం ఉండేలా కొఠారి కమిషన్ సహితం ఆమోదించిన గాంధీజీ రూపొందించిన విద్యా సూత్రాలకు విద్యా విధానంలో ముఖ్య స్థానం కల్పించాలి.
- పిల్లలకు తరగతి గది ఒక్కటే అభ్యసనాధారం కాకూడదు. విద్యా కార్యక్రమాలను పిల్లలు అనేక మార్గాల ద్వారా విషయాలను నేర్చుకునేలా రూపొందించాలి
- సమాజోపయోగ ఉత్పాదక కార్యక్రమాన్ని అమలు చేయాలి
- మాధ్యమిక దశలో SUPW కార్యక్రమాన్ని పటిష్ఠంగా అమలు చేయడానికి ఎన్‌సిఇఆర్‌టి ఫ్రేమ్ వర్క్ సిఫారసు చేసినట్లు వారానికి 3 గంటలు కాకుండా 6 గంటలు కేటాయించాలి.
- విద్యా స్వరూపం ఇలా ఉండాలి
  1) ప్రాథమిక తరగతులు 1 నుంచి 4/5 వరకు
  2) ప్రాథమికోన్నత తరగతులు 4/5 నుంచి 7/8 వరకు
  3) మాధ్యమిక తరగతులు 8/9 నుంచి 10 వరకు
- 1 నుంచి 4/5 తరగతి వరకు టైంటేబుల్ ధృడంగా ఉండనక్కరలేదు
- ఉపాధ్యాయులకు మార్గదర్శక పుస్తకాలను, బోధనోపకరణాలను ఇవ్వాలి
- 1 నుంచి 4/5 తరగతి వరకు హోం వర్క్‌ను నిషేధించాలి.
- విద్యార్థుల్లో స్వీయ అధ్యయన అలవాటును అభివృద్ధి చేయాలి
- స్థానిక అవసరాలకనుగుణంగా పాఠశాల సమయాలను నిర్ణయించాలి
- ఉపాధ్యాయుల లభ్యత, పిల్లల అవసరాలను, ప్రయోగశాల సౌకర్యాలు, ఇతర పరికరాల లభ్యతను బట్టి లెక్కలు, సైన్స్ కోర్సులను రూపొందించాలి
- అలా కానప్పుడు ఈ సబ్జెక్టులకు ప్రత్యామ్నాయ కోర్సులను రూపొందించాలి.
- అనేక సబ్జెక్టులు కలిసి ఉండటం వల్ల 'సోషల్ స్టడీస్' అధ్యయనం భారంగా తయారైంది. అందుకని దీన్ని చరిత్ర, పౌర శాస్త్రం, భౌగోళిక శాస్త్రం, సబ్జెక్టు అంశాలతోనే తయారు చేయాలి. వాణిజ్యశాస్త్రం మనోవిజ్ఞాన శాస్త్రం సబ్జెక్టు అంశాలను ఇందులో చేర్చకూడదు.
- బోధన పరికరాలను తయారు చేయడంపై ఎన్‌సిఇఆర్‌టి దృష్టి సారించాలి. రాష్ట్ర ప్రభుత్వాలకు పరీక్ష బోర్డులకు, పాఠశాలలకు, ఇతర విద్యాసంస్థలకు ఈ పరికరాలను స్వీకరించి వాటిని తమ అవసరాలకు అనుగుణంగా మార్పు చేసుకునే స్వేచ్ఛను ఇవ్వాలి.
- బడిమానివేసిన పిల్లలు మళ్లీ బడిలో చేరేందుకు ఉపయోగపడే బహుళ ప్రవేశ విధానాన్ని అమలు చేయాలి.
- ప్రాంతాల వారీ అవసరాలు గుర్తించి అదనంగా ఉపాధ్యాయులను నియమించాలి.

మాల్కం ఆదిశేషయ్య కమిటీ

ఈ కమిటీని 1977లో నియమించారు. అధ్యక్షుడిగా మాల్కం ఆదిశేషయ్య వ్యవహరించారు. 1978లో నివేదికను సమర్పించారు. దాని పేరు లెర్నింగ్-టు-డు.

కమిటీ ముఖ్య సిఫారసులు

ఉన్నత మాధ్యమిక విద్యా స్థాయి(+2స్టేజి)లో రెండు విధాల విద్యా ప్రణాళికలుండాలి. అవి..

1. సాధారణ విద్యా ప్రణాళిక(General education spetrum)
2. ఔద్యోగిక విద్యా ప్రణాళిక(Vocationalised spetrum)

సాధారణ విద్యా ప్రణాళికలో 15 శాతం సమయాన్ని ఒక భాషాధ్యయనానికి, 15 శాతం సమయాన్ని ప్రతి ఒక్కరు తప్పని సరిగా పాల్గొనే SUPW(Socially Useful Productive Work) ప్రణాళికలో కార్యక్రమానికి కేటాయించాలి.

టిఆర్‌టి - 2017
పర్‌స్పెక్టివ్స్ ఇన్ ఎడ్యుకేషన్

- 70 శాతం సమయాన్ని సాధారణ విద్యా ప్రణాళికలో ఎలక్టివ్స్‌కు కేటాయించాలి. మొత్తం 16 ఎలక్టివ్స్ ఉంటాయి.
- ఔద్యోగిక లేదా వృత్తి విద్యా ప్రణాళికలో కోర్సు నిర్వహణ ఈ కింది విధంగా ఉంటుంది.

1. ఒక భాషను/అధ్యయనం చేసేలా 15 శాతం సమయాన్ని భాషాధ్యాయనానికి కేటాయించాలి.
2. 15 శాతం సమయాన్ని ప్రతి విద్యార్థి జనరల్ ఫౌండేషన్ కోర్సుకు వెచ్చించాలి
3. 70 శాతం సమయాన్ని వొకేషనల్ ఎలక్టివ్స్‌కు కేటాయించాలి. వొకేషనల్ ఎలక్టివ్స్‌లో రెండు రకాల కోర్సులుంటాయి. అవి
   1) వ్యవసాయ సంబంధిత వొకేషనల్ ఎలక్టివ్స్
   2) వ్యవసాయేతర సంబంధిత వొకేషనల్ ఎలక్టివ్స్

- ఉన్నత మాధ్యమిక పాఠశాల అధికారులు అప్పుడప్పుడు ఈ కార్యక్రమాలను సమీక్షిస్తుండాలి.
- ఈ దశలో విద్యానిర్వహణను సాధారణ విద్యా ప్రణాళికగా, ఔద్యోగిక విద్యా ప్రణాళికగా విభజించడం అనేది ధృడంగా ఉండకూడదు.
- ఎలక్టివ్స్‌ను అందించే స్కూళ్లు మూడు రకాలు...

1. సాధారణ విద్యా ప్రణాళికను అమలు చేసే స్కూళ్లు
2. ఔద్యోగిక విద్యా ప్రణాళికను అమలు చేసే స్కూళ్లు
3. రెండు ప్రణాళికలను అమలు చేసే స్కూళ్లు

- వృత్తి విద్యా కోర్సులను నిర్ణయించి వాటిని నిర్వహించే పాఠశాలలను గుర్తించడానికి వొకేషన్ సర్వేలను చేపట్టాలి.
- మంచి సౌకర్యాలు ఉన్న ప్రస్తుత వృత్తి/సాంకేతిక పాఠశాలలో డబుల్ షిఫ్ట్‌లను నిర్వహించడం ద్వారా, డిమాండ్‌ను బట్టి ఐటిఐ, పాలిటెక్నిక్‌లలో అదనపు కోర్సులను నిర్వహించడం ద్వారా ఉన్న సౌకర్యాలనే ఉపయోగించి వృత్తి విద్యను అమలు చేయవచ్చు.
- గ్రామీణ ప్రాంతాల్లో వృత్తి విద్యావకాశాలు దాదాపు లేకపోవడం వల్ల కొత్త స్కూళ్లను నిర్మించి అవసరమైన సౌకర్యాలను కల్పించాలి.
- 3,4 స్కూళ్లకు కలిపి ఒక కౌన్సెలింగ్, ప్లేస్‌మెంట్ అధికారిని నియమించాలి
- +2 స్థాయిలో వృత్తివిద్య అమలుకు విశ్వవిద్యాలయాలు వృత్తి పూర్వక, వృత్యంతర ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాన్ని నిర్వహించాలి.
- పాఠ్య ప్రణాళికను, పాఠ్యపుస్తకాలను నిపుణులైన విద్యావంతులు రూపొందించాలి
- ఔద్యోగిక ఉన్నత మాధ్యమిక విద్యాస్థాయిని పూర్తిచేసిన వారికి అప్రెంటిస్‌షిప్ కార్యక్రమాన్ని నిర్వహించాలి. ప్రభుత్వం ఉద్యోగవకాశాల్లో వీరికి ప్రాధాన్యం ఇవ్వాలి.
- ఈ స్థాయిలో వృత్తి విద్యా కార్యక్రమాల సమన్వయానికి, సహకారానికి, మూల్యాంకనానికి జాతీయ స్థాయిలో జాతీయవృత్తి విద్యా కౌన్సెల్‌ను, రాష్ట్ర స్థాయిలో వృత్తి విద్యా కౌన్సెల్‌ను ఏర్పాటు చేయాలి.



తీగల జాన్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

Jitu Rai is associated with which sports?

General Awareness

1. The 105th Indian Science Congress (18-22 March 2018) will be held in…
1) Jammu 2) Mumbai 3) Mysore
4) Tirupati 5) Imphal

2. The 78th session of Indian History Congress (28-30 December 2017) was held in…
1) S.V.University, Tirupati
2) Osmania University, Hyderabad
3) Jadavpur University, Kolkata
4) Anna University, Chennai
5) None of the above

3. Who has won the World Rapid Chess Championship-2017 by defeating Russia's Vladimir Fedoseev in Riyadh, Saudi Arabia on December 28, 2017?
1) Magnus Carlsen
2) Vladimir Kramnik
3) Fabiano Caruana
4) Viswanathan Anand
5) None of the above

4. Who is the new President of Liberia?
1) Ellen Johnson Sirleaf
2) George Weah
3) Emmerson Mnangagwa
4) Muhammadu Buhari
5) Jacob Zuma

5. Who is the Deputy Chief Minister of Gujarat?
1) Manish Sisodia
2) Nirmal Kumar Singh
3) Sushil Kumar Modi
4) Keshav Prasad Maurya
5) Nitinbhai Patel

6. Name the founder and executive chairman of the world Economic Forum (WEF)?
1) Antonio Guterres
2) Jim Yong Kim
3) Christine Lagarde
4) Roberto Azevedo
5) Klaus Schwab

7. Which of the following state got the maximum compensation to make up for revenue loss on account of Goods and Service Tax (GST) implementation?
1) Andhra Pradesh 2) Telangana
3) Karnataka 4) Tamil Nadu 5) Kerala

8. Real Madrid player Cristiano Ronaldo has bagged the Globe Soccer's Best Player for the second year in a row. He hails from which country?
1) Switzerland 2) Argentina 3) Brazil
4) Portugal 5) Germany

9. Who has been named PETA's Person of the Year by animal rights organization People for Ethical Treatment of Animals?
1) Priyanka Chopra
2) Deepika Padukone
3) Anushka Sharma
4) Parineeti Chopra
5) None of the above

10. 25th National Children's Science Congress (27-31 December 2017) was held in…
1) Ahmedabad, Gujarat
2) Mumbai, Maharashtra
3) Jaipur, Rajasthan
4) Bhopal, Madhya Pradesh
5) None of the above

11. Who is the next Secretary General of Amnesty International and will succeed Salil Shetty, who currently serves as Secretary General since 2010?
1) Kumi Naidoo (South Africa)
2) Takehiko Nakao (Japan)
3) Jin Liqun (china)
4) K.V.Kamath (India)
5) None of the above

12. Who is the new President of the Indian Council of Cultural Relations (ICCR)?
1) Vinay Sahasrabuddhe
2) Banwarilal Purohit 3) Vajubhai Vala
4) P. Sathasivam 5) C.Vidyasagar Rao

13. Jitu Rai is associated with which sports?
1) Badminton 2) Hockey 3) Cricket
4) Tennis 5) None of the above

14. Which of the following countries is NOT a member countries of BIMSTEC?
1) India 2) Nepal 3) China
4) Myanmar 5) Bhutan

15. Who was appointed as Joint Secretary in Prime Minister's Economic Advisory Council (PMEAC)?
1) Bibek Debroy 2) Rajiv Kumar
3) N.K.Singh 4) Sumita Misra
5) None of these

FOR ALL COMPETITIVE EXAMS



16. Which of the following country is the biggest producer, as well as the largest consumer and importer of pulses?
1) China 2) India 3) Brazil
4) Russia 5) None of the above

17. Who is Jai Ram Thakur?
1) The Chief Minister of Gujarat
2) The Chief Minister of Jharkhand
3) The Chief Minister of Haryana
4) The Chief Minister of Assam
5) The Chief Minister of Himachal Pradesh

18. Who is the author book "Age of Anger: A History of the Present"?
1) Salman Rushdie 2) Arundhati Roy
3) Vikram Seth 4) Pankaj Mishra
5) None of the above

19. Which of the following is NOT one of the official languages of United Nations?
1) English 2) Chinese 3) Hindi
4) French 5) Russian

20. In OPEC, E stands for…
1) Economic 2) Energy 3) Exporting
4) Essential 5) None of the above

21. Which country uses "Baht" as its currency?
1) Japan 2) Thailand 3) South Korea
4) Malaysia 5) None of the above

22. Which of the following is related to Chess?
1) ATP Rankings 2) FIFA Rankings
3) ICC Rankings 4) FIDE Rankings
5) None of the above

23. Who is Thomas Bach?
1) The President of ICC
2) The President of FIFA
3) The President of IOC
4) The President of FIH
5) The President of FIDE

24. Find the incorrect pair?
(International Organization and Head Quarters)
1) UNICEF : New York
2) UNESCO : Paris
3) UNCTAD : Geneva
4) UNEP : Nairobi
5) UNIDO : Brussels

25. The World Inequality Report 2018 published by
1) World Economic Forum
2) International Monetary Fund
3) World Bank Group
4) World Inequality Lab
5) None of the above

26. Who is the new Director General of Police of Andhra Pradesh?
1) J.V.Ramudu
2) N.Sambasiva Rao
3) Dr M.Malakondaiah
4) R.P.Thakur 5) None of the above

27. Keoladeo National Park is located in which state?
1) Gujarat 2) Rajasthan
3) Madhya Pradesh 4) Karnataka
5) None of these

28. Find the incorrect one?
1) National Doctors Day : July 1
2) National Teachers Day : September 5
3) National Engineers Day : September 15
4) National Farmers Day : December 23
5) National Voters Day : January 26

29. National Democratic Alliance (NDA) was founded in
1) 1998 2) 1999 3) 2000
4) 2001 5) None of these

30. Audrey Azoulay (France) is the Director General of …
1) United Nations Development Programme (UNDP)
2) United Nations Environment Programme (UNEP)
3) United Nations Childrens' Fund (UNICEF)
4) United Nations Industrial Development Organization (UNIDO)
5) United Nations Educational, Scientific and Cultural Organization (UNESCO)

31. National Dairy Research Institute (NDRI) is located in which state?
1) Uttar Pradesh 2) Gujarat
3) Haryana 4) Madhya Pradesh
5) None of these

32. Which of the following is not a capital city of a country?
1) Buenos Aires 2) Rio de Janeiro
3) Santiago 4) Caracas 5) Havana

33. The world's tallest and longest glass bridge has opened in which country?
1) Russia 2) China 3) Japan
4) Brazil 5) None of the above

34. The National Association of Software and Services Companies (NASSCOM) is a trade association of Indian Information Technology(IT) and Business Process Outsourcing (BPO) industry. The Headquarters of NASSCOM is in…
1) New Delhi 2) Mumbai 3) Kolkata
4) Chennai 5) Bengaluru

35. Which of the following is NOT an Indian Private Sector Bank?
1) Yes Bank 2) Bandhan Bank
3) IDFC Bank
4) DBS Bank
5) DCB Bank



A.Ravi Prakash Reddy
Senior Faculty

36. Which state became the first state in the country to offer free power to farmers 24 hours a day?
1) Andhra Pradesh
2) Tamil Nadu
3) Kerala
4) Karnataka 5) Telangana

37. Which of the following organization published the 'Crime in India 2016' report?
1) Central Bureau of Investigation (CBI)
2) Central Industrial Security Force (CISF)
3) National Crime Records Bureau (NCRB)
4) National Investigation Agency (NIA)
5) None of the above

38. Jayant Rikhye is the CEO of…
1) HSBC India
2) Citigroup India
3) Standard Chartered India
4) BNP Paribas India
5) None of the above

39. The current member countries of World Trade Organization (WTO)?
1) 193 2) 189 3) 168 4) 164
5) None of these

40. Winter Olympic Games 2018 will be held in
1) Vancouver, Canada
2) Sochi, Russia
3) Pyeongchang, South Koprea
4) Tokyo, Japan
5) None of the above

Answers

1) 5	9) 3	17) 5	25) 4	33) 2
2) 3	10) 1	18) 4	26) 3	34) 1
3) 4	11) 1	19) 3	27) 2	35) 4
4) 2	12) 1	20) 3	28) 5	36) 5
5) 5	13) 5	21) 2	29) 1	37) 3
6) 5	14) 3	22) 4	30) 5	38) 1
7) 3	15) 4	23) 3	31) 3	39) 4
8) 4	16) 2	24) 5	32) 2	40) 3

స్కాలర్‌షిప్స్

న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్సెస్ & ట్రైనింగ్ స్కాలర్‌షిప్స్ కోసం దరఖాస్తులు కోరుతోంది.

కల్చరల్ టాలెంట్ సెర్చ్ స్కాలర్‌షిప్ స్కీమ్-2018

స్కాలర్‌షిప్స్ సంఖ్య: 650

జనరల్ స్కాలర్‌షిప్స్: 375, ట్రెడిషనల్ ఆర్టిస్ట్ ఫ్యామిలీస్: 125, ట్రైబల్ కల్చర్/ ఎస్టీ స్టూడెంట్స్: 100, డిఫరెంట్లీ ఏబుల్డ్: 20, క్రియేటివ్ రైటింగ్/లిటరసీ ఆర్ట్స్: 30

స్కాలర్‌షిప్: సంవత్సరానికి రూ.3,600. ప్రత్యేక శిక్షణ ట్యూషన్ ఫీజుల కింద సంవత్సరానికి రూ.9,000 రీయింబర్స్ చేసుకోవచ్చు.

విభాగాలు: మ్యూజిక్, డాన్స్, డ్రామా, పెయింటింగ్, స్కల్ప్చర్, క్రాఫ్ట్స్, లిటరరీ ఆర్ట్స్ ....

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్

చివరి తేదీ: 2018 జనవరి 31

ఉచిత దరఖాస్తు ఫారం, ఇతర వివరాలకు: CCRT Regional Centre, Opp CII, New Google Office, Madhapur to Kondapur Main Road, Madhapur, Hyderabad - 500084

చిరునామా: Centre For Cultural Resources And Training, Plot No. 15 A, Sector - 7, Dwarka, New Delhi - 110075

వెబ్‌సైట్: www.ccrtindia.gov.in

క్రైమ్ వార్తలు

డ్రంకెన్ డ్రైవ్‌లో ఆరుగురి అరెస్ట్

మక్తల్‌రూరల్, జనవరి 1: కొత్త సంవత్సరవ వేడుకల సందర్భంగా ఆదివారం రాత్రి మక్తల్ పట్టణంలో నిర్వహించిన డ్రంక్‌అండ్ డ్రైవ్ పరీక్షల్లో భాగంగా ఆరుగురు మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం సెలవుదినం కావడంతో మంగళవారం వారిని కోర్టులో హాజరుపర్చుతామన్నారు. డ్రంక్‌అండ్ డ్రైవ్‌లో దొరికిన వారికి జరిమానాతోపాటు జైలుశిక్ష కూడా పడే అవకాశం ఉందని తెలిపారు.

యువకుని మృతిపై ఎస్ఐ విచారణ

పెబ్బేరురూరల్, జనవరి 1: వనపర్తి జిల్లా పెబ్బేరు మండల పరిధిలోని సూగూరులో ఆదివారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన వరణం కిరణ్‌కుమార్(30) సంఘటనపై పెబ్బేరు ఎస్సై ఓడి రమేష్ సోమవారం విచారణ చేపట్టారు. కుటుంబ సభ్యులతో అన్ని వివరాలు సేకరించారు. తమ కుమారుడిని వారం రోజుల నుంచి కొంతమంది వ్యక్తులు భూ వివాదంలో భయభ్రాంతులకు గురి చేస్తూ బెదిరిస్తున్నారని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ కుమారుడి చావుకు భూ వివాదమే కారణమని వారు ఆరోపించారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి జిల్లా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బెటాలియన్ కానిస్టేబుల్‌కు గాయాలు

ఇటిక్యాల, జనవరి 1: జోగుళాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం ఎర్రవల్లి చౌరస్తా సమీపంలో సోమవారం బెటాలియన్ కానిస్టేబుల్ మాసయ్య రోడ్డుప్రమాదానికి గురైనట్లు గ్రామస్థులు తెలిపారు. ఎర్రవల్లిచౌరస్తా నుంచి ఎర్రవల్లి గ్రామసమీపంలో ఉన్న పెట్రోల్ బంకు దగ్గర జాతీయ రహదారిపై వెళుతూ రోడ్డు దాటుతుండగా హైదరాబాదు నుంచి కర్నూలు వెళ్తున్న కారు ఢీ కొట్టినట్లు తెలిపారు. గాయపడిన కానిస్టేబుల్‌ను చికిత్స నిమిత్తం కర్నూలు ఆస్పత్రికి అంబులెన్స్ వాహనంలో తరలించినట్లు వారు తెలిపారు.

ఆటో బోల్తా ఇద్దరికి గాయాలు

ఉండవల్లి, జనవరి 1: జోగుళాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండల పరిధిలోని బైరాపురం గ్రామశివారులో సోమవారం ఆటోబోల్తాపడి ఇద్దరికి గాయాలయ్యాయి. ఏఎస్ఐ రామచంద్రజీ కథనం మేరకు... బొంకూరు గ్రామానికి చెందిన న్యాయవాది మధు తన కుటుంబంతో కలిసి అలంపూర్ ఆలయాలను దర్శించుకునేందుకు ఆటోలో వెళ్తుండగా గ్రామశివారులో ఏపి21టివి-0435నంబరు గల ఆటో డ్రైవరు అజాగ్రత్తగా నడపడంతో బోల్తాపడింది. మధు తల్లి దేవమ్మ, భార్య మానసకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం కర్నూలు ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆటోడ్రైవరుపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.

బాలికపై లైంగిక వేధింపులు

▸▸ నిందితుడి కొట్టాన్ని దగ్ధం చేసిన కుటుంబ సభ్యులు

పాన్‌గల్, జనవరి 1: వనపర్తి జిల్లా పాన్‌గల్ మండలం దవాజీపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి అభంశుభం తెలియని 11సంవత్సరాల బాలికపై 55 సంవత్సరాల వ్యక్తి లైంగిక వేధింపులకు పాల్పడిన సంఘటన పాన్‌గల్ మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు... జోగుళాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలం బోరెల్లి గ్రామానికి చెందిన ఎండీ. మౌలాలి బతుకు దెరువు నిమిత్తం 8 సంవత్సరాల క్రితం దవాజీపల్లి గ్రామానికి వచ్చి స్థిరపడ్డాడు. గ్రామంలో చికెన్ సెంటర్, కిరాణ షాపు నిర్వహిస్తూ ఒంటరిగా జీవిస్తున్నాడు. కాగా ఆదివారం రాత్రి బాలిక కిరాణ షాపులో స్వీట్లుకొనుగోలు చేసేందుకు వెళ్లగా లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. దీంతో బాలిక కేకలు వేయడంతో సమీపంలోనే ఉన్న తల్లి అక్కడకు చేరుకొని నిందితుడ్ని నిలదీయగా తనకేమి తెలియదని బుకాయించాడు. దీంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు సోమవారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా నిందుతుడిని అదుపులోకి తీసుకున్నారు. కాగా ఆగ్రహానికి గురైన కుటుంబ సభ్యులు నిందితుడి ఇంటి ముందు ఉన్న తడకలకొట్టాన్ని దగ్ధం చేశారు. సమాచారాన్ని తెలుసుకున్న వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ సురేందర్‌రెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు సంఘటన స్థలాన్ని సందర్శించి సమాచారాన్ని తెలుసుకున్నారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పాన్‌గల్, వీపనగండ్ల ఎస్సైలు సునీల్‌కుమార్, సాయిచంద్రప్రసాద్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.


నిందితుడు మౌలాలి


నిందితుడి ఇంటి ముందు ఉన్న కొట్టాన్ని దహనం చేసిన దృశ్యం

పెబ్బేరులో ఎంపీటీసీపై దాడి

● తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చేరిక

పెబ్బేరు, జనవరి 1: వనపర్తి జిల్లా పెబ్బేరు మండల కేంద్రంలో డిసెంబర్ 31 రోజు రాత్రి పెబ్బేరు ఎంపీటీసీ శివశంకర్‌గౌడ్‌పై దాడి జరిగింది. మద్యం దుకాణం వద్ద ఇద్దరు వ్యక్తులు గొడవ పడుతుండగా వారిని విడిపించడానికి మధ్యవర్తిగా వెళ్తే పాత కక్షతో ఎంపీటీసీపై దాడి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండల కేంద్రంలో ఆదివారం రాత్రి ఓ మద్యం దుకాణం వద్ద రామకృష్ణ, మహేష్ అనే ఇద్దరు వ్యక్తులు గొడవపడి కొట్టుకుంటుండగా అటుగా వెళ్లిన టీఆర్ఎస్ ఎంపీటీసీ శివశంకర్‌గౌడ్ వారిని వారించే ప్రయత్నం చేశాడు. విడిపించడానికి ప్రయత్నించగా మహేష్ అనే వ్యక్తి పాత కక్షతో శివశంకర్‌గౌడ్‌పై ఇనుప కడ్డీతో దాడి చేయగా చెవికి, చేయిలో కడ్డీ దిగడంతో తీవ్ర రక్త గాయాలయ్యాయి. దీంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించినట్లు తెలిపారు. మహేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఓడి రమేష్ తెలిపారు.

న్యూ ఇయర్ వేడుకల్లో నెత్తుటి మరకలు

▸▸ తిమ్మసానిపల్లిలో ఇరువర్గాల మధ్య ఘర్షణ ▸▸ కత్తులతో దాడి... ఇద్దరి పరిస్థితి విషమం.. మరికొందరికి గాయాలు

మహబూబ్‌నగర్ క్రైం: న్యూఇయర్ వేడుకల్లో ఒకపక్క జిల్లా ప్రజానీకమంతా సంబురాల్లో మునిగితేలుతుండగా మరోవైపు అపశృతులు చోటుచేసుకున్నాయి.. అర్ధరాత్రి తరువాత జిల్లాకేంద్రం సమీపంలో ఇరువర్గాల మధ్య జరిగిన గొడవ కత్తులు దూసుకునే దాకా వెళ్లింది.. కత్తులతో విచక్షణారహితంగా చేసిన దాడిలో ముగ్గురికి తీవ్రగాయాలు కాగా ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది..

ఆదివారం న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా తిమ్మసానిపల్లి, దొడ్డలోనిపల్లి గ్రామాలకు చెందిన ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. వరద రవి, అతని సోదరుడు వెంకన్న దొడ్డలోనిపల్లికి చెందిన కేశవ ప్రసాద్, పవన్ కుమార్, యాదగిరిపై దాడి చేశాడు. వరద రవి కత్తితో కేశవప్రసాద్, పవన్ కుమార్‌లపై మెడలపై దాడిచేశాడు. వెంకన్న యాదగిరి అనే వ్యక్తిపై కర్రలతో దాడి చేశాడు. అంతకుముందు వరద రవి అల్లుడు గణేష్ తన స్నేహితులతో గ్రామంలోని మెయిన్ రోడ్డుపై ఉండగా దొడ్డలోనిపల్లికి చెందిన యాదగిరి తమ్ముడు, అతని స్నేహితులు గొడవ పడ్డారు. ఆ తరువాత తిమ్మసానిపల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద గణేష్, అతని స్నేహితులపై పాటలు పెట్టుకుని డ్యాన్స్ చేస్తుండగా కేశవప్రసాద్, పవన్ కుమార్, యాదగిరి మరికొంతమంది గొడవ పడ్డారు. వరద రవి సోదరుడు వెంకన్నపై చేయిచేసుకోవడంతో వరద రవి ఇంట్లోకెళ్లి కత్తి తీసుకొచ్చి కేశవప్రసాద్, పవన్ కుమార్‌పై దాడి చేశాడు. మెడలపై బలంగా నరకడంతో తీవ్రగాయాలై రక్తస్రావం జరిగింది. రక్తపుమడుగులో కొట్టుమిట్టాడుతున్న బాధితులను చికిత్స నిమిత్తం గ్రామస్థులు జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఇందులో కేశవప్రసాద్, పవన్ కుమార్‌ల పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్సకోసం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. యాదగిరి జిల్లా ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నాడు. యాదగిరి భార్య రూరల్ పోలీస్‌స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదుమేరకు వరదరవి, వెంకన్నలపై హత్యాయత్నం కింద కేసు నమోదుచేశారు. అయితే తమపైనా దాడిచేశారని, కత్తితో వెంకన్న తలపై దాడి చేశారని, రవి వేళ్లకు కూడా గాయాలయ్యాయని వెంకన్న భార్య మరో ఫిర్యాదు చేసింది. నిందితులిద్దరూ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు ఈ గొడవలో ఎవరెవరి ప్రమేయమున్నదో దర్యాప్తు చేస్తున్నారు.


చికిత్స పొందుతున్న పవన్ కుమార్


చికిత్సపొందుతున్న కేశవప్రసాద్

కారు బోల్తా.. వైద్యుడి దుర్మరణం

▸▸ మరో ఇద్దరికి గాయాలు

భూత్పూర్, జనవరి 1: అతివేగంతో కారు నడిపి అదుపుతప్పి రోడ్డు పక్కన బోర్డును ఢీకొన్న ప్రమాదంలో ఓ యువ వైద్యుడు దుర్మరణం పాలైన సంఘటన సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన కొత్తకాపు మహేష్‌రెడ్డి, అతని స్నేహితులైన గుడ్ల విష్ణు, మామిడి ప్రేమ్‌కుమార్, మర్రి రాకేష్ అనే వీరు మారుతి ఆల్టో కారులో జడ్చర్ల వైపు నుంచి భూత్పూర్ మీదుగా మునిరంగ స్వామి దేవాలయం వద్ద ఉన్న యూ టర్న్ వద్ద మహబూబ్‌నగర్ వెళ్ళేందుకు వస్తుండగా మునిరంగ స్వామి దేవాలయం వద్ద వీరు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి పక్కనే ఉన్న బోర్డుకు వేగంగా ఢీకొట్టింది. మహేష్‌రెడ్డి (29) అనే యువ వైద్యుడు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. అయితే ఈ ప్రమాదంలో మామిడి ప్రేమ్‌కుమార్, మర్రి రాకేష్‌కు తీవ్రగాయాలయ్యాయి. గుడ్ల విష్ణు స్వల్పగాయాలతో బయటపడ్డాడు. మృతుడు మహేష్‌రెడ్డి వనపర్తి జిల్లాలోని ఖిలాఘనపూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాంట్రాక్ట్ వైద్యుడిగా పనిచేస్తున్నట్లు తెలిసింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించి క్షతగాత్రులను జిల్లాలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న భూత్పూర్ పోలీసులు ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. మృతుని తండ్రి కొత్తకాపు రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.


మృతి చెందిన డాక్టర్ మహేష్‌రెడ్డి

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



రోడ్డు పక్కన బోల్తాపడ్డ బొలేరో గూడ్స్ వాహనం, మృతి చెందిన విజయలక్ష్మి

భూత్పూర్, జనవరి 1: బొలేరో గూడ్స్ వాహనం బోల్తాపడి ఓ మహిళ మృతి చెందిన సంఘటన సోమవారం 44వ జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సిద్ధిపేటకు చెందిన రాజమణి, విజయలక్ష్మి వీరితో పాటు శ్రీధర్, శివకుమార్, కవిత, సాయికుమార్ మొత్తం వీరితో పాటు నలుగురు పిల్లలు కలిసి తమ స్వంత వాహనమైన బొలేరో గూడ్స్ వాహనంలో నూతన సంవత్సరం వేడుకల కోసం దైవదర్శనానికై మంత్రాలయం వెళ్లేందుకు ఆదివారం అర్ధరాత్రి 11.30 ప్రాంతంలో బయలుదేరి వెళ్ళారు. అయితే వీరు ప్రయాణిస్తున్న బొలేరో గూడ్స్ వాహనం భూత్పూర్ సమీపంలోని షేర్‌పల్లి- బి గ్రామం వద్ద సోమవారం తెల్లవారుజామున డ్రైవర్ రాజు నిద్రమత్తులోకి జారుకోవడంతో అదుపు తప్పి బొలేరో గూడ్స్ వాహనం రోడ్డు పక్కకు దూసుకెళ్లి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో విజయలక్ష్మి (29) అక్కడికక్కడే మృతి చెందింది. ఈమెకు భర్త, కుమారుడు, కూతురు ఉన్నారు. సంఘటన స్థలానికి భూత్పూర్ పోలీసులతో పాటు హైవే పెట్రోలింగ్ పోలీసులు చేరుకొని క్షతగాత్రులను కాపాడారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 4, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారు పెద్దల సహకారంతో సత్ఫలితాలు సాధిస్తారు. కుటుంబ పెద్దల విషయంలో శుభపరిణామాలు సంభవం. బదిలీలు, మార్పులకు ప్రోత్సాహకరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్యార్థులు పట్టుదలతో వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు, ఏజెన్సీలు, రవాణా రంగాల వారికి శుభప్రదం. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. చర్యలు, మెయిల్స్ ఉల్లాసం కలిగిస్తాయి.

మిథునరాశి: (మే21-జూన్21): వడ్డీలు, అడ్వాన్సులు, పారితోషికాలు అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. అవసరానికి డబ్బు సర్దుబాటవుతుంది. పెట్టుబడులు లాభిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): కొత్త పరిచయాలు ఏర్పడతాయి. జనసంబంధాలు విస్తరించుకునేందుకు ప్రయత్నిస్తారు. సంకల్పం నెరవేరుతుంది. భాగస్వామ్యాలపై కీలక నిర్ణయాలు తీసుకుంటారు. శ్రీవారు, శ్రీమతి గురించి ఆలోచిస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. ఆస్పత్రులు సందర్శిస్తారు. విందు వినోదాల్లో పాల్గొంటారు. రాజకీయ, సినీ, ఆధ్యాత్మిక, సేవా రంగాల వారు కొత్త ప్రాజెక్టులు చేపడతారు. గతం నెమరు వేసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): షాపింగ్, సమావేశాలు, బృందకార్యక్రమాలు ఉల్లాసం కలిగిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పెట్టుబడులు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపతాయి. మ్యూచువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలకు అనుకూలం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వృత్తి, వ్యాపారాల్లో మార్పులు ఉల్లాసం కలిగిస్తాయి. లక్ష్య సాధనలో పైఅధికారులు, ప్రముఖులు సహకరిస్తారు. గౌరవ పదవులు అందుకుంటారు. కుటుంబ వ్యవహారాలు ఉల్లాసం కలిగిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): టీచర్లు, రిప్రజెంటేటివ్‌లు, రవాణా రంగాలకు చెందిన వారికి ప్రోత్సాహకరం. దూరంలో ఉన్న వ్యక్తుల నుంచి కీలక సమాచారం లభిస్తుంది. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): పెట్టుబడులు లాభిస్తాయి. రుణాలు, అడ్వాన్సుల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వాయిదాలపై విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక విషయాల్లో గత అనుభవం తోడ్పడుతుంది. దాన ధర్మాలకు వెచ్చిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రత్యర్థులపై విజయం సాధిస్తారు. స్పెక్యులేషన్లు లాభిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సంకల్పం నెరవేరుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వైద్యం, పరిశ్రమలు, వ్యవసాయం, హోటల్ రంగాల వారు గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాలు, పర్యటనలు సాంత్వన కలిగిస్తాయి. యోగ ధ్యానాలపై దృష్టి సారిస్తారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): చిన్నారులు, ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

నేనూ న్యూ ఇయర్ పార్టీ చేశా.. కూల్‌డ్రింక్ తాగేశా..

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పర్యాటక కేంద్రమైన పిల్లలమర్రిలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా సోమవారం ఓ వానరం కూల్‌డ్రింక్ బాటిల్‌ను దొరకబుచ్చుకుని అందులోని కూల్‌డ్రింక్‌ను తాగి చూపరులకు కనువిందు చేసింది. ఆ దృశ్యాలను ఆంధ్రజ్యోతి కెమెరాలో బంధించింది.

- ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, మహబూబ్‌నగర్



ఫర్వాలేదు తాగే పానీయమే.. లాగేద్దాం



మొదట బాటిల్‌ను ఇలా దొరకబుచ్చుకుంది..



బాటిల్‌లోని కూల్‌డ్రింక్‌ను పరిశీలనగా చూస్తూ..



ఇంకేంలేదు.. బాటిల్ ఖాళీ

గోరటి వెంకన్నకు అరుణ్‌సాగర్ సాహితీ పురస్కారం

- పాలమూరు మట్టి పరిమళం గోరటి వెంకన్నకు అరుదైన గౌరవం
- నేడు తెలుగు విశ్వవిద్యాలయంలో మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం
- పురస్కారం అందజేయనున్న మంత్రి హరీశ్ రావు

ఆంధ్రజ్యోతి, నాగర్‌కర్నూల్: సంచార కవి, ప్రజా వాగ్గేయకారుడు గోరటి వెంకన్నకు మరో అరుదైన పురస్కారం దక్కింది. 2016-17కి గాను గోరటి వెంకన్నను ప్రతిష్టాత్మక అరుణ్‌సాగర్ సాహితీ పురస్కారానికి ఎంపిక చేస్తూ ఆంధ్రజ్యోతి సంపాదకులు కె.శ్రీనివాస్, మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, శివారెడ్డి, ప్రసాదమూర్తి, కుప్పిలి పద్మ సారథ్యంలోని కమిటీ నిర్ణయం తీసుకుంది. సాహిత్య రంగంలో విశేష సేవలందించిన వారికి మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఏటా ఈ అవార్డును అందజేస్తున్నారు. మంగళవారం తెలుగు విశ్వవిద్యాలయంలో మీడియా అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించే



గోరటి వెంకన్న

ప్రత్యేక కార్యక్రమంలో మంత్రి హరీశ్ రావు చేతులమీదుగా గోరటి వెంకన్న అవార్డు అందుకోనున్నారు.

వినమ్రంగా స్వీకరిస్తా

విస్తృత అధ్యయనశీలి, గొప్పకవి, భావకుడు అరుణ్‌సాగర్ పేరిట నెలకొల్పిన అవార్డుకు నన్ను ఎంపిక చేయడం గొప్ప భాగ్యంగా భావిస్తున్నా. ఈ అవార్డును వినమ్రంగా స్వీకరిస్తున్నాను. అరుణ్‌సాగర్‌తో మూడు దశాబ్దాల అనుబంధం నాది. ప్రజాసాహిత్యానికి సంబంధించి మా ఇద్దరి మధ్య సారూపత్య ఉంది. ఒకరి రచనలంటే మరొకరికి ప్రాణంగా భావించే వాళ్లం. అరుణసాగర్ కవిత్వంలో గాఢత, నవ్యత, అరుదైన శైలి గొప్పది. ఆయన పేరిట నెలకొల్పిన అవార్డుకు నన్ను ఎంపిక చేయడం ఆనందంగా ఉంది.

- గోరటి వెంకన్న, ప్రజాకవి

[redacted] వార్తలు

వైజాగ్‌కు బయల్దేరిన పీయూ క్రికెట్ జట్టు



పిండిపవన్ కుమార్ జట్టు

పాలమూరు యూనివర్సిటీ,జనవరి 1: ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్టణంలో ఈ నెల 4 నుంచి 12 వరకు జరిగే ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ సౌత్ జోన్ క్రికెట్ గేమ్స్‌కు పీయూ జట్టు సోమవారం బయల్దేరింది. క్రీడాకారులకు పీయూ యూజీసీ డైరెక్టర్ పిండిపవన్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ కుమారస్వామి, పీడీ బాల్‌రాజ్‌గౌడ్, మేనేజర్ బి.ఎస్.మధుకుమార్‌లు స్పోర్ట్స్ యూనిఫామ్, స్పోర్ట్స్ కిట్టును అందజేశారు.

'బీసీల ఐక్యత విద్యార్థుల నుంచే మొదలు కావాలి'

అచ్చంపేట, జనవరి 1: బీసీల ఐక్యత విద్యార్థుల నుంచే మొదలు కావాలని నాగర్‌కర్నూల్ జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు అనిల్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాధించుకున్న తెలంగాణ విద్యార్థుల పోరాటంతోనే జరిగిందని పేర్కొన్నారు. బీసీలకు న్యాయం జరగాలంటే విద్యార్థుల నుంచే స్పందన రావాలని పిలుపునిచ్చారు. బీసీ విద్యార్థి, యువజన, మహిళా సంఘాలు ఏర్పాటు చేసుకొని బీసీల ఐక్యత కోసం ముందుకు రావాలని సూచించారు.



- ఆదివారం అర్ధరాత్రి నుంచి అమలు
- కందనూలు జిల్లాలో 76,401 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు
- తొలి రోజు 4 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం
- ఆటో స్టార్టర్లను తక్షణమే తొలగిస్తే ప్రయోజనకరం
- రైతులకు ట్రాన్స్‌కో అధికారుల సూచన

నిరంతర విద్యుత్ షురూ

ఆంధ్రజ్యోతి, నాగర్‌కర్నూల్, జనవరి 1 : సాగు విషయంలో జిల్లాలో కొత్త శకం ఆరంభమయ్యింది. ముందెన్నడూ లేని విధంగా వ్యవసాయరంగానికి 24 గంటల పాటు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ప్రారంభం కావడంతో అన్నదాతల్లో ఆనందం వ్యక్తమవు తోంది. కరెంటు కోసం రైతుల ఎదురు చూపులకు శాశ్వతంగా తెరపడింది. రోజంతా విద్యుత్ సరఫరా కొనసాగుతుండడంతో అవసరమైన సమయంలో అవసరమైనంత మేర పంటలకు నీరు పారించుకొనే అవకాశం ఏర్పడింది. వర్షాధారంపై ఆధారపడిన నాగర్‌కర్నూల్ జిల్లాలో మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం ప్రారంభమై కృష్ణా జలాలతో చెరువులు, కుంటలను నింపడంతో వ్యవసాయం రూపురేఖలు మారిపోయాయి. ప్రతి ఏటా అడుగంటి పోతున్న భూగర్భజల మట్టం క్రమంగా పెరిగాయి. నీళ్లు ఇంకిన బోరు బావులు కూడా జలకళను సంతరించుకున్నాయి. ఈ నేపథ్యంలో వ్యవసాయ రంగానికి 24 గంటల విద్యుత్ సరఫరా రైతుల జీవితాలపై విశేషమైన ప్రభావాన్ని చూపించే అవకాశాలు ప్రస్ఫుటంగా కన్పిస్తున్నాయి.

జిల్లాలో 76,401 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు

జిల్లాలోని నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్ నియోజకవర్గాల్లో అధికారికంగా 76,401 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లున్నాయి. ఐదు నుంచి ఆరు వేల వరకు అనధికార సర్వీసులున్నాయి. వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా ప్రారంభానికి ముందు జిల్లాలో రెండు మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం ఉండింది. డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచి వ్యవసాయానికి 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా ప్రారంభం కావడంతో గృహ, వ్యవసాయ అవసరాలకు డిమాండ్ పెరిగింది. నాగర్‌కర్నూల్ జిల్లాలో సోమవారం నాలుగు మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా జరగడం గమనార్హం. వ్యవసాయానికి నిరంతర సరఫరా ద్వారా రాత్రిపూట వ్యవసాయ పొలాల్లో కరెంట్ కోసం పడిగాపులు కాయల్సిన పరిస్థితులు తప్పాయని రైతులు పేర్కొంటున్నారు. 24 గంటల పాటు విద్యుత్ సరఫరా జరగడం వల్ల తమకు సమయం కూడా ఆదా అవుతుందని అంటున్నారు. ఏ సమయంలోనైనా మోటార్లను ఉపయోగించుకునే పరిస్థితి రావడం నిజంగా తమ అదృష్టమని వారు అంటున్నారు. కరెంట్ మోటార్లు పెట్టడానికి వెళ్లి రాత్రి సమయాల్లో విషపురుగులు బారినపడి మృతి చెందిన సంఘటనలు కూడా ఉన్నాయని ఇప్పుడు ఆ పరిస్థితి నుంచి బయటపడినట్లేనని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



రైతులకు ఎంతో ఉపయోగం

24 గంటల విద్యుత్ సరఫరా రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది. మా పొలం కేఎల్ఐ కాల్వ కిందనే ఉంది. సాగు నీళ్లకైతే కొదవ లేదు. కరెంటు ఎప్పుడు ఉంటది కాబట్టి మంచిగ పంటలు పండుతాయి. ప్రభుత్వం మంచి పని చేసింది. **- భూటం బాలయ్య, రైతు, తిమ్మరాసిపల్లి**



24 గంటలు కరెంట్ ఇవ్వడం సంతోషం

ప్రభుత్వం రైతులకు 24 గంటల కరెంట్ ఇవ్వడం సంతోషదాయకమే. కాలం మంచిగై, కేఎల్ఐ కాల్వలో సమృద్ధిగా నీళ్లొస్తే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. 24 గంటల కరెంట్‌తో మోటర్లకు ఆటో స్టార్టర్లను తీసేస్తున్నాం.

- కోట్యా, రైతు, రాంనగర్‌తాండ



నీళ్లు లేక ఇబ్బంది పడుతున్నాం

నాకు రెండు బోర్లు ఉన్నాయి. నీళ్లు సరిగా వస్తలేవు. రెండు బోర్లను బాయిలోనికి కొట్టి పారపెట్టుకుంటునా. ఎప్పుడూ కరెంటు ఉంటే ఈ చాలీ చాలని నీళ్లు మొత్తం పోయేటట్లున్నాయి. మా దిక్కు భూమిల నీళ్లు కూడా పెరిగేటట్లు లేదు. నీళ్లు వచ్చేటట్లు ఈ ప్రభుత్వం చూడాలి.

-రామావత్ లక్ష్మణ్, రైతు, నర్సాయిపల్లి



9 గంటల విద్యుత్ కే నీళ్లు ఉండేవి కావు

ఎప్పుడూ కరెంటు ఉంటే బాగనే ఉంటది కానీ భూగర్భ జలాలు ఉండాలి కదా. తొమ్మిది గంటల కరెంటు ఉంటేనే సక్కగా బోర్లు పోస్తలేవ్. ఎప్పుడూ కరెంటు ఉంటే ఉన్న బోర్లు పోతాయి. అప్పుడు పట్నం మోఖానా పోవాల్సిందే. కరెంటు ఉంది కదా అని అందరూ ఒకే సారి మోటర్లు పెడితే నడుస్తవో నడువవో.

- బాలకృష్ణ, రైతు కొరటికల్

పరిధి తగ్గిస్తేనే.. నేరాల అదుపు..!

- సర్కిళ్లు, డివిజన్లకు పెరిగిన పరిధి
- ఎదురవుతున్న శాంతిభద్రతల సమస్యలు
- జిల్లాల విభజన సమయంలో చేసిన ప్రతిపాదనలు అమలుకాని వైనం
- ఆర్డర్ టూ సర్వ్ వల్ల సిబ్బంది ఇక్కట్లు
- నియామకాల్లో ర్యాంకర్లకు 30 శాతం కోటా వల్ల దక్కని పదోన్నతులు

మహబూబ్‌నగర్, జనవరి 1: జిల్లాల విభజన సందర్భంగా ప్రభుత్వం ఆ మేరకు పోలీస్ సర్కిళ్లను, డివిజన్లను విభజించలేదు. దాంతో విధి నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కొత్తగా ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్ లకు ఆర్డర్ టూ సర్వ్ పేరతోఓ పాలమూరు జిల్లాకు చెందిన సిబ్బందిని ఇతర జిల్లాలకు వేశారు. దాంతో సిబ్బందిపై ఆర్థిక భారం పడుతోంది. మరోవైపు సిబ్బంది పదోన్నతుల విషయంలో ర్యాంకర్లకు 30 శాతం ఉండడం వల్ల 25 నుంచి 30 ఏళ్లుగా ఒక కేడర్‌లో పని చేస్తున్న వారికి ఈ విషయంలో అన్యాయం జరుగుతుందన్న అభిప్రాయం ఉంది. రిక్రూట్‌మెంట్‌లలో 50 శాతం ర్యాంకర్లకు కోటా కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల రిక్రూట్‌మెంట్ ప్రక్రియ పూర్తయినందున.. సిబ్బందిని త్వరగా ఆయా స్టేషన్లకు నియమిస్తే ఫ్రెండ్లీ పోలీసింగ్ మరింత పకడ్బంధీగా అమలు చేయడానికి వీలవుతుంది.

డీఐజీ కార్యాలయంగా పాలమూరు డీపీఓ

పాలమూరు పోలీసు కార్యాలయం భవిష్యత్తులో డీఐజీ కేంద్ర కార్యాలయం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. జిల్లా విభజన సమయంలో పాలమూరులో కమిషనరేట్ కార్యాలయం ఏర్పాటు చేయాలని ఉన్నాతాధికారులు ప్రతిపాదనలు పంపించారు. పాలమూరు ప్రాంత నాలుగు జిల్లాలతో పాటు వికారబాద్ జిల్లాను కలిపి కమిషనరేట్ చేయాలనే ఆలోచన ఉండగా, అది అమలు కాలేదు. అయితే భవిష్యత్తులో ఇక్కడ డీఐజీ కేంద్ర కార్యాలయం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్న అభిప్రాయం బలంగా ఉంది. ఇక్కడ నల్లమల అటవీప్రాంతం, అంతర్‌రాష్ట్రాల సరిహద్దు ఉండడం వంటి కారణాలతో డీఐజీ ఇక్కడి నుంచే పాలన సాగించనున్నారన్న విషయం తెలుస్తోంది.

సబ్ డివిజన్‌గా భూత్పూర్ ప్రతిపాదన

26 మండలాలున్న జిల్లాలో రెండు పోలీస్ సబ్ డివిజన్లు ఉన్నాయి. జాతీయ రహదారిపై ఉన్న భూత్పూర్‌ను సబ్ డివిజన్ తోపాటు సర్కిల్ చేయాలని ప్రతిపాదనలున్నా, అమలుకు నోచుకోవడం లేదు. జిల్లాలో జడ్చర్ల రూరల్, మహబూబ్‌నగర్ రూరల్ సర్కిళ్లు అతిపెద్దవి. వీటిని విభజించి నాలుగు సర్కిళ్లు చేయాల్సి ఉంది. అప్పుడు నేరాల సంఖ్య చాలావరకు తగ్గుతుంది. మహబూబ్‌నగర్ రూరల్‌కు మహబూబ్‌నగర్ రూరల్‌తోపాటు పట్టణంలోని సగభాగం ఉంది. దీనికి తోడు మరో నాలుగు మండలాలు ఉన్నాయి. విభజన తరువాత కొత్తగా గండీడ్‌ను చేర్చారు. నవాబ్‌పేటలో ఎక్కువ క్రైమ్ రేట్ ఉంది. ఇక్కడ దట్టమైన అడవి ఉండటం వల్ల నేరాల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ఇక్కడ అవుట్‌పోస్ట్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. జడ్చర్ల రూరల్‌కు 9 పోలీస్‌స్టేషన్లు ఉన్నాయి. జడ్చర్ల నుంచి సీసీకుంట, అడ్డాకుల వరకు పరిధి ఉంది. ఈ నేపథ్యంలో భూత్పూర్‌ను సర్కిల్ చేయాల్సిన అవసరం ఉంది. మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధి ఎక్కువగా ఉండడంతో మహబూబ్‌నగర్‌లో త్రీ టౌన్ ను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ఎప్పటి నుంచో ఉంది. రూరల్ గ్రామాలకు రూరల్‌ను ఉంచి, పట్టణంలో ఉన్న విలీన గ్రామాలు, ఇతర కాలనీలను త్రీ టౌన్ కిందకు తేవాలన్న ప్రతిపాదన ఉంది. త్రీ టౌన్ ను ఏర్పాటు చేస్తే దొంగతనాలు చాలా వరకు అరికట్టేందుకు అవకాశం ఉంటుంది.

నియామకాల్లో 50 శాతం ర్యాంకర్లకు ఇవ్వాలనే డిమాండ్

పోలీస్ నియామకాల్లో ర్యాంకర్లకు 30 శాతం, జనరల్ అభ్యర్థులకు 70 శాతం కోటా ఉంది. అయితే ర్యాంకర్లకు 50 శాతం కోటా పెట్టాలని పోలీసులు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. రెవెన్యూశాఖలో సిబ్బందికి పదోన్నతులలో 70 శాతం ఉండగా, రిక్రూమెంట్ అభ్యర్థులకు 30 శాతం కోటా ఉందని, పోలీస్‌శాఖలో కోటా తక్కువగా ఉండటం వల్ల ర్యాంకర్లకు పదోన్నతులు దక్కకుండా పోతున్నాయని అంటున్నారు. 28 ఏళ్లు కానిస్టేబుళ్ళుగా పనిచేసిన వారికి గత నెలలో పదోన్నతులు లభించాయి. కానిస్టేబుళ్లుగా సెలెక్ట్ అయిన వారు కొందరు కానిస్టేబుళ్లుగానే ఉద్యోగ విరమణ చేస్తున్నారు.

ఆర్డర్ టూ సర్వ్‌తో ఇబ్బంది

జిల్లాల విభజన సమయంలో కొత్తగా ఏర్పడ్డ జిల్లాలలో తక్కువ సిబ్బంది ఉన్న చోట పాలమూరు నుంచి సిబ్బందిని ఆర్డర్ టూ సర్వ్ పేరుతో నియమించారు. వారంతా ఆయా చోట్ల అద్దెకు ఉంటున్నారు. కానిస్టేబుల్ స్థాయి నుంచి ఏఎస్సై స్థాయి వరకు ఏ జిల్లాకు చెందిన వారిని ఆ జిల్లాలోనే కేటాయించాల్సి ఉంటుంది. కానీ ఆర్డర్ టూ సర్వ్ వల్ల ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పిల్లలు మహబూబ్‌నగర్‌లో చదువుతుండడంతో విధి నిర్వహణ చేస్తున్న చోట నుంచి రెండు నుంచి మూడు రోజులకోసారి రాకపోకలు సాగిస్తున్నారు. దీనివల్ల తమకు అదనపు భారం అవుతుందని వాపోతున్నారు.

కొత్త స్టేషన్లలో సిబ్బంది కొరత

జిల్లాలో కొత్తగా ఏర్పాటైన మండలాల్లో ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్లలో సిబ్బందిని నియమించలేదు. ఉన్న సిబ్బందినే ఆయా స్టేషన్లకు సర్దుబాటుచేశారు. ఒక్కో స్టేషన్ కు ఇద్దరు ఏఎస్సైలు, ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు, 15 మంది కానిస్టేబుళ్లను కేటాయించాల్సి ఉంది. ఇటీవల పోలీస్ రిక్రూట్‌మెంట్ ప్రక్రియ చేపట్టగా, సిబ్బంది శిక్షణలో ఉన్నారు. వీరు వస్తే ఆయా పోలీస్ స్టేషన్లకు కొంత మందిని నియమించే అవకాశం ఉంది.



పోలీస్ కార్యాలయానికి పేయింటింగ్ చేస్తున్న దృశ్యం

డీజీపీ పర్యటనకు ఏర్పాట్లు

- నేడు డీపీఓ కార్యాలయాన్ని సందర్శించే అవకాశం?
- గోప్యంగా వివరాలు

మహబూబ్‌నగర్ క్రైం, జనవరి 1: గత నెలలో బాధ్యతలు చేపట్టిన రాష్ట్ర డీజీపీ మహేందర్‌రెడ్డి అన్ని జిల్లాల పర్యటనలో భాగంగా మంగళవారం పాలమూరులో పర్యటించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో జిల్లా పోలీస్ కార్యాలయాన్ని రెండు రోజులుగా ముస్తాబు చేస్తున్నారు. అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. పాత డీపీఓ కార్యాలయానికి రంగులు వేస్తున్నారు. డీజీపీ ఈ భవనంలోనే పోలీసు అధికారులతో సమావేశమయ్యే అవకాశముంది. శాంతిభద్రతలపై శాఖ తీసుకుంటున్న చర్యల గురించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించనున్నారు. ఈ సందర్భంగా సమస్యలను కూడా ఆయన పరిశీలించనున్నట్లు తెలుస్తోంది. డీజీపీ పర్యటన గురించి చివరి క్షణం వరకు గోప్యంగానే ఉన్నందున మంగళవారం ఉదయమే ఆయన పర్యటన వివరాలు తెలియనున్నాయి.


వట్టెం వెంకటేశ్వర ఆలయంలో భక్తుల రద్దీ


మాగనూరు మార్గదర్శి విద్యాలయంలో కేక్ కట్ చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు


ధన్వాడలో యువకుల సంబురాలు

నూతన ఉత్సాహం

నూతన సంవత్సరం 2018కి ఉమ్మడి పాలమూరు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. సోమవారం ఉదయం నుంచి అన్ని ప్రముఖ దేవాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్ర సమీపంలోని మయూరి గార్డెన్x కు సందర్శకులు పోటెత్తారు. నాగర్‌కర్నూల్ జిల్లా వట్టెం వెంకటేశ్వరస్వామి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలకు జనం పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.


మన్యంకొండ కోనేరులో భక్తుల రద్దీ


ఊర్కొండపేటలోని అంజనేయస్వామి ఆలయంలో రద్దీ


గద్వాలలో జిరో డే కేరింతల్లో యువత



పెంట్లవెల్లి షిరిడి సాయిబాబా ఆలయంలో..



మయూరి నర్సరీలో సెల్ఫీ దిగుతున్న యువతులు


మహబూబ్‌నగర్ మయూరి నర్సరీలో పర్యాటకుల తాకిడి


ఆత్మకూర్ సాయినాథుని ఆలయం వద్ద బారులు తీరిన భక్తులు


మయూరిలో నర్సరీ దగ్గర రోడ్ పై ట్రాఫిక్ జాం


మహబూబ్‌నగర్ మయూరి నర్సరీలో పర్యాటకుల తాకిడి

తేట తెలుగు

కనికరం = దయ

జిత్తు = మాయ


అర్కుడు = సూర్యుడు

మదం = గర్వం

పదవృత్తం

పదాల ఆధారంగా వృత్తాన్ని తెలుగులో పూరించండి

1.మురళి
2. నివాసం
3. అప్పు
4. క్షామం
5. తటాకం
6. భారం



పద్యం

తప్పులెన్నువారు తండోప తండంబు
లుర్విజనులకెల్ల నుండు తప్పు
తప్పులెన్నువారు తమతప్పు లెరుగరు
విశ్వదాభిరామ వినుర వేమ

భావం: ఎదుటివారిలో తప్పులు వెతికేవారు కోకొల్లలు. కానీ వారు తమ తప్పును మాత్రం గ్రహించలేరు.

చుక్కలు కలపండి





అది అంతు చిక్కని రహస్యం. ఆ బావిలో నుంచి నీరు ఊటలా వస్తూనే ఉంటుంది. ఆ నీటిని కొలిస్తే సెకనుకు 640 లీటర్ల నీరు ఉబికి వస్తున్నట్లుగా తేలింది. జాకబ్స్ వెల్‌గా పిలిచే ఈ బావి టెక్సాస్‌లో ఉంది.

ఆ బావి... ఓ రహస్యం

ఆ బావి ఉండేది నాలుగు మీటర్ల వ్యాసార్థమే. అయితే ఏం? అందులో నుంచి నిమిషానికి కొన్ని వేల గ్యాలన్ల నీరు బయటకు వస్తూనే ఉంటుంది. ఇందులో నీరు స్వచ్ఛంగా, చల్లగా ఉంటుంది. థ్రిల్‌ను కోరుకునే వారు ఇక్కడికి వచ్చి డైవింగ్ చేస్తుంటారు. సూర్యకిరణాలు పడుతున్నప్పుడు బావిలో నీరు స్వచ్ఛంగా మెరిసిపోతూ ఉంటుంది. ఈ బావిని 1850లో గుర్తించారు. ఇప్పుడిది ప్రముఖ పర్యాటక ప్రదేశంగా పేరొందింది. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ ఇక్కడ ఈత కొట్టడానికి వస్తుంటారు.



గుహల్లో మర్మం

బావి లోతెంత? నీళ్లు ఎక్కడి నుంచి వస్తున్నాయి? ఈ రహస్యాలను ఛేదించాలని కొంత మంది గజ ఈతగాళ్లు(డైవర్లు) ప్రయత్నించారు. కానీ ఆ ప్రయత్నంలో వాళ్ల ప్రాణాలు కోల్పోయారు. రహస్యం మాత్రం వీడలేదు. ఇప్పటి వరకు ఆ రహస్యం ఛేధించే క్రమంలో ఎనిమిది మంది డైవర్లు చనిపోయారు. కొంత మంది డైవర్లు ఈ బావి అడుగు భాగంలో నాలుగు గుహలున్నట్లు గుర్తించారు. మూడు గుహల్లోకి డైవర్లు వెళ్లి రాగలిగారు. నాలుగో గుహ మాత్రం చాలా ఇరుకుగా ఉన్నట్లు గుర్తించారు. సున్నపురాళ్లతో ఈ గుహ చాలా అందంగా ఉంటుందట. అందుకే ఈ ఛాంబర్‌ను 'వర్జిన్ కేవ్'గా పిలుస్తున్నారు. ఈ బావిలో దూకితే ఏదో స్ప్రింగ్ నెట్టినట్టుగా పైకి నెట్టబడుతారట. బావిలో దూకినా రెండు అడుగులకు మించి లోపలకు వెళ్లలేరట. నీటి ఒత్తిడి అలా ఉంటుందట.



నీళ్లు ఆగిపోయాయి!

జాకబ్స్ వెల్‌లో నుంచి నీటి ప్రవాహం ఒకసారి ఆగిపోయిందట. మొదటిసారి 2000 సంవత్సరంలో నీళ్లు రావడం నిలిచిపోయిందట. దీన్ని వేకప్ కాల్‌గా పర్యావరణ వేత్తలు అభివర్ణించారు. పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించకపోతే నీటి కొరత ఏర్పడుతుందనే దానికి ఇది సూచనగా భావించారు. మళ్లీ 2008లో ఒకసారి వాటర్ ఫ్లో ఆగిపోయింది. జాకబ్స్ వెల్ వంటి సున్నితమైన పర్యావరణ హితమైన ప్రదేశాలను భావితరాల కోసం సంరక్షించాలని పర్యావరణ ప్రేమికులు కోరుకుంటున్నారు.

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. sent ▶ ....
2. stew ▶ ....
3. seat ▶ ....
4. ster ▶ ....
5. tvse ▶ ....


సామెతలు

అత్తమీద కోపం దుత్త మీద చూపినట్లు!

విత్తు ఒకటేస్తే చెట్టు ఒకటి మొలుస్తుందా!



దారి కనుక్కోండి



చెప్పగలరా?

నేను ఆరక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో మొదటి మూడు అక్షరాలు కలిపితే కళ అని అర్థం, అలా 2,1,3- ఎలుక, 5,3,1,2- నక్షత్రం, 5,4,6- కూర్చోండి అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

మీరెలా ఆలోచిస్తే అలాగే తయారవుతారు. బలహీనులని భావిస్తే బలహీనులే అవుతారు. శక్తిని స్మరిస్తే శక్తిమంతులే అవుతారు.

- స్వామి వివేకానంద




పొడుపు కథలు

తోకలేని పిట్ట తొంభై ఆమడలు తిరిగింది.


ఇల్లంతా తిరిగి మూలన కూర్చుంటుంది. ఏమిటది?

నోరు తిరుగుతోందా?

Larry Hurley, a burly squirrel hurler, hurled a furry squirrel through a curly grill.



కింది బొమ్మలోని ఐదు తేడాలను గుర్తించండి



జవాబులు

జంతర్‌మంతర్ : 1. nest 2. west 3. east 4. rest 5. vest

పదవృత్తం : 1.వేణువు 2. నెలవు 3. అరువు 4. కరవు 5. చెరువు 6. బరువు

చెప్పగలరా? : ARTIST

పొడుపు కథలు : ఉత్తరం, చీపురు

మక్తల్
మక్తల్ । ఊట్కూరు । నర్వ । మాగనూరు । కృష్ణ । కోస్గి । మద్దూరు

నేటితో నామినేషన్లకు తెర

మక్తల్‌రూరల్, జనవరి 1: మక్తల్ మండలంలో ఉప ఎన్నిక జరగనున్న లింగంపల్లి ఎంపీటీసీ స్థానానికి మంగళవారం సాయంత్రం 5గంటలతో గడువు ముగుస్తుందని రిటర్నింగ్ అధికారి శంకరాచారి తెలిపారు. ఇప్పటివరకు రాము, లింగమ్మలు స్వతంత్ర్య అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు. 3న పరిశీలన, 4న అభ్యంతరాలకు ఫిర్యాదు, 6న మధ్యాహ్నం 3గంటల వరకు ఉపసంహారణకు గడువు ఉంటుందని, అదేరోజు సాయంత్రం అభ్యర్థులకు గుర్తులు ప్రకటిస్తామన్నారు. జనవరి 11న పోలింగ్, 13న ఓట్ల లెక్కింపు ఉంటుందని ఆయన వివరించారు.

సినిమా గైడ్

మక్తల్
వెంకటరమణ : ఎంసీఏ
రాఘవేంద్ర : టూ కంట్రీస్
మద్దూర్
సత్యనారాయణ : ఆక్సిజన్
కోస్గి
శ్రీలక్ష్మి : ఎంసీఏ

సంక్షిప్తంగా..

నేడు గ్రామ సభ

మక్తల్‌టౌన్, జనవరి 1: మక్తల్ పట్టణంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం ఉదయం 11గంటలకు గ్రామసభ నిర్వహిచనున్నట్లు సర్పంచ్ భాగ్యచంద్రకాంత్ గౌడ్ సోమవారం 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు.

నేడు మట్టమారయ్య 150వ జయంతి ఉత్సవాలు

మక్తల్‌టౌన్, జనవరి 1: మక్తల్ పట్టణంలోని నల్లజానమ్మ దేవాలయ ఆవరణలో మట్టమారయ్య మహాస్వామి 150వ జయంతి ఉత్సవాలను మంగళవారం నిర్వహించనున్నట్లు మఠం పీఠాధిపతి సుగురయ్య మహాస్వామి సోమవారం 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు.

అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు భూమిపూజ

మక్తల్‌రూరల్, జనవరి 1: మక్తల్ మండలంలోని పంచలింగాలలో సోమవారం అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ నిర్వహించారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ఈ సందర్భంగా సర్పంచ్ బుడ్డమ్మ తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనంతమ్మ, మాజీ సర్పంచ్ చంద్రుడు, గురునాథ్‌రెడ్డి, జయన్నగౌడ్, ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటయ్య, నారాయణ, అర్జున్ రాజ్, జుట్లశ్రీను, హన్మంతు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

శబరిమలైకు తరలిన అయ్యప్పస్వాములు

ఊట్కూర్, జనవరి 1: ఊట్కూర్‌కు చెందిన అయ్యప్పస్వాములు సోమవారం శబరిమలైకు తరలివెళ్లారు. గురుస్వామి రఘువీర్ ఇరుముడులు కట్టి పూజల అనంతరం వారిని సాగనంపారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల అయ్యప్పస్వాములు శంకర్, రాము, ఎం.రాము, అశోక్, వెంకట్రాములు, భానుచందర్ వారివారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు కృతజ్ఞతలు

నర్వ, జనవరి 1: తెలంగాణ రాష్ట్ర రైతాంగ అభివృద్ధికి నిరంతరం 24గంటల విద్యుత్ ను కొత్త సంవత్సరంలో అందించినందుకు నర్వ సర్పంచ్ స్వాతిలక్ష్మీకాంత్ రెడ్డి, రైతులు సోమవారం సీఎం కేసీఆర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. బంగ్లా ఆంజనేయరెడ్డి, గోవిందరెడ్డి, రాంరెడ్డి, హన్మంతు, చిన్న వెంకటన్న, పెద్ద వెంకటన్న, హన్మంతు, హన్మంత్ రెడ్డిలు ఉన్నారు.

కొత్త ఏడాదికి స్వాగతం

- ఘనంగా వేడుకలు
- బేకరీలలో భారీగా అమ్ముడుపోయిన కేక్‌లు
- దేవాలయాల్లో మహిళల పూజలు

మక్తల్‌టౌన్, జనవరి 1: నూతన సంవత్సరం 2018ని పురస్కరించుకొని ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు ప్రజలు ఘనంగా వేడుకలను జరుపుకున్నారు. పట్టణంలోని వివిధ కూడళ్లలో యువత, మహిళలు, విద్యార్థులు 2018సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేక్‌లు కట్‌చేశారు. బేకరీ దుకాణాలతో పాటు, మద్యం దుకాణాలు, హోటళ్లలో యువకులు విందులు వినోదాలు జరుపుకున్నారు. మద్యం, మాంసం అమ్మకాలు ఎక్కువగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు కొత్త సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.



కృష్ణలోని మార్గదర్శి పాఠశాలలో కేక్ కట్ చేస్తున్న చిన్నారులు, ఉపాధ్యాయులు

ఊట్కూర్‌లో...

మండలంలోని వివి ధ గ్రామాల్లో ఆదివారం రాత్రి నుంచి ఉదయం వరకు యువకులు నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. బృందాలుగా ఏర్పడిన యువకులు కేక్‌లు కట్ చేసి, టపాసులు కాల్చి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామాల్లో సం బురాలు ఆకట్టుకున్నాయి. ఊట్కూర్, కొల్లూర్ చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

మాగనూర్‌లో...

2018 నూతన సంవత్సరం వేడుకలను మండలంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా యువత, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు 2017 సంవత్సరానికి వీడ్కోలు పలికి, నూతన సంవత్సరం కేక్ కట్‌చేసి బాణసంచాలు పేల్చి నృత్యాలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. మండలంలోని వివిధ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులు, సిబ్బంది నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా కేక్ కట్‌చేసి నృత్యాలు చేస్తూ వేడుకలను జరుపుకున్నారు. అనంతరం ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు, యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణలో...

మండల కేంద్రంతో పాటు, మండలంలోని గుడెబల్లూర్, చేగుంట, తంగడిగి, ముడుమాల్, కున్సి గ్రామాల్లో నూతన సంవత్సరం 2018కి స్వాగతం పలుకుతూ కేకులు కట్‌చేసి మిఠాయిలు పంచుకొని సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. గుడెబల్లూర్ గ్రామ మార్గదర్శి పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు కేక్ కట్‌చేసి నూతన సంవత సరానికి స్వాగతం పలికారు. దేవాలయాల్లో పూజలు నిర్వహించి ఈ ఏడాది మంచి జరగాలని కోరుకున్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామ యువత, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొ న్నారు.

నర్వలో...

మండల కేంద్రంతో పాటు, పరిధిలోని లంకాల, పాతర్‌చేడ్, ఉందెకోడ్, రాయ్‌కోడ్, యాంకే తదితర గ్రామాల్లో నూతన సంవత్సరం 2018లో అడుగిడుతున్న సందర్భంగా అర్ధరాత్రి నుంచి బాణసంచా పేల్చి ఆనందోత్సవాలతో కేరింతలు కొట్టారు. అనంతరం కేక్ కట్‌చేసి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఉదయం ఆయా దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి కొత్త సంవత్సరం కలిసి రావాలని మొక్కుకున్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

కోస్గి రూరల్, జనవరి 1: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని ఆదివారం రాత్రి యువత, చిన్నారులు సరదాగా గడిపారు. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ అర్ధరాత్రి 12 తర్వాత కేక్‌లు కట్ చేశారు. సోమవారం ఉదయం పట్టణంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



సమావేశంలో మాట్లాడుతున్న కిరణ్

సంక్షేమ పథకాలను అమలు చేయాలి

- ఇఫ్టు జిల్లా సహాయ కార్యదర్శి కిరణ్

ఊట్కూర్, జనవరి 1: భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలను అమలు చేయాలని ఇఫ్టు జిల్లా సహాయ కార్యదర్శి కిరణ్ డిమాండ్ చేశారు. కొందరు లేబర్ అధికారులు కార్మికులకు అందాల్సిన సంక్షేమ పథకాలను అమలు చేయడం లేదని,పథకాల అమలు కోసం కార్మికులు ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం యూనియన్ నాయకుడు చెన్నప్ప అధ్యక్షతన మెయిన్ బజార్ ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో భవన కార్మికులు అధిక సంఖ్యలో పనిచేస్తున్నా వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన లేక అందడం లేదన్నారు. పథకాల అమలుకోసం వచ్చేనెలలో చలో హైదరాబాద్ నిర్వహించనున్నామన్నారు. అనంతరం గ్రామ కమిటీ అధ్యక్షునిగా ఆంజనేయులు, ఉపాధ్య క్షునిగా వెంకటేష్, ఆశప్ప, లింగప్ప, ప్రధాన కార్యదర్శిగా చంద్రప్ప, సహాయ కార్యదర్శిగా మల్లికార్జున్ , ముకరం, బుట్టో, లక్ష్మారెడ్డిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో భాస్కర్, రాము లు, తాజ్, లక్ష్మన్న, నాగేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్వో అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షునిగా నారాయణ



మక్తల్‌టౌన్, జనవరి 1: మక్తల్ మండలం దాసర్‌పల్లి గ్రామానికి చెందిన వీఆర్‌వో నారాయణను టీఎన్ జీవోస్ ఉపాధ్యక్షునిగా ఎన్నుకున్నారు. మహబూబ్‌నగర్‌లోని టీఎన్ జీవోస్ కార్యాలయంలో సోమవారం జరిగిన ఎన్నికల్లో నియామకం జరిగిందని నారాయణ తెలిపారు. ఎన్నికపై టీఎన్ జీవోస్ గౌరవ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కార్యదర్శి మున్వర్‌అలీ, మక్తల్ మండల వీఆర్‌వో సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

'ప్రణాళికాబద్ధంగా చదివితే మంచి ఫలితాలు'



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జడ్పీటీసీ సభ్యుడు వాకిటి శ్రీహరి తదితరులు

మక్తల్‌టౌన్, జనవరి 1: పదో తరగతి విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని మక్తల్ జడ్పీటీసీ సభ్యుడు వాకిటిశ్రీహరి తెలిపారు. సోమవారం మక్తల్‌లోని దయానంద్ విద్యామందిర్‌లో ఏర్పాటుచేసిన క్యాలెండర్ ఆవిష్కరణకు ఆయన హాజరై, మాట్లాడారు. విద్యార్థుల చదువులకు ఉపాధ్యాయులు తోడ్పాటునిస్తూ మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు కొండయ్య, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గుప్తా, డీసీఎంఎస్ చైర్మన్ నిజాంపాష, లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ డాక్టర్ శ్రీరామ్, ప్రధానాచార్యులు కర్నిస్వామి, ఉపాధ్యాయులు కతలయ్య, శేషగిరి, నరేందర్, కె.లక్ష్మీ, కూనల్, సంధ్యారాణి, తిమ్మన్న, ఎల్లప్ప, భాగ్యమ్మ, వెంకటేష్, భీమేష్, శాంత, శిల్పలు పాల్గొన్నారు.

యువత అభివృద్ధి చెందాలి

గండీడ్, జనవరి 1:యువకులు వ్యాపారపరంగా ఉపాధికల్పించుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలని పరిగి ఎమ్మెల్యే టి.రాంమోహన్ రెడ్డి అన్నారు. సోమవారం మహ్మదాబాద్ గ్రామంలో రంజాన్ అలి అనే యువకుడు మెట్రో డిజిటల్ స్టూడియోను ప్రారంభించాడు. ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ యువకులు ఉద్యోగాలు లేవని బెంగపడొద్దన్నారు.

గండీడ్ మండల సర్పంచుల నంబర్లు

బల్సురగొండ	9603246976
చిన్నవార్వల్	9833176072
చౌదర్‌పల్లి	9704372897
గాదిర్యాల్	9553396359
గండీడ్	9490019163
జానంపల్లి	9441239085
జక్లపల్లి	9177150739
జిన్నారం	9848937355
జూలపల్లి	9701431812
కొమిరెడ్డిపల్లి	9959016408
కొండాపూర్	8501897534
మహ్మదాబాద్	7842558208
మంగంపేట్	9948843713
ముకర్లబాద్	9000184799
పగిడ్యాల్	9705639994
పెద్దవార్వల్	9553144348
రంగారెడ్డిపల్లి	8499820945
రుసుంపల్లి	9704759114
సల్కర్‌పేట	8096310980
షేక్‌పల్లి	9440007823
వెంకట్‌రెడ్డిపల్లి	8096508901
వెన్నచెడ్	9440094655

హన్వాడ మండల సర్పంచుల నంబర్లు

హన్వాడ	9440005876
ఇబ్రహీంబాద్	9618155796
వేపూర్	9963626996
పెద్దదార్‌పల్లి	9505558102
టంకర	9490696186
మాదారం	9573472775
తిరుమలగిరి	8978921035
కొత్త పేట్	9440351686
బుద్దారం	9494971061
గుడ్డి మల్కాపూర్	9441301607
నాయినోనిపల్లి	9705349004
కొనగట్టుపల్లి	9490127582
మునిమోక్షం	9505558102
గొండ్యాల	9951974444
కిష్టంపల్లి	9949105916
షేక్‌పల్లి	9502475268
అయోధ్యనగర్	9441922453
దాచకపల్లి	8978576491
సల్లోనిపల్లి	7416462418

మ. నగర్ మండల అధికారుల నెంబర్లు

తహసీల్దార్	9100901417
ఎంపీడీఓ	8008901021
ఎస్సై	9440795708
వ్యవసాయ ఏడీ	7288894300
ఎంఈఓ	9490411969
విద్యుత్ ఏఈ	9440813890
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	7995660171
ఆర్అండ్ బీ ఏఈ	9440819260

ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు





పోలీస్ స్టేషన్ ముందు ముగ్గు వేస్తున్న మహిళా కానిస్టేబుల్, పూజలు నిర్వహిస్తున్న భక్తులు



ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

హన్వాడ, జనవరి 1: మండలంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. యువత ఆదివారం రాత్రి నుంచి ఉదయం వరకు సంబురాలు జరుపుకోగా విద్యార్థులు, పిల్లలు, వృద్ధులు సోమవారం వేడుకల్లో పాల్గొన్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. హన్వాడ బాలాజీ దేవాలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. హన్వాడ పోలీస్ స్టేషన్ లో మహిళ పోలీసులు ముగ్గులు వేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

మహబూబ్‌నగర్ రూరల్, జనవరి 1: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్‌కు టీఆర్‌ఎస్ మహబూబ్ నగర్ మండల నాయకులు వెంకటేష్ నాయక్, ఎంపీపీ సావిత్రితో పాటు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. 2017లో మండలంలో జరిగిన పలు అభివృద్ధి పనులు జరిగినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అయ్యప్ప ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

పరిగి ఎమ్మెల్యే టి.రాంమోహన్ రెడ్డి



అయ్యప్పదేవాలయాన్ని సందర్శించిన పరిగి ఎమ్మెల్యే టి.రాంమోహన్ రెడ్డి

గండీడ్, జనవరి 1: అయ్యప్ప దేవాలయ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తానని పరిగి ఎమ్మెల్యే టి.రాంమోహన్ రెడ్డి అన్నారు. సోమవారం మహ్మదాబాద్ అయ్యప్ప దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తిభావాన్ని పెంపొందించుకున్నట్లయితే వారి కుటుంబాల్లో ఎంతో మనశాంతి పొంది ఆర్థిక అభివృద్ధి కూడా దొహదపడుతుందన్నారు. అన్ని దీక్షల్లో కన్నా అయ్యప్పస్వామి దీక్ష ఎంతో కఠోరమైనదని, అలాంటి దీక్షను చేపట్టి ఆలయ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు పలు సేవా కార్యక్రమాలు అందించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అనంతయ్యగుప్త, మాజీ సహకార సంఘం చైర్మన్ కమతం విష్ణువర్ధన్ రెడ్డి, కో-ఆప్షన్ ఎస్.కె.రహీమ్, ఎల్ఎస్‌పీఎస్ కార్యదర్శి బాషానాయక్, నాయకులు అశోక్‌రెడ్డిలతో పాటు పలువురు అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.

వెంకటాపూర్‌కు 18 యూనిట్ల గొర్రెలు



సబ్సిడి గొర్రెలను దింపుతున్న గ్రామస్థులు

మహబూబ్‌నగర్ రూరల్, జనవరి 1: మహబూబ్‌నగర్ రూరల్ మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి 18 యూనిట్ల సబ్సిడి గొర్రెలు వచ్చినట్లు గ్రామసర్పంచు శ్రీనివాసులు యాదవ్ సోమవారం తెలిపారు. ఈ సబ్సిడి గొర్రెలను గ్రామంలోని గొల్ల కురుమలకు స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ చేతులమీదుగా రెండు రోజుల్లో పంపిణీ చేయానున్నారు.

తుమ్మిళ్లకు నేడు అఖిల పక్షం

వడ్డేపల్లి, జనవరి 1: ఆర్డీఎస్‌కు ప్ర త్యామ్నాయంగా నిర్మాణం చేపట్టిన తుమ్మి ళ్ల ఎత్తిపోతల పథకాన్ని మంగళవారం జిల్లా అఖిలపక్షం సందర్శించనున్నట్లు జేఏ సీ కన్వీనర్ రాంమోహన్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తుమ్మిళ్ల ఎత్తిపోథల పథకం పనుల గురిం చి తెలుసుకునేందుకు వెళుతున్నామని చెప్పారు.

సంక్షిప్త వార్తలు

పశువులకు సకాలంలో చికిత్సలు చేయించుకోవాలి



పశువైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్

గండీడ్, జనవరి 1: రైతులు పశువులకు సకాలంలో చికిత్సలు చేయించినట్లైతే అవి ఎంతో ఆరోగ్యంగా ఉంటాయని రుసుంపల్లి సర్పంచ్ తిరుపతమ్మ రాములు అన్నారు. సోమవారం రుసుంపల్లి గ్రామంలో మహ్మదాబాద్ పశువైద్య శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలను వేశారు. దీంతో ఇట్టి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులు పాడి సంపదను అభివృద్ధి చేసుకునేందుకు ఎక్కువగా పాడిపశువులను పోషించుకుంటున్నారన్నారు. అలాంటి వాటిని కాలానుగుణంగా సకాలంలో చికిత్సలు చేయించినట్లైతే అవి ఎలాంటి రోగాలకు గురికాకుండా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి శ్రీనాథ్, సిబ్బంది జగదీష్, రాములు, రైతులు నీలయ్య, హన్మయ్య పాల్గొన్నారు.

రేగడిగడ్డ తండాలో మెగా స్వచ్ఛభారత్

మహబూబ్‌నగర్ రూరల్, జనవరి 1: మండలంలోని వెంకటాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రేగడిగడ్డ తండాలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సర్పంచ్ ఆధ్వర్యంలో మెగా స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రేగడిగడ్డ తండా కాలనీలో మరుగుదొడ్లు నిర్మించుకోవాలని అవగాహన ర్యాలీ తీశారు. అనంతరం రోడ్లను, మురుగుకాలువలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ సర్పంచ్ శ్రీనివాస్‌లు యాదవ్, రేగడిగడ్డ తండా వార్డుసభ్యులు వెంకటయ్య, నర్సింహ్మలతో పాటు తండా యువకులు నరేష్, లక్ష్మణ్, రవి, వెంకటేష్ పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

4న జిల్లా స్థాయి కబడ్డీ

కేటిదొడ్డి, జనవరి 1: మండల పరిధిలోని యర్సన్ దొడ్డి గ్రామంలో ఈ నెల 4, 5వ తేదీల్లో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు మేనేజ్‌మెంట్ సభ్యులు బడేసాబ్, బుడ్డన్న, రాజశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలను టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నా మన్నారు. గెలుపొందిన జట్లకు బహుతులుంటాయని తెలిపారు.

హడల్

» పెరుగుతున్న దొంగతనాలు
» పట్టపగలే దొంగల స్వైర విహారం
» రోజురోజుకు అధికమవుతున్న కేసులు
» పోలీసుల తీరుపై విమర్శలు
» పక్కా ప్లాన్ ప్రకారమే చోరీలు జరుగుతున్నాయన్న అనుమానం

వనపర్తి క్రైం, జనవరి 1: వరుస దొంగతనాలతో జిల్లా ప్రజలు హడలెత్తిపోతున్నారు. పోలీస్ యంత్రాంగం ఫ్రెండ్లీ పోలీసింగ్ పేరుతో ప్రజలకు దగ్గరయ్యేందుకు, స్వచ్ఛంద, ఇతర కార్యక్రమాలతో దగ్గరవుతున్న జిల్లాలో మాత్రం దొంగతనాలను అరికట్టడంలో మాత్రం పోలీసులు విఫలమయ్యారనే ఆరోపణలున్నాయి. కొత్త జిల్లాల తర్వాత సిబ్బంది కొరత ఉన్న ఆశాఖకు ఎలాంటి ఇబ్బందులు లేవు. వరుస దొంగతనాలతో పోలీసులు తలలు పట్టుకుంటున్నారు

బెంబేలెత్తుతున్న ప్రజలు

ఇటీవలే జిల్లాలో వరుస దొంగతనాలు చోటు చేసుకున్నాయి. దీంతో జిల్లా ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. గతనెల అపహరణకు గురైన వస్తువులు, నగదును స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించాలంటే పోలీసులు తీవ్రంగా శ్రమించాల్సి వస్తుంది. జిల్లాలో జరిగిన కొన్ని దొంగతనాలకు సంబంధించి ఇప్పటివరకు కూడా ఛేదించలేకపోయారు. ఒకవేళ దొంగతనాలు జరిగినా అలాంటి వాటిని అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవడంలేదు. ఇదిలా

కేసుల పరిష్కారంలో జాప్యం

ఉంటే చోరీలు జరిగినా కొన్ని పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేయడం లేదనే ఆరోపణలున్నాయి. ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తరువాత ఛేదించకుంటే శాఖాపరమైన నోటీసులు అందుకోవాల్సి వస్తుందని అధికారులు జాగ్రత్తలు పడుతున్నారు. ఇలా దొంగతనాలకు సంబంధించిన చాలా కేసులు తెరమీదకు రాకముందే పోలీసులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

డిసెంబర్‌లో జరిగిన సంఘటన

● 8వ తేదీ పెబ్బేరు మండల కేంద్రంలోని సాయిరాం వైన్ షాపులో దొంగలు గోడకు రంధ్రం కొట్టి క్యాష్ కౌంటర్‌లో ఉన్న రూ.10 వేల నగదు దోచుకెళ్లారు.

26న పెబ్బేరు మండల కేంద్రంలో ఒకే రోజు రాత్రి ఆరు ఇళ్లలో దొంగతనాలు జరిగాయి. ఆచోరీల్లో బంగారం, సొమ్ము పోవడంతో ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారు. ఆసంఘటన జరిగిన మూడు రోజులకే వనపర్తి పట్టణంలో పట్టపగలే ఇళ్లకు తాళాలు వేసిఉన్న మూడుఇళ్లల్లో చోరీలకు గురయ్యాయి. జిల్లా ప్రజలు పోలీసుల తీరుపై విమర్శలకు దిగుతున్నారు. వరుస దొంగతనాలు జరుగుతున్నా పోలీసులు దొంగలు పట్టుకోకుండా దొంగతనాలపై నిర్లక్ష్యంవహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



చోరీకి గురైన ఇంటిని పరిశీలిస్తున్న ఏఎస్పీ సురేందర్‌రెడ్డి(ఫైల్)

పక్కా ప్లాన్..

దొంగలు పక్కా ప్లాన్ ప్రకారమే వ్యవహరిస్తున్నారు. నేరాల నియంత్రణకు పోలీసులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వీటిని ముందుగానే పసిగడుతున్న దొంగలు పట్టణంలో, గ్రామాల్లోకి ఏవిధంగా ప్రవేశించాలో ముందే చూసుకుంటున్నారు. ఆ మేరకు తాళం వేసిన ఇంటికి పట్టపగలే తిరిగి చూసుకొని రాత్రివేళలో ప్లాన్ ప్రకారం చోరీలు చేసుకుంటుపోతున్నారు. ఈచోరీలు చేసి ఎక్కడా సీసీ కెమెరాలకు చిక్కకపోవడం పోలీసులతో పాటు ప్రజలను సైతం విస్మయానికి గురిచేస్తుంది.



చోరీకి గురైన ప్రదేశాలను డాగ్ స్క్వాడ్‌తో తనిఖీ చేస్తున్న పోలీసులు (ఫైల్)

టీబీ లెక్క.. పక్కా

» ప్రైవేటుకు వచ్చే ప్రతి కేసును టీబీ సెంటర్‌కు రెఫర్ చేయాలి
» ప్రతి వారం వివరాలు తెప్పించుకునేలా సూపర్‌వైజర్లకు బాధ్యతలు
» ఆదేశాలు జారీ చేసిన కేంద్ర ప్రభుత్వం

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం), జనవరి 1: క్షయ వ్యాధిపై కేంద్రం కఠినంగా వ్యవహరించబోతుంది. ఈ వ్యాధిని నోటిఫై డిసీజ్‌గా రాజ్యాంగం ఆమోదించిన నేపథ్యంలో రూపొందించిన చట్టాన్ని కచ్చితంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటోంది. ప్రైవేటు డాక్టర్లపై ఆజమాయిషీని పెంచాలని నిర్ణయించింది. ఇకపై ప్రైవేటుకు వచ్చే టీబీ కేసులను ప్రభుత్వ టీబీ సెంటర్‌కు రెఫర్ చేయాలని, ఒకవేళ చికిత్స చేయాలనుకుంటే ప్రభుత్వానికి నివేదించాలని ఆదేశించింది. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మెడికల్ షాపుల యజమానులు మందులు ఇవ్వడంగానీ, లేదా మందులు ఇచ్చినా వాటి వివరాలు ప్రభుత్వానికి తెలియజేసేలా పటిష్టమైన వ్యవస్థను రూపొందించింది. ఇందుకోసం ప్రైవేటు నిర్ధారణ కేంద్రాలు, ఆసుపత్రులు, మెడికల్ షాపులకు టీబీ నోటిఫై రిజిస్టర్లను పంపిణీ చేసింది. ప్రతివారం ఆరిజిస్టర్లో నమోదుచేసి టీబీ సూపర్‌వైజర్లకు అందజేసేలా కొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. టీబీ రోగులకు మందులు వేయిస్తూ వారికి సేవలందిస్తున్న డాట్స్ ప్రొవైడర్లకు ప్రోత్సాహక నిధులు కూడా సకాలంలో విడుదల చేయాలని భావిస్తోంది. ఈమేరకు కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు, జిల్లాలకు ఆదేశాలు జారీ చేసింది.



మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని టీబీ సెంటర్

చాపకింద నీరులా క్షయ

టీబీ రోగం చాపకింద నీరులా వ్యాపిస్తోంది. ఇది అంటువ్యాధి కావడంతో ఒకరి నుంచి దాదాపు 15మందికి ఈ వ్యాధి సోకుతుంది. ప్రస్తుతం మహబూబ్‌నగర్ జిల్లావ్యాప్తంగా 4,630 టీబీ కేసులున్నాయి. వారందరికి మందులు పంపిణీ చేయడంతో పాటు డాట్స్ ప్రొవైడర్ల ద్వారా మందులు వేసుకుంటున్నారు. ప్రతి ఏడాది ఈ సంఖ్య పెరుగుతోంది. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే వారు మాత్రమే నమోదవుతున్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు కూడా అదేస్థాయిలో టీబీరోగులు వెళుతున్నారు. కాని ఆ లెక్క పరిగణలోని రావడం లేదు. ప్రస్తుతం జిల్లాలోనే మూడు నెల్లో దాదాపు 600 టీబీ కేసులు నమోదయ్యాయి. కేవలం 20 కేసులు మాత్రమే ప్రభుత్వ నివేదికలో నమోదయ్యాయి. జిల్లాలో ప్రైవేటులో కూడా దాదాపు మరో 3వేల టీబీ కేసులున్నట్లు అధికారులు భావిస్తున్నారు.

కఠినంగా వ్యవహరించనున్న కేంద్రం

టీబీ కేసులపై కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించబోతుంది. టీబీపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కేంద్రం అన్ని జిల్లాలకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో రాష్ట్ర కుటుంబ నియంత్రణ కమిషనర్ ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు.

లెక్కచెప్పాల్సిందే..

ప్రైవేటు ఆసుపత్రులకు వచ్చే టీబీ రోగులను ప్రభుత్వ టీబీ సెంటర్‌కు రెఫర్ చేయాలి. ఒకవేళ వారికి చికిత్స చేయదలచినా ఆడాక్టరు ఆపేషెంటు వివరాలను ప్రభుత్వ టీబీ సెంటర్‌కు నివేదించాలి. మెడికల్ షాపుల యజమానులు టీబీ ప్రిస్క్రిప్షన్ లేకుండా రోగులకు ఎట్టి పరిస్థితుల్లో మందులు ఇవ్వకూడదు. ఒకవేళ ఇచ్చినా ఆ వివరాలను ఒక ప్రొఫార్మాలో నమోదు చేసి ఉంచుకోవాలి. వివరాలను నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం టీబీ నోటిఫై రిజిస్టర్లు, ప్రొఫార్మాలను పంపిణీ చేయనుంది. నిర్లక్ష్యం చేస్తే కఠినచర్యలు తీసుకోవాలని ప్రత్యేక ఆదేశాలు జారీ చేసింది.

సూపర్ వైజర్లకు బాధ్యతలు..

మహబూబ్‌నగర్ జిల్లాలోని బాదేపల్లి, కోస్గి, కోయిలకొండ, నారాయణపేట, భూత్పూర్, మక్తల్, మహబూబ్‌నగర్ మండలాల్లో 7టీబీ సెంటర్లు ఉన్నాయి. ఆయా సెంటర్ల పరిధిలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రులు, మెడికల్ దుకాణాలు, నిర్ధారణ కేంద్రాల్లో రోగుల వివరాలు తీసుకొచ్చి ప్రభుత్వానికి నివేదించేందుకు టీబీ సూపర్‌వైజర్లకు బాధ్యతలు అప్పగించారు.

డాట్స్ ప్రొవైడర్లకు ప్రోత్సాహకాలు..

టీబీ రోగులకు సకాలంలో మందులు వేయిస్తూ వారికి సేవలందిస్తున్న డాట్స్ ప్రొవైడర్లకు(ఆశా కార్యకర్తలు) ప్రోత్సాహక నిధులు కూడా విడుదల చేయాలని నిర్ణయించారు. టీబీ మందులు పూర్తిస్థాయిలో కోర్సు పూర్తిచేసిన వారికి ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున జిల్లాలో దాదాపు 3వేల మంది డాట్స్ ప్రొవైడర్లకు ప్రోత్సాహక నిధులు విడుదల చేయనున్నారు.

నోటిఫై చేయకపోతే చర్యలు..

ప్రైవేటు ఆసుపత్రులు, నిర్ధారణ కేంద్రాలు, మెడికల్ దుకాణాల్లో టీబీ కేసులను నోటిఫై చేసి రిజిస్టర్లో ఖచ్చితంగా నమోదు చేయాల్సిందే. అలా చేయడంలో నిర్లక్ష్యం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలు జారీ చేశాయి. ప్రతిఒక్కరూ టీబీ వివరాలు ప్రభుత్వానికి తెలియజేయాలి. టీబీ నియంత్రణ కోసం కృషి చేస్తున్నాం.

● **డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా టీబీ నియంత్రణ అధికారి, మహబూబ్‌నగర్**

[redacted] వార్తలు

ఈనెల 6, 7 తేదీల్లో రాజకీయ శిక్షణ తరగతులు

పాలమూరు, జనవరి 1: తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (టీఎమ్మార్పీఎస్) తెలుగు రాష్ట్రాల రాజకీయ శిక్షణ తరగతులు ఈనెల 6, 7 తేదీల్లో నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్‌లో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో శిక్షణ తరగతులకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని రాజకీయ శక్తి మలుచుకునేందుకే ఈ తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. విద్య, ఓటును రెండు కళ్లగా మలుచుకుని ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. తరగతులకు క్రైస్ అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ, ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్, ప్రజా యుద్ధనౌక గద్దర్‌తో పాటు పలువురు ప్రముఖులు హాజరౌతారన్నారు. జిల్లా అధ్యక్షుడు జంబులయ్య, నరేందర్, రమేష్, వెంకటయ్య, రాజు, కుమార్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

'మాలలను చైతన్యం చేయటమే లక్ష్యం'

పాలమూరు, జనవరి 1: తెలుగు రాష్ట్రాల్లో మాలలను చైతన్యం చేయటమే మాలల చైతన్య సమితి లక్ష్యమని రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మూలె కేశవులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దళితులందరికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు చెప్పారు. ఈమధ్య జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ భవనంలో మాలల చైతన్య సమితి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించామన్నారు. 2015లో వ్యవస్థాపన చేసుకుని వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల చైతన్య సమితి పనిచేస్తోందన్నారు. దళితులు, మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తోందన్నారు. డిసెంబర్ 31రాత్రి బోయపల్లిలో అంబేద్కర్ విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేయటం దారుణమైన విషయమన్నారు. నిందితులను శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఆకాశంలో 47 వింతలు

» వీక్షించాలని ప్రజలను కోరుతున్న సైన్స్ అధికారి శరత్ కృష్ణ

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జనవరి 1: గతంలో ఎన్నడూ లేని విధంగా 2018ఏడాది ప్రారంభం నుంచి చివరివరకు 47 వింతలు కనిపించనున్నట్లు మహబూబ్‌నగర్ సైన్స్ అధికారి శరత్ కృష్ణ తెలిపారు. మంగళవారం పౌర్ణమి సందర్భంగా చంద్రుడు భూమికి దగ్గరగా రావడంతో చంద్రుడు ప్రకాశవంతంగా, పెద్దగా కనిపిస్తాడని తెలిపారు. దీన్ని ఫుల్ మూన్, బ్లూమూన్, బిగ్‌మూన్ గా పిలుస్తారన్నారు. జనవరి నెలలో రెండు పౌర్ణమిలు రావడంతో జనవరి 31న కూడా ఇలాంటి వింతలు కనిపిస్తాయని, ఇది విశేషమైన వింత అన్నారు. ఈనెల 3, 4 తేదీల్లో ఆకాశంలోంచి కిందికి అత్యధికంగా ఉల్కాపాతం సంభవిస్తుందని వెల్లడించారు. ఈ ఉల్కాపాతం వల్ల నక్షత్రాలు కిందికి పడడం స్పష్టంగా కనిపిస్తాయన్నారు.

వార్తలు

'బీఎస్ఎన్ఎల్ ఫ్రీ సిమ్ మెగా మేళా'

పాలమూరు, జనవరి 1 : బీఎస్ఎన్ఎల్ మహబూబ్‌నగర్ టెలికాం జిల్లా (మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి,జోగులాంబ గద్వాల)జిల్లాలోని వినియోగదారుల సౌకర్యార్థం 2018 నూతన సంవత్సరం సందర్భంగా జనవరి 2వ తేదీ నుంచి 6వ తేదీ వరకు బీఎస్ఎన్ఎల్ ఫ్రీ సిమ్ మెగా మేళాను నిర్వహిస్తున్నట్లు పీజీయం దుర్గాప్రసాద్ తెలిపారు. సోమవారం బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెగా మేళాను ఉమ్మడి జిల్లాలోని 40 ప్రదేశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు ఈ ఉచిత సిమ్‌కార్డును పొందేందుకు ఎలాంటి డాక్యుమెంట్లు అవసరం లేకుండా కేవలం ఆధార్‌నంబర్ ద్వారా పొందవచ్చన్నారు. 2018లో బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు బీఎస్ఎన్ఎల్ అందిస్తున్న ఆఫర్లు ఇలా ఉన్నాయి.

ప్లాన్ 153 : ఈ విధానంలో కేవలం రూ.153లకే.... టాక్‌టైమ్ రూ.103తోపాటు కాల్ చార్జీలు బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ వన్ పైస(నిమిషానికి), ఇతర నెట్‌వర్క్ 40పై సలు(నిమిషానికి)తోపాటు కాలపరిమితి 365రోజులు ఉంటుంది. మొబైల్ వినియోగదారులు అందరు తమ నంబర్‌ను ఆధార్‌కార్డుతో అనుసంధానం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో డీజీయం భాషావలి, డీఈ హేమలత, ఎస్‌డీఈ సత్రు, జేటీఒ శశిధర్, పాల్గొన్నారు.

కమిటీ హాల్ నిధుల మంజూరుపై నాయీ బ్రాహ్మణులు హర్షం

కోయిలకొండ రూరల్, జనవరి 01: మండల కేంద్రానికి నాయీ బ్రాహ్మణుల కోసం కమిటీ హాల్ మంజూరు కావడం పట్ల నాయీబ్రాహ్మణులు హర్షం వ్యక్తం చేశారు. సోమ వారం మండల కేంద్రంలో నాయీ బ్రాహ్మణుల మండల అధ్య క్షుడు కృష్ణయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత కొ న్ని రోజులుగా కమిటీ హాల్ కోసం ప్రభుత్వానికి వినతి పత్రా లు అందజేశామన్నారు. కమిటీ హాల్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగిందని తెలిపారు. కమిటీ హాల్ నిర్మించేందుకు రూ.9లక్షల నిధులను మంజూరు చేశారని తెలిపారు. మండల కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్రీనివాసులు, తిరుపతి, రామ స్వామి, గంగపురి, నాగేష్, పాల్గొన్నారు.

సీఆర్‌పీఎఫ్ జవాన్లకు విద్యార్థుల నివాళి

నారాయణపేట, జనవరి 1: సరస్వతి శిశుమందిలో సోమవారం విద్యార్థులు సీఆర్‌పీఎఫ్ జవాన్ లకు నివాళ్లర్పించారు. జమ్ముకాశ్మీర్‌లోని పుల్‌వామా జిల్లాలో సీఆర్‌పీఎఫ్ శిబిరంపై ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడికి తెగబడగా ఐదుగురు సీఆర్పీఎఫ్ జవాన్ లు మృతి చెందాడంతో వారికి నివాళ్ళర్పించారు.

అంబేద్కర్‌ను అవమానించిన వారిని శిక్షించాలి

▸ మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి



రాస్తారోకో చేస్తున్న దళిత శ్రేణులు

పాలమూరు, జనవరి 1 : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసి అవమానం చేసిన వారిని శిక్షించాలని తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బ్యాగరి వెంకటస్వామి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని బోయపల్లిలోని అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం రాత్రి గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారని, వారిని అరెస్టు చేసి శిక్షించాలన్నారు. విగ్రహాన్ని ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ సోమవారం ఉదయం తెలంగాణ మాల మహానాడు, ఎమ్మార్పీఎస్, వివిధ కుల సంఘాలకు చెందిన నాయకులు రెండు గంటల పాటు రాస్తారోకో చేశారు. దీంతో ట్రాఫిక్ స్తంభించింది. కార్యక్రమంలో బి.వెంకటస్వామి మాట్లాడారు. అంబేద్కర్ విగ్రహాలు ఉన్న చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. రూరల్ సీఐ పార్థసారథి విగ్రహం ధ్వంసం చేసిన వారిని అరెస్టు చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వటంతో ఆందోళన విరమించారు.

పథకాలు కేంద్రానివి ప్రచారం రాష్ట్రానిది

▸ స్వచ్ఛభారత్ రాష్ట్ర చైర్మన్ నాగురావు నామాజీ



మాట్లాడుతున్న నాగురావు నామాజీ

అమరచింత, జనవరి 01: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తామే ప్రవేశపెట్టామని ప్రకటించుకుంటుందని స్వచ్ఛభారత్ రాష్ట్ర చైర్మన్ నాగురావునామాజీ అన్నారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా, అమరచింత మండల కేంద్రంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మున్సిపాలిటీలకు, గ్రామ పంచాయతీలకు అభివృద్ధికి కోట్ల రూపాయలను వెచ్చించి బీటీ రోడ్లు, మురుగు కాలువలు దళిత వాడల్లో అభివృద్ధి చేస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం మేమే చేస్తున్నామని ప్రకటించుకోవడం సరికాదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు ఎన్నికల హామీలో ఇచ్చిన డబుల్‌బెడ్‌రూం, దళితులకు మూడెకరాల భూమి, ఇంటికి ఒక ఉద్యోగం, కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్, ఉద్యోగుల క్రమబద్ధీకరణ చేస్తామని ప్రకటించి ఇప్పటి వరకు ఏ ఒక్కటి కూడా ఆచరణకు నోచుకోలేదని ఆయన ఎద్దేవా చేశారు. కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే దళితులకు మూడెకరాల భూమి, ప్రస్తుతం చేపట్టిన సమగ్ర సర్వేలో వెలికితీసిన ప్రభుత్వ భూములన్ని దళితులకు పంచాలని ఆయనన్నారు. అదే విధంగా ఇంటికో ఉద్యోగం మాట అటుంచి కనీసం ఊరికి ఒక ఉద్యోగం ప్రకటించే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ కొలువులను భర్తీ చేయాలని ఆయనన్నారు. డబుల్‌బెడ్‌రూం నిరుపేదలందరికి కల్పిస్తామని, తన నియోజకవర్గంలో మాత్రమే అమలు చేసి రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చినట్లు ప్రచారం చేసుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చని తరుణంలో 2019 ఎన్నికల్లో డబుల్‌బెడ్‌రూం పునాదిలో కేసీఆర్ ప్రభుత్వాన్ని బొందపెట్టడం ఖాయమని ఆయనన్నారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి నాగభూషణంగౌడ్ తదితరులు ఉన్నారు.

బంగారు తెలంగాణలో భాగస్వాములు కావాలి

▸ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

▸ ఎల్లూరు వద్ద మిషన్ భగీరథ ట్రయల్ రన్ ప్రారంభం

▸ సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు



మిషన్ భగీరథ ట్రయల్ రన్ ప్రారంభిస్తున్న మంత్రి జూపల్లి

ఎల్లూరు(కొల్లాపూర్ రూరల్), జనవరి 1: రాష్ట్రంలో కోతలు లేని కరెంట్‌తో పాటు సాగు నీరు, తాగునీరుకు ఎలాంటి ఢోకా లేదని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ మండల పరిధిలోని ఎల్లూరు వద్ద ఉన్న మిషన్ భగీరథ పనులను ఆయన పరిశీలించారు. మిషన్ భగీరథ పనులు పూర్తి కావడంతో పాటు అతి త్వరలోనే కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నందుకు చాల సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. బంగారు తెలంగాణలో ప్రజలందరు భాగస్వాములు కావాలన్నారు. మిషన్ భగీరథ మోటర్లను ఆయన పరిశీలించడంతో పాటు ట్రయల్ రన్ చేశారు. మిషన్ భగీరథ అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి వెంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి ఎక్బాల్, రామాపురం సర్పంచ్ బచ్చల కూర బాలరాజు, సింగిల్ విండో అధ్యక్షుడు రఘుపతి రావు, టీఆర్‌ఎస్ నాయకులు బోరేల్లి మహేష్, సంపంగి నరసింహ్మ ఉన్నారు.

అరటి ఆకుల్లో అయ్యప్పలకు అన్నదానం



ప్రతిజ్ఞ చేస్తున్న అయ్యప్ప స్వాములు

మక్తల్ టౌన్, జనవరి 1: పరిశుభ్రతే పరమాత్మ స్వరూపంగా స్వచ్ఛ శబరిమల ఏబీఎన్ , ఆంధ్రజ్యోతి పిలుపు మేరకు అయ్యప్పస్వాములకు అరటి ఆకుల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్ పట్టణంలోని వ్యాపారవేత్త, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బి.గణేష్‌కుమార్ గురుస్వామి ఆధ్వర్యంలో షిర్డిసాయి మందిరంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. కార్యక్రమంలో అనిల్‌గురుస్వామి, శ్రీధర్‌గౌడ్ గురుస్వామి, అశోక్ గౌడ్ గురుస్వామి, విష్ణువర్దన్ , పవన్ కుమార్, ఉన్నారు.

ప్లాస్టిక్ వస్తువులను వాడమని ప్రతిజ్ఞ

అచ్చంపేట, జనవరి 1: నూతన సంవత్సర తొలి రోజు అయ్యప్ప స్వాములు పట్టణంలోని జైశబరిషా ఆశ్రమంలో ప్రత్యేకంగా తయారు చేసిన స్వీట్ కేక్‌ను కట్ చేసి నూతనం సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



అయ్యప్ప మాల ధరించిన స్వాములేవరు ప్లాస్టిక్ వస్తువులను ఉపయోగించకూడదని ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఇచ్చిన స్వచ్ఛ శబరిమల పిలుపునకు స్పందించిన స్వాములు సోమవారం ఆశ్రమంలో ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కోట కిశోర్, రమేష్‌లు పేర్కొన్నారు. వెంకటేశ్వరరావు, యాదగిరి, శ్రీనివాసులు, రామచంద్రయ్య పాల్గొన్నారు.

రాజేంద్రనగర్‌లో అయ్యప్ప పడిపూజ

రాజేంద్రనగర్, జనవరి 1: అయ్యప్ప పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం పట్టణంలోని ఎన్టీఆర్ కళ్యాణ మండపంలో సామూహిక పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. మనోహర్‌శర్మా, చింటు గురుస్వాముల ఆధ్వర్యంలో స్వామి వారికి విశేష పూజ, అష్టదశ కలశపూజ అభిషేకం నిర్వహించారు. ఏబీఎన్ , ఆంధ్రజ్యోతి ఇచ్చిన పిలుపుమేరకు ప్లాస్టిక్ రహిత సమాజం కోసం అందరం కలిసి కట్టుగా కృషి చేస్తామని అయ్యప్ప స్వాములు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మోదుగాకులలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో దాతలు భూషణ్‌గురుస్వామి, చంద్రయ్య , వీరేశం, రమేష్, హుస్సేన్ , జావేద్ రియాసత్ , పాల్గొన్నారు.

కేసీఆర్ జిమ్మిక్కులకు ఇక ప్రజలు మోసపోరు

● టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి దయాకర్‌రెడ్డి

కొత్తకోట, జనవరి 1: సీఎం చంద్రశేఖర్‌రావు జిమ్మిక్కులకు ఇక తెలంగాణ ప్రజలు మోసపోరని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి, మక్తల్ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డి పేర్కోన్నారు. సోమవారం వనపర్తి జిల్లా, కొత్తకోట మండల కేంద్రంలోని మహిళ సంఘం అధ్యక్షురాలు సుధా మధుసూదన్ రెడ్డి స్వగృహంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నీళ్లు, నిధులు, నియమాకాలు పేరుతో కేసీఆర్ అధికారంలోకి వచ్చి హామీలను విస్మరిస్తున్న సంగతిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. డబుల్‌బెడ్ రూం, దళితులకు మూడెకరాల భూమి కనుచూపు మేరలో కనబడడం లేదని ఎద్దేవా చేశారు. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ అందించడం సరైనదే కానీ ఉద్యోగాల నోటిఫికేషన్ మాదిరిగానే కేసీఆర్ అచరణలో రైతులపై నెపంనెట్టి అమలు చేయడంలో తప్పించుకుంటాడన్నారు. కోతలు లేకుండా పది గంటలు కరెంట్ సరఫరా చేస్తే రైతులు సంతోషించడంతో పాటు భూగర్భజలాలు పడిపోకుండా ఉంటాయన్నారు. ప్రతి మూడునెలలకు ఒకసారి సీఎం మాటలగారడీ చేస్తూ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూయిస్తున్నాడని ఆరోపించారు. అంతకు ముందు నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసి మండల నాయకులకు తినిపించారు. సమావేశంలో కిషన్ నాయక్, మధుసూదన్‌రెడ్డి, ప్రేమదానం, గోకరయ్య, సత్యం యాదవ్, కృష్ణారెడ్డి ఉన్నారు.

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00 | SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00

PRASADS 10.00,12.45,3.30,4.45,8.30,11.00	INOX 10.00,1.40,4.15,7.20,10.40	Cinépolis ATTAPUR 10.20,1.20,4.10,7.50,10.00	ASIAN CINEPRIDE మూసాపేట - 11.30,2.30,6.30,9.30	MULTIPLEX 11.00,1.45,4.45,7.45,10.45
PVR 10.00,1.05,4.10,7.15,10.20	AMEERPET 11.30,1.30,7.45,10.45	TIVOLI సికింద్రాబాద్ 1.50,7.50,10.40	ASIAN 10.45,1.40,4.20,7.35,10.10	ASIAN చింతల్ - 2.15,9.15
PVR బంజారాహిల్స్ 10.15,7.45,11.00	SHAMEERPET 10.00,4.15,7.30,10.30	దిల్‌సుఖ్‌నగర్- 1.30,4.30,7.30,11.00	ASIAN RADHIKA 10.45,1.40,7.35,10.15	ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
PVR 10.05,1.25,4.20,7.55,10.50	Cine Planet 10.30,1.20,4.20,7.20,10.10	ఎ/సి - 11.00,6.00,9.15	ASIAN SHIVA GANGA ఎ/సి - 11.15,2.00,6.00	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
PVR 10.05,11.05,1.10,4.50,7.55,10.30,11.00	Cinépolis 10.15,1.50,4.30,7.10,10.45	ASIAN 10.30,1.40,4.20,7.30,10.20	Cinetown సినీటౌన్ - 11.00,6.00,9.15	ఎస్2 సినిమాస్ - వరంగల్
INOX 9.30,12.15,4.30,7.30,10.30	Cinépolis 9.45,1.10,3.55,7.55,10.15	ASIAN కూకట్‌పల్లి - 10.30,4.30,7.20,10.20		

మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00	శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00	SVసినీపార్క్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45	శ్రీలత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00	స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,9.00
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00	శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15	సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00	శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30	జగదాంబ - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30	సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00	గణేష్ - శంషాబాద్ 11.15,2.15,6.15,9.15
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15	వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
పద్మావతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00	సుష్మ - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00	వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00	గెలాక్సీ - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00	కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00	శివరంజిని - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15	BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00	జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
		కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | SVC దేవి ఎ/సి - జనగాం | SVC రామకృష్ణ - షాద్‌నగర్ | SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
అశోక - హన్మకొండ
సన్ సినిమా - కమలాపురం
ప్రారంభ చిత్రం
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - ఖాజీపేట్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి - మర్రిపెడ
శ్రీలక్ష్మి - డోర్నకల్
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
తిరుమల - ములుగు
బాలాజీ - చేర్యాల
వెంకటేశ్వర - ఏటూరునాగారం
సూర్య కెంం - నెక్కొండ
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసనా పర్తి
లక్ష్మీశ్రీనివాస - ములుగుఘనా పూర్

ఖమ్మం
వినోద - ఖమ్మం
దుర్గా - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయి బాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయిసుమన్ - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలెస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివం ఎ/సి - సారపాక
శ్రీదుర్గ ఎ/సి - బోనకల్
జగదాంబ - వెంకటాపురం

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
మహేశ్వరి - రాయకల్
శారదా పిక్చర్ ప్యాలెస్ - కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
వెంకటేశ్వర - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్ పూర్

నిజామాబాద్
విజయ - నిజామాబాద్
ప్రియా - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
సుదర్శన్ - భీంగల్
కృష్ణ ఎ/సి - నందిపేట
మహేశ్వరి - బాన్సువాడ
పరమేశ్వర - బిచ్ కుంద

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరాం - అచ్చంపేట్
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
శివసాయి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకటరమణ - మక్తల్
లక్ష్మి ఎ/సి - కోస్గి
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్
రాఘవేంద్ర - దేవరకద్ర
వెంకటేశ్వర - పెబ్బేరు

నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
2K Projectionతో ప్రారంభం
కిషోర్ - సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
భద్రాద్రి - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
సుజనా - చిట్యాల
లక్ష్మి ఎ/సి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి
వెంకటేశ్వర - వలిగొండ
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచెర్ల
తారా సినిమా - మోత్కూరు

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
తిరుమల - సిసి నస్పూర్
కమల ఎ/సి - భైంసా

మెదక్
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామా - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మల్లేశ్వరి -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
వెంకటేశ్వర - తూప్రాన్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి
శ్రీనివాస - దుబ్బాక

రంగారెడ్డి
సినిమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర ఎ/సి - తాండూర్
శారదా ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
కూడలిసంఘమేశ్వర - సింధనూర్
సవిత - దేశాయ్ క్యాంప్
అపర్ణ 70 ఎ/సి - మాన్వి
ఆనంద్ ఎ/సి - దేవదర్గ్

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.15

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

PRASADS 10.00,3.30,8.40,11.15
PVR 10.40,5.25,8.10,10.50
PVR బంజారాహిల్స్ - 1.50,10.50
PVR పంజాగుట్ట - 11.00,7.40,10.30
PVR 10.15,1.35,4.25,8.00,10.50
INOX ఎ/సి - 2.00,5.20,10.30
INOX కాచిగూడ - 1.15,7.20

Cinemas AMEERPET 11.15,8.00,10.40
Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 1.30,7.30
Cinépolis ఎ/సి - 11.10,4.50,10.30
Cinépolis ఎ/సి - 11.10,4.50,10.30
Cinépolis 10.30,1.20,3.40,7.15
Cine Planet - 10.40,1.50,4.50,7.40,10.30
MIRAJ ఎ/సి - 10.45,4.15,11.00

జ్యోతి 70 ఎంఎం ఎ/సి - ఆర్సీపురం 11.00,2.00,6.00,9.00

రంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00

స్వప్న కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00PM

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 2.00,9.00
ASIAN 10.45,1.50,4.50,7.40,10.40
CINEPRIDE 11.30,2.45,6.30,9.45
ASIAN - 11.00,1.50,4.50,7.40
ASIAN అత్తాపూర్ - 1.50,7.45,10.40
ASIAN RADHIKA కాప్రా - 1.50,4.45,7.45
ASIAN దిల్‌సుఖ్‌నగర్ - 9.00

Cinetown మియాపూర్ - 2.30,6.00,9.15
TIVOLI సికింద్రాబాద్ - 2.00,4.45,10.40
BVK MULTIPLEX 11.00,1.45,7.45,10.00
ASIAN SHAH చింతల్ ఎ/సి - 6.30PM
ASIAN 10.45,1.50,4.35,7.40,10.20
GEETHA ASIAN 10.50,1.45,4.40,7.30,10.20
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

రాజ్యలక్ష్మి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

నాగేంద్ర - కర్మన్ ఘాట్ 12.00,3.00,7.00,10.00

సెలక్ట్ 70 ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
విజయ ఎ/సి - హన్మకొండ
అరవింద్ కళామందిర్ - నర్సంపేట
ముకుంద్ - మహబూబాబాద్
స్వర్ణ కళామందిర్ - జనగాం

ఖమ్మం
శ్రీనివాస - ఖమ్మం
మహేశ్వరి - కొత్తగూడెం
విజయభాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామ - ఇల్లందు
వెంకటదుర్గ - అశ్వరావుపేట
లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర
సత్యభాస్కర్ - మణుగూరు

కరీంనగర్
మమత - కరీంనగర్
శ్రీరామా - జగిత్యాల
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ ఎ/సి - సిరిసిల్ల
సాయికృష్ణ - మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
సంగీత - పెద్దపల్లి
శివరామకృష్ణ - వేములవాడ
కిన్నెర ఎ/సి - కోరుట్ల
నటరాజ్ - హుజూరాబాద్

నిజామాబాద్
నటరాజ్ - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
బృందావన్ - ఆర్మూర్

మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
సాయిరాజా - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
శ్రీ రమణ - నాగర్‌కర్నూలు
సత్యలక్ష్మి - అచ్చంపేట
మనోహర్ - నారాయణపేట
భువనేశ్వరి ఎ/సి - ఐజా

నల్గొండ
తిరుమల - నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
శ్రీనివాస - కోదాడ
వసుంధర - భువనగిరి
నవ్య - సూర్యాపేట
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
అంజిరెడ్డి - చౌటుప్పల్
వెంకటేశ్వర - దేవరకొండ

ఆదిలాబాద్
నటరాజ్ 70 - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - నిర్మల్

మెదక్
సాగర్ 70 ఎ/సి - మెదక్
గంగినేని ఎ/సి - మెదక్
మోహన్ - జహీరాబాద్
వెంకటేశ్వర - సిద్దిపేట
సీతారా ఎ/సి - సంగారెడ్డి
యాదగిరి ఎ/సి - గజ్వేల్

రంగారెడ్డి
శాంతమహల్ - తాండూర్
Fully Renovate with 2k Digital Projection
శైలజ ఎ/సి - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
సాయికృష్ణ ఎ/సి - పరిగి

రాయచూర్
పూర్ణిమ - రాయ్‌చూర్
శరణభస్వేశ్వర - సింధనూర్
శరణబసవేశ్వర - మాన్వి
పద్మావతి - కర్టగి

GLOBAL CINEMAS

SUPER DUPER HIT...
నేడే చూడండి



దేవి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.15,5.45,9.15

వెంకటాద్రి
70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
11.15,2.15,6.15,9.15

ASIAN LAXMIKALA CINEPRIDE **లక్ష్మీకళ** సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30

PVR FROUM MALL **ఫోరమ్‌మాల్** - కూకట్‌పల్లి 11.00 AM

ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,2.00,6.00,9.00

ASIAN **సినీస్క్వేర్ మల్టీప్లెక్స్** - ఉప్పల్ 10.30 AM

వెంకటరామ 70 ఎ/సి - వరంగల్

సుందర్ మ్యాక్స్ 70 ఎ/సి - ఖమ్మం

శివ 70 ఎంఎం ఎ/సి - కరీంనగర్

తిరుమల (విఆర్‌డిఆర్) - సూర్యాపేట

శకుంతల 70 ఎంఎం ఎ/సి - కోదాడ

SBK FILM CORPORATION 9550819036 / 9866177475

ఉన్నత పదవులు పొందిన వారికి సన్మానం

పాలమూరు, జనవరి 1 : వివిధ హోదాల్లో ఉన్నత స్థాయి పదవులు పొందిన వారిని సకల జన సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సన్మానించారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేష్ మాస్టర్, నరసింహయాదవ్, డా.చందోజిరావులు మాట్లాడారు. ఎస్.చంద్ర శేఖర్(తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషణ్ రాష్ట్ర కార్యదర్శి), డా.కె.సత్యభాస్కర్ రెడ్డి(ఎస్ఎల్ డీ సీ ప్రిన్సిపాల్, పేట), రాజశేఖర్గౌడ్(పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు), ఎ.రాంచంద్రయ్య(రాష్ట్ర కార్యదర్శి) సన్మానం పొందిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చెన్నకిష్టయ్య, ఎ.చందోజీరావు, డా.వెంకటయ్య పరిమళ్, డా.రాజేందర్సింగ్, డా.ఎస్.హన్మంతు, గాలి యాదయ్య, నారాయణరెడ్డి, సుదర్శన్ గౌడ్, రాందాసు, అశోక్, దత్తురావు, వెంకటయ్యగౌడ్, రాజవర్ధన్ రెడ్డి, రవికుమార్, అమీర్, కస్తూరి అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనం కేరాఫ్

పాలమూరు యూనివర్సిటీ

- ప్రకృతిలో పాలమూరు యూనివర్సిటీ
- పచ్చని చెట్ల మధ్యలో భవనాలు
- నిత్య సంగీతంలా నెమళ్లు, కోకిల రాగాలు
- ఔషధ మొక్కలకు నిలయంగా పీయూ
- జంతువులకు పక్షులకు ఆటంకం ఏర్పడకుండా గుట్టల చుట్టూ పెన్సింగ్ (కంచె) ఏర్పాటు



మెయిన్ గేట్ పచ్చగా ఉన్న గడ్డి



పాలమూరు యూనివర్సిటీ, జనవరి 1: పచ్చనిచెట్లు పలుకరించాలి. హృదయం పులకరించాలంటే ఒకసారి పాలమూరు యూనివర్సిటీలో అడుగు పెట్టాల్సిందే అంటున్నారు విద్యార్థులు, అధ్యాపకులు. యూనివర్సిటీ ఏర్పడ్డప్పటి నుంచి చుట్టూ గుట్టలుగుట్టలపైన చెట్లు ఉండగా ఖాళీ స్థలంలో పూర్వపు విద్యార్థులు మొక్కలు నాటి నేడు మాకు పెద్ద చెట్లను బహుకరించి వెళ్లారని అంటున్నారు. చక్కటి వాతావరణలో గాలి కాలుష్యం, శబ్ద కాలుష్యం లేకుండా నిత్యం చల్లటిగాలి వీస్తుందని అంటున్నారు. వారు కొత్త యూనివర్సిటీకి వెళ్తే హాస్టల్ భవనాలు, పరిపాలన భవనం, అకాడమిక్ బ్లాక్, లైబ్రరీలు చెట్లమధ్యలో కనిపిస్తాయి.

అంతర్గత సీసీ రోడ్లు, ఇరువైపుల పచ్చని మొక్కలతో పాటు డివైడర్ మధ్యలో పచ్చని చెట్లతో నింపారు. దీంతో యూనివర్సిటీలో ఏవరైతే కొత్త వ్యక్తులు, అతిథులు వచ్చినా వావ్ అనేలా సుందరంగా కనిపిస్తాయి. ˇపచ్చదనానికి తోడు శబ్దకాలుష్యం లేకుండా నిత్య సంగీతంలా నెమళ్లు, కోకిలలు అరుస్తుంటే కమ్మగా వినసొంపుగా ఉంటుందని అంటున్నారు.

● సెల్ఫీలకు అడ్డాగా యూనివర్సిటీ

పాలమూరు యూనివర్సిటీ పచ్చగా ప్రకృతిలో ఉండడంతో పట్టణంలోని యువత, యూనివర్సిటీకి వచ్చి వెళ్లే సందర్శకులు ఉదయం, సాయంత్రం వ్యాయామం కోసం వాకింగ్ కోసం వచ్చే వ్యక్తులు కాసేపు సేద తీర్చుకోవాడానికి యూనివర్సిటీలో సెల్ఫీలు దిగి వెళ్తారు. ఎటు చూసినా పచ్చని గడ్డితో పెళ్లిలో తోరణాలు కట్టినట్లుగా ఉండడంతో సెల్ఫీలు తీసుకుని వాట్సాప్, ఫేస్‌బుక్కులలో అప్‌లోడ్ చేసుకుంటున్నారు.

● ఔషధ మొక్కలకు నిలయాలు

పాలమూరు యూనివర్సిటీ షోకేజ్ మొక్కలు, పూల మొక్కలతో పాటు 1500 రకాల పైగా ఔషధ మొక్కలనుపెంచుతున్నారు. యూనివర్సిటీలో ప్రకృతిలో ప్రతి మొక్కఔషధ మొక్కనే. ఈ మొక్కలను పరిశోధనల్లో, ప్రయోగశాలల్లో ఔషధాలకు వాడుతారని పలువురు యూనివర్సిటీ యువ సైంటిస్టులు అంటున్నారు.

● చాలా సేపు చదవాలనిపిస్తుంది

- అరవింద్ (ఎంఎస్‌డబ్ల్యూ) ద్వితీయ సంవత్సరం



యూనివర్సిటీలో ఎటు చూసినా పచ్చని చెట్లు కనిపిస్తాయి. ఆ చెట్ల కింద నిత్యం పోటీ పరీక్షలకు, పీయూ సెమినార్ పరీక్షలకు చదువుకోవడానికి వెళ్తాం. శబ్ద కాలుష్యం ఉండదు. నిశబ్ద స్థలాల్లో చాలా సేపు చదవాలనిపిస్తుంది. చక్కటి వాతావరణం కాబట్టి చాలాసేపు చదవాలనిపిస్తుంది. ఏకాగ్రతతో చదవాలనిపిస్తుంది. దీంతో తక్కువ సమయంలో ఎక్కువగా నేర్చుకుంటున్నాం.



చెట్లమధ్యలో పాలమూరు యూనివర్సిటీ

● ఏ యూనివర్సిటీకి లేనంతగా పచ్చని చెట్లు పీయూలో ఉన్నాయి

- సంధ్యాతివారి సెల్ఫ్ డైరెక్టర్ పాలమూరు యూనివర్సిటి



రాష్ట్రంలో 11 యూనివర్సిటీలు ఉన్నాయి. ఇవ్వన్ని చూస్తే అక్కడ చెట్లు ప్రకృతి ఉన్నప్పుడు పాలమూరు యూనివర్సిటీలో ఉన్నంతగా ఎక్కడా లేవు. మన జీవితంలో ప్రకృతి ఒక వినోద పాత్ర పోషిస్తుంది. ఉదయం ప్రారంభంలో సాయంత్రంలో పచ్చని క్యాంపస్‌లో ఏదైన ఆటలు ఆడడం పీయూ విద్యార్థులు చేసుకున్న అదృష్టం.

● జంతువులకు ఇబ్బందులు కల్గకుండా కంచె ఏర్పాటు

- పీయూ రిజిస్ట్రార్ ఐ. పాండురంగారెడ్డి



యూనివర్సిటీలో ఇప్పటికే దాదాపు 10వేల మొక్కలు నాటాం. అవి కొన్ని మంత్రులు, కలెక్టర్, ఎమ్మెల్యేలతో పాటు ఏబీవీX ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో నాటారు. విద్యార్థులతో ఇటీవల వెయ్యి మొక్కలు నాటాం. యూనివర్సిటీ ప్రకృతిలో ఉన్నది. గుట్టలలో కోతులు, కుందేళ్లు, పాములు, ఇతర జంతువులు, నెమళ్లు, కోకిలలు, ఇతర ఎన్నో రకాల పక్షలు ఉన్నాయి. వాటి కోసం నీటి తొట్లు నిర్మిస్తున్నాం. అలాగే జంతువులను, పక్షులను ఎవ్వరు ఇబ్బందులు పెట్టకుండా గుట్టల చుట్టు 400 రాళ్ల కడీలను పాతి పెన్సింగ్ (కంచె) వేయించాం.

● ప్రకృతిలో యూనివర్సిటీని ఏర్పాటు చేశారు

- పిండి పవన్‌కుమార్, పీయూ యువ శాస్త్రవేత్త మైక్రోబయాలజీ విభాగధిపతి



యూనివర్సిటీ ఏర్పడక ముందు ఇక్కడ ప్రకృతి ఉన్నది. ప్రకృతిలోనే యూనివర్సిటీ ఏర్పాటు చేయడం మనం చేసుకున్న పుణ్యం. పెద్ద పెద్ద పట్టణాలు, ఢిల్లీ ముంబయి, హైదరాబాద్ లాంటి పట్టణాల్లో వాయుకాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి పాలమూరు జిల్లాలో యూనివర్సిటీ పచ్చదనంతో ఉండడం చాలా సంతోషకరమైన విషయం. ఆ చెట్లను కాపాడుకుంటే మరికొన్ని ఔషధ మొక్కలను కూడా మనం నాటుకున్నాం. వాటిని నిత్యం కాపాడుకోవాల్సిన బాధ్యత మనది.


ఏర్పాటుచేసిన ఔషధ మొక్కలు


చెట్లమధ్య యూనివర్సిటీ భవనాలు


లైబ్రరీ ముందు పచ్చగా ఉన్న గడ్డి

ముఖ్యమంత్రిని కలిసిన మంత్రి, ఎమ్మెల్యేలు





నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతినిధులు

జడ్చర్ల, మహబూబ్‌నగర్, అడ్డాకుల, జనవరి 1: ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావుకు పలువురు ప్రజా ప్రతినిధులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి కే.లక్ష్మారెడ్డితో పాటు, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే వి.శ్రీనివాస్‌గౌడ్, దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిలు సీఎం కేసీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా వారు ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి లక్ష్మారెడ్డి పూల బొకే అందించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహబూబ్‌నగర్, దేవరకద్ర ఎమ్మెల్యేలు ఆయనకు పూలబొకే అందించారు. ఈ సందర్భంగా సీఎం ఆయా నియోజకవర్గాల్లో చేపడుతున్న సంక్షేమ పథకాలపై ఎమ్మెల్యేలతో ఆరా తీశారు. కర్వెన రిజర్వాయర్ పనుల గురించి ప్రత్యేకంగా ఆరా తీసినట్లు ఎమ్మెల్యే ఆల తెలిపారు. ఆ తర్వాత వారు తమతమ నియోజకవర్గ ప్రజలతో పాటు, రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యేలు శ్రీనివాస్‌గౌడ్, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి